Reading Material

SPL 04A

DR. MCR HUMAN RESOURCE DEVELOPMENT INSTITUTE OF ANDHRA PRADESH HYDERABAD



# Indoor Subjects

तमसो मा ज्योतिर्गमय

Published for

ANDHRA PRADESH SPECIAL POLICE

ప్రియ మిత్రమా,

భారీస్థాయిలో శిక్షణ - మానవ వనరుల అభివృద్ధి కార్యక్రమాల అమలుకు శ్రీకారం చుట్టింది ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం. ప్రభుత్వం చేపట్టున్న పలు కార్యక్రమాలు పటిష్టంగా, పకడ్బందీగా అమలు పర్చాలంటే సుశిక్షితులైన, విషయ పరిజ్ఞానమున్న అధికార యంత్రాంగం కావాలి. ప్రతి పౌరునికి తృప్తి నిచ్చే (SMART), సులభతర (Simple), నైతిక (Moral), అందుబాటులోని (Accessible), బాధ్యతాయుతమైన (Responsive) మరియు స్వచ్ఛమైన (Transparent) పరిపాలనే ధ్యేయంగా పనిచేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రవేశపెట్టడంతో పాటు పాలనాపరమైన సంస్కరణలను కూడా తీసుకొస్తున్నది.

వివిధ స్థాయిల్లో పనిచేస్తుండే అధికార యంత్రాంగం త్రికరణ శుద్ధితో ప్రభుత్వ కార్యక్రమాల్లో బాధ్యతాయుతంగా పాలు పంచుకోనంత వరకు అవి విజయవంతంగా అమలు పర్చటం సాధ్యపడదు. ప్రతి ఉద్యోగికీ తాను నిర్వహించవలసిన పాత్ర, తన విధులనూ బాధ్యతలనూ గుర్తు చేస్తూ తమ ద్వారా ప్రభుత్వం పొందగోరుతున్నదేమిటో వారికి స్పష్టంగా తెలియపర్చడం ద్వారానే యావత్ అధికార యంత్రాంగాన్ని అభివృద్ధి కార్యక్రమాల అమలులో పరిపూర్ణంగా భాగస్వామ్యం చేయడం వీలవుతుంది. ఇది సాధించేటందుకు ప్రతి ఉద్యోగికీ ఏ రకమైన శిక్షణావసరాలున్నాయో కనుగొనే ప్రయత్నం చేశాం. ఆప్టికల్ మార్క్ రీడర్ (OMR) పద్ధతి పత్రాల ద్వారా ఈ సమాచారాన్ని సేకరించి క్రోడీకరించే కార్యక్రమాన్ని చేపట్టడం కూడా జరిగిందనే విషయం మీకు తెలిసిందే. బహుశా మీరు కూడా ఈ సరికే ఓ.ఎమ్.ఆర్. పత్రాలను నింపి తద్వారా మీ గురించి, మీ శిక్షణావసరాల ను గురించి మేం తెలుసుకునే అవకాశం కల్పించారని అనుకుంటున్నాను.

ప్రభుత్వ శాఖల్లో పనిచేసే ప్రతి ఉద్యోగికీ తన శాఖ పనితీరు, ఓ ప్రభుత్వోద్యోగిగా అతను / ఆమె ప్రత్యేకంగా నిర్వహించవలసిన విధుల గురించి పరిపూర్ణంగా తెలియజేసే సమాచారంతో నిండిన పుస్తక ప్రతులను అందరికీ సమకూర్చవలసిన అవసరాన్ని గుర్తించాం.

ప్రాధమిక శిక్షణా కార్యక్రమాలు, అధునాతన సాంకేతిక శిక్షణా కార్యక్రమాలు, సాధారణ పరిపాలనా సంబంధిత శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నాం. ఇవన్నీ ప్రతి ఉద్యోగికి ఎంతో అవసరం. ప్రతి ఉద్యోగికీ ఏడాదిలో కనీసం ఒక్క శిక్షణాకార్యక్రమాన్నైనా ఏర్పాటు చేయాలన్నది ప్రభుత్వ నిర్ణయం.

పైన పేర్కొన్న లక్ష్యాన్ని చేరుకోవటానికి, వివిధ పాలనాంశాలపై, సంబంధిత శాఖల సహాయ సహకారాలతో, పుస్తకాలను ప్రచురించి సంబంధిత ఉద్యోగులకు ఎప్పటికప్పుడు అందించాలని రాష్ట్ర

ప్రభుత్వ డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ తలపెట్టింది. ఈ పుస్తకాలలో పొందు పర్చిన అంశాలను శిక్షణా కాలంలో చదువుకునేటందుకు, తదనంతరం దైనందిక ఉద్యోగ నిర్వహణలో విషయ సేకరణకు ఉపయోగించుకోవచ్చు.

మీ ముందున్న ఈ పుస్తకములో పోలీసు శాఖలో పనిచేస్తున్న సిబ్బందికి అవసరమైన విధంగా దేశ / రాష్ట్ర భౌగోళిక, రాజకీయ, ఆర్థిక పరిస్థితులు, ఆధునిక ప్రజాస్వామ్యంలో పోలీసుల పాత్ర, మానవ నడవడిక, ప్రకృతి వైపరీత్యాలలో వారి పాత్రమున్నగు అనేక విషయాలపై సమగ్ర సమాచారాన్ని పొందు పరచడం జరిగింది. ఈ పుస్తకాన్ని రూపొందించటంలో తోడ్పడిన ఆంధ్ర ప్రదేశ్ ప్రత్యేక పోలీసు శాఖవారికి మా కృతజ్ఞతలు. అందులోని విషయాలను సేకరించిన వారందరికీ కృతజ్ఞతలు. ఈ పుస్తకంలో ఇచ్చిన సమాచారం శిక్షణ నిమిత్తం తయారు చేసిందే కాని ఎటువంటి చట్టపరమైన లావాదేవీలకు - కీచులాటలకు తోడ్పడేందుకు మాత్రం కాదనేది అర్థం చేసుకోవాలి.

పుస్తకం ఆసాంతం చదవండి. ఏదన్నా సూచనకాని, సలహా కాని ఇవ్వదలచుకుంటే దయచేసి "డైరెక్టర్ జనరల్, డాక్టర్ ఎమ్.సి.ఆర్. మానవ వనరుల అభివృద్ధి సంస్థ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, రోడ్ నెం. 25, జూబ్లీహిల్స్, హైదరాబాద్ - 500, 033" కు వ్రాయగలరు. పుస్తకం పేరు, పుస్తకం వరుస కోడ్ నంబరు తెలియజేయండి.

మీరిచ్చిన సలహాలను పొందు పర్చి అవసరమనుకున్నప్పుడు ఈ పుస్తకాలను మరల ముద్రించే ప్రయత్నం చేస్తాం.

ఇట్లు

పి.వి.ఆర్.కె. ప్రసాద్

డైరెక్టర్ జనరల్

డాక్టర్ ఎమ్.సి.ఆర్. మానవ వనరుల అభివృద్ధి సంస్థ

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

హైదరాబాద్,

26-11-98.

# ముందు మాట

పోలీసు డిపార్టుమెంటు నందు సిబ్బంది కొఱకు ప్రాధమిక శిక్షణ నిమిత్తము శిక్షణ కార్యక్రమ వివరములను తయారు చేసి ఇవ్వటమన్నది ఆనవాయితీగా జరుగుతున్న విషయము. అయితే పోలీసు చరిత్రలోనే మొట్ట మొదటిసారిగా శిక్షణకు అవసరమైన పాఠములతో మరియు సమాచారముతో పుస్తకమును ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక పోలీసు వారికి 9 నెలల ప్రాధమిక శిక్షణ కొఱకు ముద్రించటమైనది. మొత్తము శిక్షణ కార్యక్రమములను నాలుగు (4) భాగములుగా విభజించడమైనది.

1. ఫీల్డ్ క్రాఫ్టు టాక్టిసు మరియు మ్యాప్ రీడింగ్.
2. వెపన్స్ మరియు డ్రిల్.
3. ఫిజికల్ ట్రయినింగ్ మరియు ఇతర విషయములు.
4. ఎ.పి.ఎస్.పి. మ్యాన్యువల్ మరియు పోలీసు మ్యాన్యువల్ మొదలగునవి.

దీనిని తయారుచేయు ముఖ్య ఉద్ధేశ్యము శిక్షణా కాలమునందు "ఇన్‌స్ట్రక్టర్లు" శిక్షణకు అవసరమైన వివరముల కొఱకు సమయమును వృధా చేయకుండా, ఒకే రకమైన శిక్షణను మరియు సమర్ధవంతమైన శిక్షణను అందించుట.

(బేసిక్) ప్రాధమిక శిక్షణ కాలము నందు ఏకాగ్రతకు మనస్థైర్యమును పెంపొందించుకొనుటకు మరియు క్రమశిక్షణకు ఎక్కువ ప్రాముఖ్యత ఇవ్వ వలయును. వీటితోపాటు త్యాగశీలతతో విధులను నిర్వహించి తద్వారా రాష్ట్రము మరియు దేశ సంరక్షణకు పాటుపడు విధముగా శిక్షణ ఇవ్వవలెను.

ప్రస్తుత పరిస్థితులలో రాష్ట్రము ఎదుర్కొంటున్న సమస్య తీవ్రవాద సమస్య మరియు సంఘ విద్రోహుల సమస్య, శిక్షణాకాలములో వీటిని సమర్ధవంతముగా ఎదుర్కొనుటకు అవసరమైన శిక్షణను కూలంకషముగా నేర్పించవలసిన అవసరము ఎంతైనా యున్నది.

ప్రజల దైనందిన జీవితములో పోలీసుల పాత్ర ఎంతో ముఖ్యమైనది. వారి సమస్యలను స్నేహముతో సౌభాతృత్వముతో పరిష్కరించి తద్వారా వారి మన్ననలను పొందాలి. పోలీసులు కూడా మనలాంటి మనుష్యులే అనే భావాన్ని సంఘములో వ్యాపింపజేయాలి మరియు ప్రజలకు సేవలందించుటకు, సహాయపడుట కొఱకు నియమింపబడినారు అనే అభిప్రాయాన్ని కలుగజేయవలసిన అవసరము ప్రస్తుత పరిస్థితులలో ఎంతైనా వుంది.

ఈ పుస్తకమును తయారు జేయుటకు సూచనలు మరియు సహకారం అందించిన శ్రీ యన్.యస్.భట్ల, డి.ఐ.జి. రిటైర్డ్ గారు అభినందనీయులు.

శ్రీమతి తేజ్‌దీప్, ఐ.పి.ఎస్., డిప్యూటి ఇన్స్‌పెక్టరు జనరల్ ఆఫ్ పోలీసు, ఎ.పి.ఎస్.పి. గారి ఆధ్వర్యములో ఈ శిక్షణా పుస్తకములను తయారు చేయుటకు సహకరించిన శ్రీ యమ్.సుధాకర్, అసిస్టెంట్ కమాండెంటు, 10వ పటాలము, బీచ్‌పల్లి, మరియు సిబ్బంది అభినందనీయులు.

హైదరాబాద్

రామావతార్ యాదవ్., ఐ.పి.ఎస్.

ఇన్స్‌పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీసు,

ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక పోలీసు.

# VOLUME - I

# INDOOR SUBJECTS

**9 MONTHS BAISC TRAINING**
**FOR**
**STIPENDARY POLICE CONSTABLES**
**ANDHRA PRADESH SPECIAL POLICE**

# విషయ సూచిక


| | | పేజి నెం. |
|---|---|---|
| (అ) | మోడ్రన్ ఇండియా అండ్ ద ఫిలాసఫీ ఫర్ ద పోలీస్ | |
| 1. | భారతదేశ భౌగోళిక, రాజకీయ మరియు ఆర్థిక పరిస్థితులు | 1 |
| 2. | ఆంధ్రప్రదేశ్‌లో మరియు భారతదేశములో స్వాతంత్ర్యోద్యమము | 5 |
| 3. | ఆంధ్రప్రదేశ్ అవతరణ, జిల్లాలు వాటి ప్రాముఖ్యత | 13 |
| 4. | భారత రాజ్యాంగము - విశిష్ట లక్షణాలు | 50 |
| 5. | ప్రాథమిక హక్కులు మరియు నిర్దేశిక నియమాలు | 54 |
| 6. | జాతీయ పతాకము, చిహ్నము మరియు గీతము | 58 |
| 7. | స్వాతంత్ర్యానంతర భారతదేశం - రాజకీయ, సాంఘిక మరియు ఆర్థిక పరిస్థితులు | 60 |
| 8. | కులతత్వము, అస్పృశ్యత, షెడ్యూల్డు కులాలు మరియు తెగలు | 65 |
| 9. | కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వ వ్యవస్థలు | 70 |
| 10. | భారత రక్షణ దళాలు, పౌర అధికారాలు మరియు ఎన్.సి.సి. | 75 |
| 11. | జిల్లా, మండల మరియు గ్రామ పరిపాలన | 78 |
| 12. | ఆధునిక ప్రజాస్వామ్య సమాజంలో పోలీసు శాఖ పాత్ర | 82 |
| 13. | ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక పోలీసు పాత్ర | 84 |
| 14. | ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక పోలీస్ పరిపాలన పటము | 87 |

పేజి నెం.


(అ) హ్యూమన్ బిహేవియర్ 89

1. మానవ నడత, ప్రవర్తన - గుంపులు, మనోవికారాలు

పరివర్తనపై పరివేష్టనము 91

2. ప్రజల యెడల పోలీసు ప్రవర్తనా నియమావళి 99

3. పోలీసు ప్రతిమ - ప్రజలతో సంబంధాలు 112

4. పై అధికారుల పట్ల సహోద్యోగుల పట్ల పోలీసు ప్రవర్తన - సెల్యూట్‌లు,

పై అధికారులను సంప్రదించుట - విన్నపములు చేయుట 115

(ఇ) మిస్‌లేనియస్ సబ్జెక్ట్స్ 121

1. ప్రకృతి వైపరీత్యాలు - పోలీసు బాధ్యతలు 123

2. పౌర రక్షణ 132

3. రైలు మరియు విమాన ప్రమాదములు - జాగ్రత్తలు 133

4. ఆరోగ్యము - పరిశుభ్రత - మామూలు అంటువ్యాధులు 135

5. కుటుంబ నియంత్రణ - సంక్షేమము 144

6. పొదుపు - వాటి ప్రాముఖ్యత - సంక్షేమము 148

# Modern India
# &
# The Philosophy for the Police

# మోడ్రన్ ఇండియా
# &
# ద ఫిలాసఫీ ఫర్ ద పోలీసు

## భారత దేశ భౌగోళ, రాజకీయ మరియు ఆర్థిక పరిస్థితులు

భారత దేశము ఆసియాలో పేరు పొందిన దేశము. ఆసియా ఖండానికి ఇది దక్షిణ భాగములో మధ్యలో వుంది. ఖండానికి ఉన్న లక్షణాలు కలిగి, ఖండములో ఒక భాగంగా ఉన్నందు వల్ల దీనిని ఉప ఖండము అంటారు. మన దేశానికి ప్రకృతి ప్రసాదించిన సరిహద్దులున్నాయి. ఉత్తరాన మహోన్నతమైన హిమాలయాలు మిగిలిన మూడు దిశలలో సముద్రాలు వున్నాయి. ఈ విధంగా ప్రకృతి భారత దేశాన్ని ఇతర ఆసియా దేశాల నుంచి వేరు చేస్తున్నది. ఈ దేశము సుమారు 8°-37° ఉత్తర అక్షాంశాల మధ్యను, 61°-97° తూర్పు రేఖాంశాల మధ్యను ఉంది. దీని విస్తీర్ణము సుమారు 32,76,141 చదరపు కిలోమీటర్లు.

భారత దేశము ప్రపంచ పెద్ద దేశాలలో 7 వ స్థానము ఆక్రమించినది. జనాభాలో 2వ స్థానముంది. మనదేశానికి హిందూ దేశమనే పేరు సింధు నది వల్ల వచ్చింది. సింధూ పారశీక భాషలో హిందు అని గ్రీకు భాషలో ఇండోస్ అని మారింది. ఇండోస్ నుండి ఇందూ అందునుంచి ఇండియా హిందూ అనే పదాలు పుట్టినాయి. రాజ్యాంగము మన దేశాన్ని భారత్ అని ఇండియా అని వ్యవహరించింది. భారతదేశము అనే పేరు శకుంతల, దుష్యంతుల కుమారుడు భరతుడు వల్ల వచ్చింది అని ప్రతీతి.

**శీతోష్ణస్థితి** : భారత దేశ దక్షిణ భాగము ఉష్ణమండలములోను భూమధ్య రేఖకు సమీపంగా వుంది. ఉత్తర ప్రాంతం సమ శీతోష్ణ మండలములో వుంది. వేసవి కాలములో ఉష్ణోగ్రత 120°వరకు వుంటుంది. అదే విధంగా ఉత్తర భారత దేశములో కొన్ని ప్రాంతాలలో నీరు గడ్డ కట్టేంత చలి కూడా వుంటుంది. మొత్తము మీద దేశం ఉష్ణ ప్రాంతంగా పరిగణింపవచ్చు. ఉత్తర దేశానికి నైఋతి ఋతు పవనాలు దక్షిణ దేశానికి ముఖ్యంగా తూర్పు కోస్తాకు ఈశాన్య ఋతుపవనాలు వర్షాన్ని ఇస్తాయి. నదులు తరచు పొంగి వరదల వల్ల కూడా ప్రజలకు బాధ తప్పదు.

**ఎడారులు :-** ఉత్తర భారత దేశములో రెండు ఎడారులున్నాయి.

1. థార్ ఎడారి రాజస్థాన్‌లో వుంది.

2. కచ్ ఎడారి గుజరాత్ సమీపంలో వుంది.

ఈ ప్రాంతం ఆధిపత్యం కోసం భారత, పాకిస్తాన్‌లు పోరాడినాయి.

**తీరప్రాంతాలు, మైదానాలు :-** భారత దేశ సముద్ర తీరము 4,800 కిలోమీటర్లు వ్యాపించింది. పశ్చిమ దిశలో వున్న అరేబియా సముద్రానికి, సహ్యాద్రి పర్వతాలకు మధ్యన వున్న మైదానము దాదాపు 950 కిలోమీటర్లు వుంటుంది. ఈ ప్రాంతములో దట్టమైన అరణ్యములున్నాయి. బంగాళాఖాతానికి తూర్పు కనుమలకు మధ్య ఇరుకైన మైదానము వుంది.

**నదులు :-** ఉత్తర భారత దేశములో బ్రహ్మపుత్ర, గంగ, సింధూ నదులకు హిమాలయాలు పుట్టినిల్లు ప్రపంచములో అతి సారవంతమైన నదీ మైదానాలు ఉన్నది అక్కడే.

కృష్ణ, గోదావరులు దక్షిణ భారత దేశములో ముఖ్యమైనవి.

**రాజకీయవ్యవస్థ:-** భారత దేశానికి ఆగష్టు 15,1947న స్వాతంత్ర్యము వచ్చింది. పార్లమెంటరీ పద్ధతిని అనుసరించి కేంద్రములో రాష్ట్రపతి, ప్రధాన మంత్రి మండలి వుంది. 18 సం. నుండి ప్రతి పౌరుడు ఓటు హక్కు వినియోగించుకుంటారు.

భారత దేశానికి లిఖిత రాజ్యాంగమున్నది. 1949 నవంబర్ 26న నూతన రాజ్యాంగము అమల్లోకి వచ్చింది. ఆరోజు నుంచి భారతీయులు జనవరి 26వ తేది రిపబ్లిక్ దినోత్సవంగా జరుపుకుంటున్నారు.

రాజ్యాంగ ప్రవేశిక ఈ క్రింది విధముగా విశదీకరిస్తున్నది.

'భారత ప్రజలమైన మనం భారతదేశాన్ని ఒక సర్వసత్తాక ప్రజాస్వామిక గణతంత్ర రాజ్యాంగముగా తీర్చి దిద్దడానికి కృత నిశ్చయులమై యున్నాము.' 1976లో 42వ సవరణ ద్వారా

'లౌకిక' 'సామ్యవాద' అనే పదాలకు 'సారవ భౌమాధికార' 'ప్రజాస్వామిక' అనే పదాల మధ్య చేర్చడము జరిగింది. వీనితో పాటు 'సమగ్రత' అనే పదము కూడా చేర్చబడింది.

భారత దేశములో 25 రాష్ట్రములు, 7 కేంద్ర పాలిత ప్రాంతాలున్నాయి.

భారత పార్లమెంటులో రెండు సభలున్నాయి.

1. రాజ్యసభ (ఎగువ సభ), 2. లోక్ సభ (దిగువ సభ) రాజ్యసభకు 250 మంది లోక్ సభకు 545 మంది సభ్యులుంటారు.

ఆర్థిక పరిస్థితులు :- జాతీయ స్థాయిలో ప్రణాళికలు 1951-52 ఆర్థిక సంవత్సరములో ప్రారంభమయినాయి. రాష్ట్రం పంపిన ప్రతిపాదనలు పరిశీలించి కేంద్ర ప్రణాళిక సంఘము పెట్టుబడుల మొత్తాన్ని ఖరారు చేస్తుంది. 1950లో జాతీయ ప్రణాళిక సంఘాన్ని నెలకొల్పడము జరిగింది.

జాతీయ సంపద జాతీయడానికి మూలము సహజ వనరులు, మానవ కల్పితమైన వనరులు కలిసి దేశ సంపద అవుతుంది. భారత దేశములో అధిక జనాభా వుంది. ఇది నిరంతరముగా పెరుగుతూ పోతుంది. మన దేశ జనాభాలో దాదాపు 70 శాతం మంది పల్లెల్లో నివశిస్తున్నారు. వారి జీవన విధానము వ్యవసాయము పైనే ఆధారపడి వున్నారు. మన దేశములో వ్యవసాయేతర రంగాల్లో ఆర్థిక కార్యకలాపాలు అల్పస్థాయిలో వున్నాయి. దీని వల్ల దేశములో నిరుద్యోగ రూపము తీవ్రరూపము దాలుస్తున్నది. కులాభిమానాలు, మూఢనమ్మకాలు ప్రజలను పట్టి పీడిస్తున్నాయి. మన దేశములో ఉత్పత్తికి అవసరమైన మూలధనము కొరతగా వుంది. దీనికి తోడు జనాభా సమస్య, దేశ ప్రజల ఆదాయము అత్యల్పముగా వుండటము వల్ల వారి పొదుపు చేసే శక్తి పరిమితముగా వున్నది. అంతే కాక 22 శాతం భూభాగము అడవులచేత ఆక్రమించబడివుంది. అడవులు రకరకాలైన ముడి పదార్థాలను అందిస్తాయి. మన దేశములో ఖనిజ సంపద పుష్కలంగా వుంది. చిన్న తరహా నీటి పారుదల పథకాలు, మత్స్య పరిశ్రమ, పశుగణాభివృద్ధి పథకాలు, అటవీ

సంపద అభివృద్ధి పథకాలు మంచి ఫలితాలను ఇస్తున్నాయి. ఈ పథకాల వల్ల ప్రజలకు ఉపాధి కల్పించడమే కాక ఆదాయాలను ఆర్జించగలిగే అవకాశము లభిస్తుంది. తలసరి ఆదాయన్ని పెంచడానికి జనాభా పెరుగుదల రేటును, కుటుంబ పరిమాణాన్ని పరిమితము చేయించి ఆధునిక శాస్త్రీయ సాంకేతిక పరిజ్ఞాన సహాయముతో నీరు, పెట్రోలియం, బొగ్గు మొదలైన ఇంధన వనరులను సంపూర్ణముగా వినియోగించుకోవడానికి కృషి చేయాలి. విద్య, ఆరోగ్యము, విద్యుచ్ఛక్తి, రోడ్లు, వంతెనలు మొదలైనవాటిని అభివృద్ధి చేయాలి. దేశ ప్రజలకు అవసరమైతే పరిపాలన, న్యాయ వ్యవస్థలో మార్పులు తెచ్చి సాంఘిక న్యాయము చేయాలి. స్వాతంత్ర్యము వచ్చేటప్పటికి మన దేశము దుర్భర పరిస్థితిలో వుండేది. అలాంటిదాన్ని మనం అధికమించి ఇప్పుడు ఉన్నత స్థితిలో వున్నాము. పంచవర్ష ప్రణాళిక సంఘాలు, వల్ల వ్యవసాయానికి, పరిశ్రమలకు ప్రాముఖ్యత ఇవ్వడం జరిగింది. బహుళార్ధక సాధక ప్రాజెక్టులు నెలకొల్పడం జరిగింది. వీటి వల్ల ఎంతో ఆర్థికాభివృద్ధి చెందియున్నాము. అయినా ఇంకా ఎంతో సాధించవలసినది భావి భారత ప్రజలపై వున్నది.

## ఆంధ్ర ప్రదేశ్‌లో మరియు భారత దేశములో స్వాతంత్ర్యోద్యమము

ఒక విధముగా బ్రిటీష్ సామ్రాజ్యవాద విధానాలే భారత జాతీయోద్యమానికి కారణాలైనాయని చెప్పవచ్చు. యూరోపియన్ దేశములో సంభవించిన జాతీయోధ్యమాలు భారతీయులను అమితముగా ఉత్తేజ పరిచాయి. దేశభక్తిని ప్రజలలో ప్రచారము చేయటానికి పత్రికలు ఆనాడు బాగా ఉపయోగపడినాయి. దేశములో జరుగుతున్న దోపిడి, అన్యాయాలు, దేశ భక్తుల కార్యక్రమాల గురించి ప్రజలు ఆనాడు పత్రికల ద్వారా తెలుసుకున్నారు. భారతీయులను వేధిస్తున్న సామాజిక, ఆర్థిక రాజకీయ సమస్యలపై తమ అభిప్రాయాలను వ్యక్తము చేసుకొనేందుకు ఆనాడు చాలా సంఘాలు, సంస్థలు వెలిసాయి. అటువంటివే కాంగ్రెస్ జననము.

1885 డిసెంబరు 23న దేశములోని వివిధ ప్రాంతాల నుండి 72 మంది ప్రతినిధులు బొంబాయిలోని గోకుల్‌దాస్ తేజ్‌పాల్ సంస్కృత కళాశాలలో సమావేశమైనారు. దానితో భారత జాతీయ కాంగ్రెస్ (ఇండియన్ నేషనల్ కాంగ్రెస్) జన్మించింది. దీనికి రూపమిచ్చిన వ్యక్తి ఎలన్ ఆక్టేవియన్ హ్యూమ్ అనే ఇంగ్లీషు వ్యక్తి. ఈయన ఇండియన్ సివిల్ సర్వీస్‌లో పనిచేసి ఫించను తీసుకొన్నవాడు. భారత జాతీయ కాంగ్రెస్‌కు మొదటి అధ్యక్షుడుగా ఉమేష్ చంద్ర బెనర్జి ఎన్నికైనాడు. ఇక అప్పటి నుండి భారత స్వాతంత్ర్య చరిత్ర కాంగ్రెస్ చరిత్ర అంటే అతిశయోక్తి కాదు.

**మితవాద యుగము 1885-1905 :-** చట్టాన్ని అనుసరించి రాజ్యాంగ బద్ధమైన ఆందోళన జరపడము 1885 - 1905 మధ్య కాంగ్రెస్ నాయకులు అనుసరించిన విధానము. ప్రజల కోరికలను, ఇబ్బందులను మహా సభలు, తీర్మానాలు, ప్రసంగాల ద్వారా ప్రభుత్వ అధికారులకు విన్నవించుకుంటే, ప్రభుత్వ అధికారులు ప్రజల ఇబ్బందులను తొలగిస్తారని, ప్రజల కోరికలను మన్నిస్తారని మితవాదులు విశ్వసించారు.

1885-1905 మధ్య కాలము కాంగ్రెస్ అనుకొన్నది సాధించలేదనేది సత్యము. కాని నిద్రావస్థలో వున్న ప్రజలను, జాతిని కాంగ్రెస్ మేలుకొల్పింది.

**అతివాద దశ 1905-1920 :-** ఈ దశలోనే అసలు సిసలైన జాతీయోధ్యమము ప్రారంభమైనది. 1905 నాటికి జాతీయ వాదులకు మహారాష్ట్రలో బాలగంగాధర తిలక్, బెంగాల్‌లో అరవింద్ ఘోష్, బిపిన్ చంద్రపాల్, పంజాబ్‌లో లాలా లజపతిరాయ్ నాయకులు. వీరందరిలో తిలక్ అగ్రగణ్యులు. ఈయన తన జీవితమంతా దేశం కోసం త్యాగము చేశారు. "స్వాతంత్ర్యము నా జన్మహక్కు, దాన్ని సాధించి తీరుతాను" అని తిలక్ ప్రకటించారు. తిలక్ ప్రభుత్వంపై విద్వేషాన్ని రెచ్చకొడుతున్నాడని నేరము మీద 18 నెలలు కారాగార శిక్ష విధించారు.

పరిపాలన సౌలభ్యం కోసం కర్జన్ బెంగాల్‌ను రెండుగా విభజించినారు. ఈ విభజన రద్దు చేయడానికి ప్రజలు చేపట్టిన పోరాటము "వందేమాతర" ఉద్యమంగా చరిత్రకెక్కినది. 1905 ఆగస్టు 7న కలకత్తా టౌన్ హాలులో బ్రహ్మాండమైన సభ జరిగినది. 20,000 మంది విద్యార్థులు వందేమాతరం బ్యాడ్జిలు ధరించి నగరములో ఊరేగింపు జరిపారు. 1908లో తిలక్‌కు 6 సంవత్సరాల జైలు శిక్ష పడింది. వందేమాతరం ఉద్యమము ఇవ్వడము కూడా నేర్రమైంది.

1909లో ప్రభుత్వము కొన్ని సంస్కరణలు చేపట్టింది. వాటినే వింట్ మార్లే సంస్కరణలు అంటారు.

1906లో ముస్లీమ్‌లీగ్ స్థాపన జరిగినది.

1916లో కాంగ్రెస్ ముస్లిమ్‌లీగ్ బ్రిటీష్ వారికి వ్యతిరేకముగా లక్నో ఒడంబడికి కుదుర్చుకున్నారు. 1915-16 మధ్య దేశంలో రెండు హోమ్ రూల్ ఉద్యమాలు ప్రారంభమయినాయి. ఒక సంఘానికి తిలక్, రెండవ సంఘానికి అనిబిసెంట్, ఎస్. సుబ్రమణ్యం అయ్యార్ నాయకులు. యుద్ధానంతరం దేశానికి స్వపరిపాలన ఇవ్వాలని హోమ్‌రూల్ డిమాండ్ చేశాయి. దీని వల్ల దేశంలో ఉద్యమాలు ఉధృతమైనాయి. 1918లో ప్రభుత్వము మాంటెగ్ - చెమ్స్ పర్డు సంస్కరణను ప్రకటించింది.

గాంధీ శకము 1920-47 :- మోహన్‌దాస్ కరంచంద్ గాంధీ భారత దేశ రాజకీయ రంగ ప్రవేశము చేయటముతో భారత స్వాతంత్ర్య సమర చరిత్రలో నూతన శకము ప్రారంభమైనది.

పోరుబందరులో 1869 అక్టోబర్ 2న జన్మించాడు. వకీలు వృత్తి చేయడానికి దక్షిణ ఆఫ్రికా వెళ్లాడు. అక్కడ భారతీయులు అనుభవించే అన్యాయాలు, జాతి విచక్షణ, హీన స్థితి చూచి చలించి అక్కడ వీరోచితముగా పోరాడినాడు. 1915 జనవరిలో స్వదేశం చేరుకున్నాడు.

జలియన్ వాలా బాగ్ హత్యాకాండ :- గాంధీ 1919 ఏప్రిల్ 6న బ్రహ్మాండమైన హర్తాళ్ పిలుపు నిచ్చాడు. ఇది పంజాబ్‌లో విపరీతమైన పరిణామాలకు దారి తీసింది. ఏప్రిల్ 10 న అమృత్‌సర్‌లో డాక్టర్ సైపుద్దీన్ కిచ్లూ, డాక్టర్ సత్యపాల్‌ను అరెస్టు చేసి ఎక్కడికో తరలించారు. ప్రజలు రెచ్చిపోయి పోరాటము ప్రారంభించి కనిపించిన (ఐదుగురు) తెల్ల వారిని హత్య చేశారు. ప్రభుత్వ కార్యాలయాలకు నిప్పు పెట్టారు. పోలీసులు కాల్పులు జరపగా 20 వేల మంది నేల కొరిగారు. ఏప్రిల్ 12న చాలా అరెస్టులు జరిగాయి. అందువల్ల 13న జలియన్ వాలా బాగ్‌లో ఒక సభను ఏర్పాటు చేసినారు. ఇది విశాలమైన స్థలము. దీనికి మూడు వైపుల ఎత్తైన భవనాలున్నాయి. దాదాపు 20,000 మంది హాజరైనారు. వారిపై అమృత్‌సర్ మిలిటరీ కమాండర్ జనరల్ డయ్యర్ సైన్యంతో అక్కడకు చేరుకున్నాడు. అప్పుడు హంస్ రాజ్ అనునతడు ప్రసంగిస్తున్నాడు. డయ్యర్ రెండు నిముషాలలో చెదిరి పోవాల్సిందిగా హెచ్చరించాడు. మార్గము చిన్నది కావడము వల్ల అది సాధ్యపడలేదు. రెండు నిముషాలు కాగానే కాల్పులు ప్రారంభించినాడు. వందలాది మంది మరణించినారు. వేలాదిమంది గాయపడినారు. డయ్యర్ జరిపిన పైశాచిక కృత్యము జలియన్ వాలా బాగ్ హత్యాకాండగా చరిత్ర కెక్కింది.

సహాయ నిరాకరణోద్యమము :- 1920 సెప్టెంబర్ 4 నుండి 9 వరకు కలకత్తాలో కాంగ్రెస్ సమావేశము జరిగింది. లాలా లజపతిరాయ్ అధ్యక్షత వహించినారు. 1921 మార్చి ఆఖరున కాంగ్రెస్ కమిటీ బెజవాడలో సమావేశమై తిలక్ స్వరాజ్య నిధికి కోటి రూపాయలు వసూలు చేయాలని కాంగ్రెస్‌లో కోటి మంది సభ్యులను చేరిపించాలని నిర్ణయించింది. 1921-22ల మధ్య

బ్రిటీష్ సామ్రాజ్య వాదానికి ఒక అపూర్వ ఉద్యమం దేశములో చెలరేగింది. 1921 నవంబర్‌లో బ్రిటీష్ సింహాసనానికి వారసుడైన వేల్స్ రాకుమారుడు భారత దేశము దర్శించే సందర్భములో బ్రహ్మాండమైన వ్యతిరేక ప్రదర్శనలు జరిగాయి. 1922 మార్చి 10న గాంధిని రాజ ద్రోహం నేరం మోపి అరెస్టు చేసింది.

**సైమన్ కమీషన్** : 1928 ఫిబ్రవరి 3న సైమన్ కమీషన్ బొంబాయి చేరుకుంది. ఇందులో అందరూ బ్రిటీష్ వారే. ఇది భారత రాజ్యాంగము ఏర్పాటు చేయడానికి వచ్చిన కమీషన్. కమీషన్ ఎక్కడకు వెళ్ళిన "సైమన్ తిరిగి పో" అనే నినాదము మార్మోగింది.

**పూర్ణ స్వరాజ్యము** : 1930 జనవరి 26న ప్రధమ స్వాతంత్ర్య దినంగా కాంగ్రెస్ నెహ్రూ అధ్యక్షతన ప్రకటించింది. పూర్ణ స్వరాజ్య సాధనకు గాంధి 1930 మార్చి 12న 79 మంది అనుచరులతో 200 మైళ్ళ కాలి నడకలో ప్రయాణించి దండి గ్రామము చేరింది. ఈ ఉద్యమాన్ని ఉప్పు సత్యాగ్రహము అంటారు.

1930 నవంబరులో మొదటి రౌండు టేబుల్ సమావేశము జరిగింది.

1931 ఫిబ్రవరి, మార్చిలలో రాజ ప్రతినిధి ఇర్విన్ గాంధి మధ్య ఒప్పందము జరిగింది. దీన్ని గాంధీ - ఇర్విన్ ఒప్పందము అంటారు.

1931 డిసెంబర్‌లో రెండవ రౌండు టేబుల్ విఫలమైంది.

1937 జూలై నాటికి ఎన్నికలు జరిగాయి.

1939 సెప్టెంబర్‌లో రెండవ ప్రపంచ యుద్ధము జరిగింది.

1940 ముస్లీమ్ లీగ్ లాహోర్‌లో సమావేశమై పాకిస్తాన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశాయి.

1942 ఆగష్టు 8న బొంబాయిలో సమావేశమై "క్విట్ ఇండియా" తీర్మానము చేసింది. ఆగష్టు 9 తెల్లవారే సరికి కాంగ్రెస్ నాయకులందిరిని అరెస్టు చేసింది.

1941 లో సుభాష్ చంద్రబోస్ ఇండియా నుండి తప్పించుకొని 1943 ఫిబ్రవరిలో జపాన్ చేరుకున్నాడు. ఆయన సింగపూర్‌లో "అజాద్ హింద్ ఫౌజ్"ను నిర్మించాడు.

1944-45 యుద్ధములో జపాన్ ఓడిపోవడముతో అజాద్ హింద్ ఫౌజ్ విచ్ఛిన్నమైనది. బోస్ విమాన ప్రమాదములో మరణించినాడు.

1946 సెప్టెంబర్‌లో నెహ్రూ నాయకత్వములో తాత్కాలిక ప్రభుత్వము ఏర్పడినది.

1947 ఫిబ్రవరి 20న బ్రిటన్ ప్రధాని అట్లె 1948 కల్లా బ్రిటీష్ వారు ఇండియాను విడిచి వెళతారని ప్రకటించినాడు.

1947 జూలై 18న బ్రిటీష్ పార్లమెంటు స్వాతంత్ర్య చట్టాన్ని ఆమోదించింది.

1947 ఆగష్టు 15న భారత దేశము స్వతంత్ర్య దేశమయ్యింది.

ఆంధ్ర దేశము - స్వాతంత్ర్యోద్యమము

భారత జాతీయ కాంగ్రెస్ స్థాపన : (1865)

1885లో భారత జాతీయ కాంగ్రెస్ సంస్థ స్థాపితమైనది. దీనిని పి. రంగయ్య నాయుడు. ఆనందాచార్యులు, అనంతపురము నుండి గుత్తి కేశవ పిళ్ళె మచిలీపట్నము నుండి వెంకట సుబ్బారాయుడు పాల్గొన్నారు.

1891లో జరిగిన నాగపూర్ సభకు ఆనందాచార్యులు అధ్యక్షులైనారు.

1907లో వందేమాతరోద్యమము ఆంధ్రలో స్థాపించడానికి ముట్నూరి కృష్ణారావు గారు బిపిన్ చంద్ర పాల్ ఆంధ్ర పర్యటన ఏర్పాటు చేసినారు. ఈయన ఉపన్యాసాలను చిలకమర్తి వారు తెలుగులోకి అనువదించినారు. అప్పుడే చిలకమర్తి వారు అద్భుత గేయాన్ని పాడిరి. ఇది ఆంధ్ర దేశ మంతటా ఆకర్షించింది.

భారత ఖండంబు చక్కని పాడి ఆవు
హిందువులు లేగ దూడలై ఏడ్చుచుండు
తెల్లవారను గడుసరి గొల్లవారు
పితుకుచున్నారు మూతులు బిగియ కట్టి

**రాజమండ్రి కళాశాల సంఘటన :-** రాజమండ్రి బాల భారత సమితిలోని విద్యార్థులలో రామచంద్రరావు అనే విద్యార్థి ప్రిన్సిపాల్ హంటర్‌కు వ్యతిరేకముగా వందేమాతరం, బ్యాడ్జిని పెట్టుకొమ్మని చెప్పినాడు. ప్రిన్సిపాల్ ఆ విద్యార్థిని కఠినంగా శిక్షించాడు.

**కాకినాడ కొట్లాటలు :** 1907 మే 31న కాకినాడ వీధుల్లో జిల్లా వైద్యాధికారి కెప్టెన్ కెంప్ వెళుతుండగా ముగ్గురు విద్యార్థులు వందేమాతరం అని అరచగా కెంప్ కోపెల్ల కృష్ణారావు అనే అతన్ని పట్టుకొని చావబాదినాడు. కాకినాడ పురజనులు ఆందోళన చేసినారు. కేంప్ ఆ విద్యార్థికి నష్ట పరిహారం ఇచ్చారు.

**హోం రూల్ ఉద్యమం :**

1916లో అనిబిసెంట్ ఆంధ్రలో పర్యటించింది. 1916లో మదనపల్లిలో జాతీయ కళాశాల స్థాపించినది. హోంరూల్ ఉద్యమాన్ని సమర్ధిస్తూ త్రిపురనేని రామస్వామి చౌదరి అధ్యక్షతన బెజవాడలో బ్రాహ్మణేతర ప్రముఖుల సమావేశం జరిగింది.

గరిమెళ్ళ సత్యనారాయణ "మా కొద్దీ తెల్ల దొరతనము" అను గేయాన్ని వ్రాసాడు. 1921లో అఖిల భారత సమావేశాలు బెజవాడలో జరిగాయి. ఉన్నవ లక్ష్మ బాయమ్మ, దువ్వూరు సుబ్బమ్మ ప్రధమంగా పాల్గొన్న మహిళలు. ఈ సమావేశంలో పింగళి వెంకయ్య జాతీయ జెండాను రూపొందించినారు.

**చీరాల-పేరాల ఉద్యమము :**

1921 ఏప్రిల్ 25న ఈ రెండు గ్రామాలు ఊరు విడిచి 11 నెలలు దుగ్గిరాల గోపాల కృష్ణయ్య నాయకత్వాన పన్నుల నిరాకరణ ఉద్యమాన్ని కొనసాగించినారు.

**పల్నాడు సంఘటన :**

1921లో కరువు వచ్చింది. పశువులకు మేత కరువైంది. గేదెలను అడవిలోనికి తీసుకొనిపోగా పోలీసులు వాటిని బంధించినారు. ప్రజలు ఉద్యమించినారు. పోలీసులు కాల్పులు జరపగా కన్నుగంటి హనుమంతు మరణించినాడు.

**రంపా విప్లవము :** బ్రిటీష్ వారిని గడ గడ లాడించిన వీరుడు అల్లూరి సీతారామరాజు. 1922 ఆగష్టు 22న చింతపల్లి పోలీసు స్టేషన్‌పై దాడిచేసి ఆయుధ సామాగ్రిని దోచుకున్నారు.

1924 మే 7న జమేదార్ కంచ మీనన్ రూథర్ ఫర్డ్ ఆధ్వర్యములో సీతారామరాజును బంధించి కొయ్యూరు తీసుకుని వచ్చాడు.

**ఆంధ్ర స్వరాజ్య పార్టీ :**

1924లో గంజాము జిల్లాలో బులుసు సాంబమూర్తి డాక్టర్ సుబ్రమణ్యాము మొదలైన వారు స్వరాజ్యం కావలెనని తీర్మాణం చేసినారు.

1934లో రంగా ఆంధ్ర కాంగ్రెస్ సోషలిస్టు పార్టీ స్థాపించి అనేక రైతు సంఘాలను దానిలో కలిపినారు.

**ఆంగ్ల ప్రభుత్వము :**

1937 జూలై 14న రాజగోపాలాచారి ము[illegible]ంత్రిగా మద్రాసులో ప్రభుత్వ మేర్పడింది. 1939 అక్టోబరు 29 వరకు సాగింది. 1942 [illegible] 6న జపాన్ కాకినాడ, విశాఖపట్నంలపై

బాంబులు వేసింది. ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెస్ జూలైలో జిల్లా సంఘాలకు ఒక రహస్య సర్క్యులర్ పంపింది. దీనినే కర్నూల్ సర్క్యులర్ అంటారు.

1945లో కేంద్ర శాసన సభకు, 1946 రాష్ట్ర శాసన సభలకు ఎన్నికలు జరగాలని కాంగ్రెస్ ఆమోదించినది. శాసస సభలోని 215 స్థానాలను 165 స్థానాలను కాంగ్రెస్ గెలుచుకుంది. ప్రకాశం గారు ముఖ్యమంత్రి అయినారు. వి.వి.గిరి, కడప కోటి రెడ్డి, కూర్మయ్య మంత్రులుగా అయ్యదేవర, తెన్నేటి, లింగరాజు, వెన్నకంటి రాఘవయ్య కార్యదర్శులుగా ఎన్నికైనారు.

భారత దేశము ఇండియన్ యూనియన్, పాకిస్తాన్ అనే రెండు రాజ్యాలుగా విభజింపబడింది. 1947 ఆగష్టు 15న భారత దేశం స్వరాజ్యం సంపాదించుకొంది.

## ఆంధ్ర ప్రదేశ్ అవతరణ, జిల్లాలు - వాటి ప్రాముఖ్యత

కాకతీయులు దాదాపు 150 సంవత్సరాలు పరిపాలించారు. కాకతీయుల పాలన మొదట బేత రాజుతో ప్రారంభమయింది. వీరు కాకతి దేవతను పూజించేవారు, వీరిలో ఆఖరి వాడు ప్రతాపరుద్రుడు.

రుద్రదేవుడు ఓరుగల్లు కోటను నిర్మించి దానిని రాజధానిగా చేసుకున్నాడు. హనుమకొండలో వేయి స్థంబాల గుడిని ఇతని కాలములో నిర్మింప చేసినాడు.

రుద్రమదేవి ఆంధ్ర దేశాన్నేలిన మొట్టమొదటి మహిళ. రుద్రమ దేవి నిడుదవోలు వీరభద్రుని అర్ధాంగి. రుద్రమదేవి తరువాత ప్రతాపరుద్రుడు ఆంధ్ర దేశాన్ని పాలించాడు.

ఆంధ్ర దేశ చరిత్రలో విజయ నగర యుగము స్వర్ణ యుగము. వారు తెలుగు భాషకు అమోఘ సేవ చేసినారు. విజయ నగర రాజ్యానికి రాజధాని విజయనగరము. తరువాత పెనుగొండ, తరువాత చంద్రగిరి, చివరి రాజధాని రాయ వెల్లూరు.

విజయ నగర రాజ్యాల పతనము తరువాత ఆంధ్ర దేశము యావత్తు గోల్కొండ నవాబుల వశమై తిరుగి రాజకీయ ఐక్యతను సంతరించుకొన్నది. కుతుబ్‌షాహి వంశానికి మూలపురుషుడు కులీ కుతుబ్ షా. వారి రాజధాని గోల్కొండ. కాకతీయుల కాలములో ఇది గొల్లకొండ అను పేరు కలిగినచిన్న దుర్గము.

చివరి కుతుబ్ షాను ఓడించి ఔరంగజేబు రాజ్యాన్ని మొగల సామ్రాజ్యంతో కలిపినాడు. దానితో ఆంధ్ర దేశము మొగల్ సామ్రాజ్యములో భాగమైనది.

నిజామ్ ఉల్ ముల్క్ 1724లో స్వతంత్రత ప్రకటించడంతో ఆంధ్ర దేశములో 'అసప్ జాహి' వంశ పాలన ప్రారంభమైంది. వీరి మొదటి రాజధాని దౌలతాబాద్ తరువాత హైదరాబాదు.

తెలంగాణా నిజామ్ ప్రభువుల పాలనలో ఆంధ్ర, రాయలసీమ ప్రాంతాలు ఇంగ్లీషు పాలనలో దాదాపు 155 సంవత్సరాలు ఉండి 1947 సంవత్సరము భారత స్వాతంత్ర్య సాధనతో ఆంధ్ర ప్రాంతము పై బ్రిటీష్ వారు అధికారము అంతరించగా 1948 సంవత్సరములో తెలంగాణా స్వాతంత్ర్య పోరాటముతో తెలంగాణా పై నిజామ్ ప్రభువుల అధికారము అంతరించింది.

ఆంధ్ర మహాసభలు, ఆంధ్రుల కృషి ఫలితముగా ఆంధ్ర ప్రాంతము మద్రాసు రాష్ట్రము నుండి విడిపోయి 1953 అక్టోబరు 1వ తేదీన కోస్తా, రాయలసీమ ప్రాంతాలుగా 11 జిల్లాలు ఆంధ్ర రాష్ట్రంగా అవతరించింది. భాషా ప్రయుక్త రాష్ట్రాల చట్టం వలన తొమ్మిది తెలంగాణా జిల్లాలు గల తెలంగాణా, ఆంధ్ర రాష్ట్రము విలీనమై 1956 నవంబరు 1వ తేదీన ఆంధ్ర ప్రదేశ్‌గా అవతరించింది.

నూతన రాష్ట్రానికి ఆంధ్ర ప్రదేశ్ పేరు పెట్టి హైదరాబాద్ రాష్ట్ర కేంద్రము చేసినారు. నీలం సంజీవరెడ్డి తొలి ముఖ్యమంత్రిగా, త్రివేది తొలి గవనర్నర్‌గా 1956 నవంబర్ 1వ తేదీన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మవతరించింది.

దానితో ఆంధ్ర ప్రాంతాలన్నీ ఏకమై శతాబ్దాలుగా విడి విడిగా ఉన్న ఆంధ్ర జాతి, ఏక జాతిగా ఐక్యత సాధించు కొన్నది. ఆంధ్ర జాతి ఐక్యత భంగము కలిగించే విధముగా 1969లో తెలంగాణా ఉద్యమము 1972వ సం.రంలో జై ఆంధ్రా ఉద్యమంగా సాగినప్పటికి ఆ ఉద్యమాల తాకిడికి తట్టుకొని ఆంధ్ర దేశము తన చారిత్రక, సాంస్కృతిక ఐక్యత నిలబెట్టు కొన్నది. అది ఆంధ్రుల అదృష్టము.

ఆంధ్ర ప్రదేశ్ భారత దేశములో ఆగ్నేయముగా 12 డిగ్రీలు, 14-19 డిగ్రీలు, 54 డిగ్రీల ఉత్తరాంశముల మధ్య 76 డిగ్రీలు, 15-84 డిగ్రీలు, 50 డిగ్రీల తూర్పు రేఖాంశాల మధ్య విస్తరించి ఉన్నది. ఆంధ్ర ప్రదేశ్ 2.76,914 చ.కి.మీ విస్తీర్ణము కలిగి దేశములో ఐదో స్థానాన్ని ఆక్రమించినది. రాష్ట్రానికి తూర్పున బంగాళా ఖాతము, దక్షిణాన తమిళనాడు, పశ్చిమాన కర్నాటక, ఉత్తరాన మహారాష్ట్ర, మధ్య ప్రదేశ్, ఒరిస్సా, సరిహద్దు రాష్ట్రాలుగా ఉన్నాయి. 23 జిల్లాలున్నాయి. కోస్తాలో

9, రాయలసీమలో 4, తెలంగాణాలో 10. వీటిలో విస్తీర్ణములో అనంతపురం ప్రధమ స్థానము, హైదరాబాద్ ఆఖరు స్థానములో ఉన్నాయి.

ఆంధ్ర ప్రదేశ్‌ను మూడు (3) మండలాలుగా విభజించవచ్చు. 1. పడమటి పీఠభూమి, 2. తూర్పు కనుములు, 3. తీర మైదానము. నదులు : గోదావరి దక్షిణ భారత దేశ నదులలో పెద్దది. కృష్ణా, పెన్నా, తుంగభద్ర, పాజాహిక, మూసి, వంశధార, నాగావళి మొదలగునవి. సముద్ర తీరము 970 కి.మీ. పొడవు వున్నది. అడవులు 23 శాతము భూభాగాన్ని ఆక్రమించినాయి. 70 శాతము ప్రజలు వ్యవసాయము పైనే బతుకుతున్నారు.

జిల్లాలు.

ఆంధ్ర ప్రదేశ్‌లో 23 జిల్లాలు వున్నాయి. అవి.

1. శ్రీకాకుళం
2. విజయనగరము
3. విశాఖపట్టణము
4. తూర్పుగోదావరి
5. పశ్చిమగోదావరి
6. గుంటూరు
7. కృష్ణా
8. ప్రకాశము
9. నెల్లూరు.
10. అనంతపురము
11. కడప
12. కర్నూలు
13. చిత్తురూ
14. రంగారెడ్డి
15. హైదరాబాద్
16. ఖమ్మం
17. మహబూబ్‌నగర్
18. మెదక్
19. నిజామాబాద్
20. ఆదిలాబాద్
21. కరీంనగర్
22. వరంగల్
23. నల్లగొండ

**(1) శ్రీకాకుళము :**

| | | |
|---|---|---|
| విస్తీర్ణము | : | 5,837 చదరపు కి.మీ. |
| జనాభా | : | 23,15,762 |
| జనాభా నిష్పత్తి | : | 1000 : 1003 |
| అక్షరాస్యత | : | 31.16 శాతము |
| జిల్లా కేంద్రము | : | శ్రీకాకుళము |
| రెవిన్యూ డివిజన్లు | : | 3 |
| మండలాల సంఖ్య | : | 37 |
| అసెంబ్లీ నియోజక వర్గాలు | : | 12 |
| లోకసభ స్థానాలు | : | 1 |

ప్రాచీన కాలములో శ్రీకాకుళము జిల్లా కళింగ రాజ్యంలో అంతర్భాగంగా ఉన్నట్లు తెలుస్తోంది.

జిల్లాకు ఉత్తరాన ఒరిస్సా, దక్షిణాన, పశ్చిమాన విజయ నగరము, తూర్పున బంగాళా ఖాతము ఉన్నాయి.

జిల్లా వైశాల్యములో సుమారు 13 శాతము అడవులున్నాయి. అడవుల్లో పాల వృక్షాలు ఎక్కువగా ఉన్నాయి.

ఖనిజాలలో మాంగనీస్ ఖనిజము ప్రధానముగా లభిస్తుంది. జిల్లాలో ప్రవహించే నదులలో వంశధార, నాగావళి ముఖ్యమైనవి.

జిల్లాలో 5వ నంబరు జాతీయ రహదారి కలకత్తా, మద్రాసులకు ప్రయాణిస్తుంది.

జిల్లాలో శ్రీముఖ లింగేశ్వర ఆలయము ఉన్నది. ఈ జిల్లాలోనే శ్రీ కూర్మాలయం ఉన్నది. జిల్లాలో జనపనార మిల్లు లున్నాయి.

(2) విజయనగరము :

| | | |
|---|---|---|
| విస్తీర్ణము | : | 6,539 చదరపు కి.మీ. |
| జనాభా | : | 21,04,458 |
| జనాభా నిష్పత్తి | : | 1000 : 1006 |
| అక్షరాస్యత | : | 29.56 శాతము |
| జిల్లా కేంద్రము | : | విజయనగరము |
| రెవిన్యూ డివిజన్లు | : | 2 |
| మండలాల సంఖ్య | : | 34 |
| అసెంబ్లీ నియోజక వర్గాలు | : | 12 |
| లోకసభ స్థానాలు | : | 2 |

ఆంధ్ర ప్రదేశ్ ఏర్పాటైన తరువాత 1979 సం. జూన్ 1వ తేదీన విజయనగరము కేంద్రముగా జిల్లాను ఏర్పాటు చేశారు.

సరిహద్దులు : దక్షిణాన బంగాళ ఖాతము, విశాఖపట్టణము, పశ్చిమాన, ఉత్తరాన ఒరిస్సా రాష్ట్రము, తూర్పున బంగాళా ఖాతము, శ్రీకాకుళము జిల్లా వున్నాయి.

ఖనిజ సంపద : జిల్లాలో మాంగనీస్, సున్నపురాయి, గ్రాఫైట్ ముఖ్యమైన ఖనిజాలు లభిస్తాయి.
నదులు: చంపావతి, నాగావళి, సువర్ణముఖి నదులు ముఖ్యమైనవి.

జిల్లాలో వరి, సజ్జ, వేరు శెనగ, గోగునార మొదలైన పంటలు పండిస్తారు. జిల్లాలో 5వ నెంబర్ జాతీయ రహదారి ప్రయాణిస్తుంది. ప్రసిద్ధి చెందిన బొర్రా గుహలు ఈ జిల్లాలో ఉన్నాయి. జిల్లాలో బొబ్బిలి ప్రాంతము చారిత్రకముగా ప్రసిద్ధి చెందింది. విజయ నగర రాజులకు ఫ్రెంచి సేనాని బుస్సీల మధ్య 1757లో బొబ్బిలి యుద్ధము జరిగినది.

**(3) విశాఖపట్టణము :**

| | | |
|---|---|---|
| విస్తీర్ణము | : | 11,161 చదరపు కి.మీ. |
| జనాభా | : | 32,77,704 |
| జనాభా నిష్పత్తి | : | 1000 : 950 |
| అక్షరాస్యత | : | 39.34 శాతము |
| జిల్లా కేంద్రము | : | విశాఖపట్టణము |
| రెవిన్యూ డివిజన్లు | : | 3 |
| మండలాల సంఖ్య | : | 39 |
| అసెంబ్లీ నియోజక వర్గాలు | : | 13 |
| లోకసభ స్థానాలు | : | 2 |

భారత దేశ స్వాతంత్ర్యానంతరం దేశములో విశాఖపట్టణము పెద్ద జిల్లాగా ఉండేది. అయితే 1950 సం॥రంలో పాలనా సౌలభ్యం కోసం జిల్లాను విశాఖపట్టణం, శ్రీకాకుళం జిల్లాలుగా విభజించారు.

జిల్లాలోని చింతపల్లి, అనంతగిరి, మినుములూరు, సీలేరు ప్రాంతాలలోని అడవులు ప్రకృతి రమణీయముగా ఉన్నాయి. ఎంతో ఆహ్లాదకరముగా ఉంటాయి. అడవుల్లో కలప, చింతపండు, వెదురు, జీడిమామిడి, తేనె, కుంకుళ్ళు, జిగురు మొదలైనవి లభిస్తాయి.

జిల్లాలో ప్రవహించే నదులలో మాచ్ ఖండ్, శారద, వరాహ, చంపావతి ముఖ్యమైనవి. జిల్లాలో వరి, జొన్నలు, సజ్జలు, చెరకు, వేరుశెనగ తదితర పంటలను పండిస్తున్నారు. జిల్లాలో మూడు వ్యవసాయ పరిశోధన కేంద్రాలు ఉన్నాయి.

జిల్లాలో మద్రాసు-కలకత్తా వెళ్లే ఐదవ నెంబరు జాతీయ రహదారి 169 కి.మీ. ప్రయాణిస్తుంది. జిల్లాలో మద్రాసు-హౌరా రైలు మార్గం, దండకారణ్యం బలంగీర్ - కరిబూర్ రైలు మార్గం ప్రయాణమిస్తున్నాయి. ఈ ప్రాంతపు కొండను డాల్ఫిన్‌నోస్‌గా వ్యవహరిస్తారు. విశాఖ పట్టణానికి 115 కి.మీ దూరంలో అరకులోయ ఉంది. జిల్లాలోని భీమునిపట్నంలో భీమిలీ బీచ్ పర్యాటకులను విశేషముగా ఆకర్షిస్తుంది.

అదే విధంగా చింతపల్లి ఏజెన్సీ ప్రాంతములోని అల్లూరి సీతారామరాజు బ్రిటీష్ పాలనకు వ్యతిరేకముగా రంప పితూరీ పోరాటాన్ని ప్రారంభించారు.

జిల్లాలో హిందుస్తాన్ షిప్‌యార్డు లిమిటెడ్, భారత హెవీ ప్లేట్స్ అండ్ వెసల్స్ లిమిటెడ్, హిందుస్తాన్ పాలియర్స్ లిమిటెడ్ తదితర ప్రభుత్వ రంగ సంస్థలు పనిచేస్తున్నాయి. రాష్ట్ర ఇస్పాత్ నిగమ్ ఆధ్వర్యంలో విశాఖ ఉక్కు కర్మాగారం నిర్వహిస్తున్నారు. జిల్లాలో ఇంజనీరింగ్, రసాయన, ఎలక్ట్రానిక్స్ పరిశ్రమలు కూడా ఉన్నాయి. జిల్లాలో మత్స్య పరిశ్రమ కూడా వేలాది మంది కార్మికులకు జీవనోపాది కలిగిస్తోంది.

**(4) తూర్పు గోదావరి :**

| | | |
|---|---|---|
| విస్తీర్ణము | : | 10,807 చదరపు కి.మీ. |
| జనాభా | : | 45,42,369 |
| జనాభా నిష్పత్తి | : | 1000 : 996 |
| అక్షరాస్యత | : | 41.44 శాతము |

| | | |
|---|---|---|
| జిల్లా కేంద్రము | : | కాకినాడ |
| రెవిన్యూ డివిజన్లు | : | 4 |
| మండలాల సంఖ్య | : | 57 |
| అసెంబ్లీ నియోజక వర్గాలు | : | 21 |
| లోకసభ స్థానాలు | : | 3 |

జిల్లాలో మౌర్యుల పాలనతో చారిత్రిక యుగం ప్రారంభమైంది. రాజోలు ప్రాంతంలో లభించిన బౌద్ధ స్థూపాలు, నాణేల వల్ల బౌద్ధ మతం వ్యాప్తి చెందినట్లు తెలుస్తోంది. ఆంధ్ర ప్రాంతాన్ని ఢిల్లీ సుల్తాన్ పాలన నుండి విముక్తి కలిగించడానికి ముసునూరి రాజవంశం అనంతరం కొండవీటి రెడ్డి రాజు అనవేమారెడ్డి ఈ ప్రాంతాన్ని తన రాజ్యంలో కలుపుకున్నాడు. రెడ్డి రాజులు అనంతరము రాజమహేంద్రవరం కళింగ గజపతుల వశమయ్యెను. అనంతరం విజయనగర రాజులు జిల్లాను పరిపాలించెను. విజయనగర రాజ్యం పతనమయ్యే వరకు తూర్పుగోదావరి జిల్లా విజయనగర రాజ్యంలో ఉంది. అనంతరం 1571లో జిల్లాను గోల్కొండ నవాబులు పరిపాలించారు.

జిల్లాకు తూర్పు, దక్షిణదిశలో బంగాళాఖాతం, పశ్చిమ దిశలో ఖమ్మం, పశ్చిమ గోదావరి జిల్లాలు, ఉత్తర దిశలో మధ్యప్రదేశ్, ఒరిస్సా రాష్ట్రాలు సరిహద్దులుగా వున్నాయి.

జిల్లాలో 3.23 లక్షల హెక్టార్లలో అడవులు వున్నాయి. జిల్లాలో 30.70 శాతము అటవీ భూములు విస్తరించి ఉన్నాయి. ఎల్లవరం, రాజమండ్రి, రంపచోడవరం ప్రాంతాలలో కలప, వెదురు, జీడిమామిడి తోటలు విస్తారముగా ఉన్నాయి.

జిల్లాలో బంకమన్ను, గ్రాఫైట్, బాక్సైట్, ఉక్రమెట్ ఖనిజాలు లభిస్తున్నాయి. పెద్దాపురం, ధవళేశ్వరం, ద్వారపూడి, కోటబొమ్మూరులలో బంకమన్ను లభిస్తోంది. రంపచోడవరం, ఎల్లవరం ప్రాంతాలలో బాక్సైయిట్ ఖనిజం లభిస్తోంది.

జిల్లాలో ప్రవహించే నదులలో గోదావరి నది ముఖ్యమైనది. జిల్లాలో గోదావరి నది రంపచోడవరం సమీపంలో ప్రవేశిస్తుంది.

జిల్లాలో పండే పంటలలో వరి ప్రధానమైంది. చెరకు, అరటి, మామిడి, కొబ్బరి తోటలు కూడా జిల్లాలో విస్తారముగా ఉన్నాయి. జిల్లాలో కోనసీమ ప్రాంతం కొబ్బరి తోటలకు ప్రసిద్ధి

జిల్లాలోని ద్రాక్షారామాన్ని దక్షిణ కాశిగా పేర్కొంటారు. ఈ దేవాలయం ఎదుట వున్న చెరువులో సప్త గోదావరి నదుల జలాలు ఉండటంతో ఈ నీటిని భక్తులు పవిత్రంగా భావిస్తారు. జిల్లాలోని అన్నవరంలో సత్యనారాయణ దేవాలయం ఉంది. దీనికి వందేళ్ళ చరిత్ర వుంది. ఈ దేవాలయాన్ని ప్రతీ రోజూ వేలాది మంది భక్తులు సందర్శిస్తారు.

జిల్లా వ్యవసాయకంగానే కాక పారిశ్రామికంగా కూడా అభివృద్ధి చెందుతోంది. జిల్లాలో రాజమండ్రి, కాకినాడ ప్రాంతాలు పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతున్నాయి. జిల్లాలో విజ్జేశ్వరం ప్రాంతంలో (రాజమండ్రి సమీపంలో) దక్షిణ భారత దేశంలో తొలి గ్యాస్ ఆధారిత విద్యుత్ కేంద్రాన్ని నిర్మించారు.

**(5) పశ్చిమ గోదావరి :**

| | | |
|---|---|---|
| విస్తీర్ణము | : | 7,742 చదరపు కి.మీ. |
| జనాభా | : | 35,19,091 |
| జనాభా నిష్పత్తి | : | 1000 : 996 |
| అక్షరాస్యత | : | 45.45 శాతము |
| జిల్లా కేంద్రము | : | ఏలూరు |
| రెవిన్యూ డివిజన్లు | : | 3 |
| మండలాల సంఖ్య | : | 46 |

అసెంబ్లీ నియోజక వర్గాలు : 16

లోకసభ స్థానాలు : 2

ఈ జిల్లా 1925లో ఏర్పడింది. ఈ ప్రాంతాన్ని మౌర్యులు, ఆంధ్ర శాతవాహనులు, శాలంకాయనులు, విష్ణుకుండినులు, చాళుక్యులు, కొండవీటి రెడ్లు, విజయనగర రాజులు, గోల్కొండ నవాబులు, ఢిల్లీ మొగలాయులు, ఫ్రెంచ్ వారు, బ్రిటీషు వారు పరిపాలించారు. ఒకప్పుడు ఇది వేంగి దేశంలో భాగం. ఏలూరు సమీపంలో ఉన్న పెదవేగి గ్రామమే ఒక్కప్పుడు వేంగిదేశం రాజధాని వేంగినగరం అంటారు.

దక్షిణాన కృష్ణాజిల్లా, బంగాళాఖాతం, పశ్చిమాన కృష్ణా, ఖమ్మం జిల్లాలు, తూర్పు గోదావరి జిల్లా ఈ జిల్లా యొక్క సరిహద్దులు. జిల్లా తూర్పు సరిహద్దు చుట్టి గోదావరి నది ప్రవహిస్తున్నది.

అడవుల విస్తీర్ణం 89,276 హెక్టార్లు అంటే జిల్లా విస్తీర్ణంలో దాదాపు 11.4 శాతం అడవీ ప్రాంతం. వెదురు, కలప ఈ అడవులలో ఎక్కువగా లభిస్తోంది. ఇట్లాంటి అడవులు పోలవరం ఏజెన్సీ ప్రాంతంలో ఉన్నాయి. ఇంకా చింతలపూడి, కొవ్వూరు, ఏలూరు తాలూకాలలో చిట్టడవులున్నాయి. కొవ్వూరు తాలూకాలో దొరికే సున్నపురాయి, పోలవరం వద్ద అభ్రకం, కాపవరపు కోట, జంగారెడ్డిగూడెం, జిలుగుమల్లి గ్రామాల్లో దొరికే బొగ్గు ఈ జిల్లా ఖనిజ సంపద.

ఈ జిల్లాలో పండించే వాణిజ్య పంటలలో చెరకు, అరటి, వేరుశెనగ, నువ్వులు, పొగాకు, మిరప, కర్ర పెండలం, ప్రత్తి మొదలైనవి ముఖ్యమైనవి. ఇవి కాక నారింజ, నిమ్మ, బత్తాయి, కొబ్బరి తోటలు కూడా ఈ జిల్లాలో ఎక్కువగానే వున్నాయి.

### (6) గుంటూరు.

విస్తీర్ణము : 11,391 చదరపు కి.మీ.

జనాభా : 41,02,921

| | | |
|---|---|---|
| జనాభా నిష్పత్తి | : | 1000 : 977 |
| అక్షరాస్యత | : | 40.85 శాతము |
| జిల్లా కేంద్రము | : | గుంటూరు |
| రెవిన్యూ డివిజన్లు | : | 3 |
| మండలాల సంఖ్య | : | 47 |
| అసెంబ్లీ నియోజక వర్గాలు | : | 19 |
| లోకసభ స్థానాలు | : | 4 |

జిల్లాలోని పెద్ద గంజాము ప్రాంతంలో లభించిన పురాతన సమాధుల వల్ల జిల్లా ప్రాచీనత తెలుస్తోంది. అమరావతి ప్రాంతంలో లభించిన వెండి, ఇతర లోహాలు, నాణాల వల్ల కూడా జిల్లా ప్రాచీన చరిత్ర తెలుస్తోంది. అమరావతి, నాగార్జునకొండ, భట్టిప్రోలులో లభించిన బౌద్ధ స్థూపాలు అశోకుని కాలం నాటివి లేదా ముందు నాటివని చరిత్రకారులు భావిస్తున్నారు.

జిల్లాకు ఉత్తర దిశన నల్గొండ, కృష్ణా జిల్లాలు, దక్షిణ దిశలో ప్రకాశం జిల్లాకి పశ్చిమ దిశలో ప్రకాశం, మహబూబ్‌నగర్ జిల్లాలు, తూర్పు దిశన బంగాళాఖాతం, కృష్ణా జిల్లాలు ఉన్నాయి. జిల్లాలో నల్లమల, వెంకటాయపాలెం, కొండవీడు పర్వతశ్రేణులు ముఖ్యమైనవి. వెంకటాయ పాలెం పర్వత శ్రేణులు వజ్రాలకు, నర్సారావు పేటలోని కొండవీడు పర్వతశ్రేణులు గ్రాఫైట్ రాళ్ళకు ప్రసిద్ధి.

జిల్లాలో 3.86 లక్షల హెక్టార్లలో అడవులు విస్తరించి ఉన్నాయి. జిల్లాలోని అడవులను చిట్టడవులు, వంట చెరకు లభించే అడవులు, కలప ఎదగని అడవులుగా విభజించవచ్చు. జిల్లాలో లభించే ఖనిజ వనరులలో సున్నపురాయి, వజ్రాలు, రాగి, ఇనుప ఖనిజాలు ముఖ్యమైనవి. పూర్వకాలములో సత్తెనపల్లి ప్రాంతంలోని కొల్లూరు గ్రామ పరిధిలో వజ్రాలు దొరికినట్లు తెలుస్తోంది.

ప్రపంచ ప్రసిద్ధి చెందిన కోహినూరు వజ్రం ఈ ప్రాంతంలోనే లభించినట్లు తెలుస్తోంది. ఈ ప్రాంతంలో లభించే ఖనిజ వనరులలో సున్నపురాయి సిమెంట్ తయారి పరిశ్రమలో ఉపయోగపడుతుంది.

జిల్లాలో ప్రవహించే నదులు కృష్ణానది ముఖ్యమైనది. కృష్ణానది నైరుతి దిక్కు నుండి పల్నాడు ప్రాంతంలో జిల్లాలో ప్రవేశిస్తుంది. జిల్లాలో నీటిపారుదల సౌకర్యం ఉన్న ప్రాంతాలలో వరి, వేరుశెనగ, ప్రత్తి పంటలను ప్రధానంగా పండిస్తారు. పొగాకు, మిరప పంటలను వర్షాధార భూముల్లో పండిస్తారు. తీర ప్రాంతం ఉన్న భూములలో కూరగాయలు, జీడిమామిడి తోటలు వున్నాయి.

కృష్ణా నదిపై నాగార్జున సాగర్ వద్ద , విజయవాడ వద్ద నిర్మించిన ప్రకాశం బ్యారేజిల ద్వారా జిల్లాలో నీటిపారుదల వసతి కలిగి వుంది. ప్రకాశం బ్యారేజి ద్వారా జిల్లాలో సుమారు 10 లక్షల ఎకరాల భూములకు సాగునీరు అందుతోంది.

జిల్లాలో చారిత్రకంగా ప్రసిద్ధి చెందిన ప్రాంతాలతో పాటు పుణ్యక్షేత్రాలు కూడా పర్యాటక ప్రదేశాలుగా ప్రసిద్ధి చెందాయి. ప్రపంచ ప్రఖ్యాతి బౌద్ధ స్థూపం జిల్లాలోని అమరావతిలో వుంది. ప్రాచీన పుణ్యక్షేత్రమైన అమరారామం కూడా అమరావతిలో వుంది. గుంటూరు - విజయవాడ జాతీయ రహదారి మీద మంగళగిరి వద్ద లక్ష్మీ నరసింహస్వామి ఆలయం ఉంది. ఈ దేవాలయం పానకాల స్వామిగా ప్రసిద్ధి చెందింది. గుంటూరు, నల్గొండ సరిహద్దుల్లో ఉన్న బహుళార్ధక సాధక ప్రాజెక్టు నాగార్జున సాగర్ డ్యామ్ కూడా పర్యాటకులను విశేషంగా ఆకర్షిస్తోంది. ఈ విధంగా జిల్లాలోని చారిత్రక స్థలాలు, పుణ్య క్షేత్రాలు, పర్యాటక ప్రదేశాలుగా ప్రఖ్యాతి వహించాయి.

జిల్లాలో లభించే సున్నపురాయి ఆధారంగా వివిధ ప్రాంతాలలో సిమెంట్ పరిశ్రమ విస్తరించింది. మాచర్ల, దుర్గాపురం, నరసింహాపురంలలో సిమెంట్ పరిశ్రమలు నెలకొన్నాయి. జిల్లాలో మంగళగిరి ప్రాంతం చేనేత చీరలకు ప్రసిద్ధి.

**(7) కృష్ణా :**

| | | |
|---|---|---|
| విస్తీర్ణము | : | 9,727 చదరపు కి.మీ. |
| జనాభా | : | 36,951,712 |
| జనాభా నిష్పత్తి | : | 1000 : 972 |
| అక్షరాస్యత | : | 46.16 శాతము |
| జిల్లా కేంద్రము | : | మచిలీపట్నం |
| రెవిన్యూ డివిజన్లు | : | 4 |
| మండలాల సంఖ్య | : | 48 |
| అసెంబ్లీ నియోజక వర్గాలు | : | 17 |
| లోకసభ స్థానాలు | : | 2 |

జిల్లా చరిత్ర మౌర్యచక్రవర్తుల కాలం నుండి తెలుస్తోంది. అశోకుని మరణానంతరం శాతవాహనాంధ్రులు కృష్ణానదీ తీరంలోని శ్రీకాకుళాన్ని ప్రథమ రాజధానిగా చేసుకొని పాలించారు. విజయవాడకు 35 కి.మీ. సమీపంలో ఉన్న నాటి రాజధాని శ్రీకాకుళం ప్రస్తుతం ఒక కుగ్రామంగా మిగిలిపోయింది. ఈ గ్రామంలో ఆంధ్ర మహా విష్ణు దేవాలయం ఉంది. శాతవాహన రాజులు సుమారు 400 ఏళ్ళు పరిపాలించారు.

జిల్లాకు తూర్పున బంగాళాఖాతం, పశ్చిమ గోదావరి జిల్లా, దక్షిణాన బంగాళాఖాతం, పశ్చిమాన గుంటూరు, నల్గొండ జిల్లాలు, ఉత్తరాన ఖమ్మం జిల్లాలు ఉన్నాయి.

జిల్లాలో లభించే ఖనిజ వనరులలో వజ్రాలు, సున్నపురాయి, చమురు సహజవాయు ఖనిజ నిల్వలు ముఖ్యమైనవి. ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన కోహినూరు, హోప్ వజ్రాలు కృష్ణలోయలోనే దొరికాయి. జిల్లాలోని పరిటాల ప్రాంతం కూడా వజ్రాలకు ప్రసిద్ధి.

జిల్లాలో ప్రవహించే నదులలో కృష్ణానది ముఖ్యమైనది. ఈ నది కర్నూలు, గుంటూరు జిల్లాల గుండా వాయువ్య దిక్కుగా కృష్ణా జిల్లాను తాకుతుంది. ఈ నది జిల్లాలో 100 మైళ్ళు ప్రవహించి హంసల దీవి వద్ద బంగాళాఖాతంలో కలుస్తుంది.

జిల్లాలో 5వ నంబరు జాతీయ రహదారి మద్రాసు-కలకత్తా ప్రయాణిస్తుంది. అదే విధముగా 9వ నంబరు జాతీయ రహదారి బొంబాయి-విజయవాడ రహదారి 138 కి.మీ. ప్రయాణం చేస్తుంది. విజయవాడ రైల్వే కేంద్రం జంక్షన్‌గా పనిచేస్తుంది.

ఆసియా ఖండములోనే అతి పెద్దదైన జవహర్‌లాల్ నెహ్రూ బస్‌స్టేషన్ విజయవాడలో కలదు. విజయవాడ సమీపములోని గన్నవరం వద్ద విమానాశ్రయాన్ని అభివృద్ధి చేశారు. దీనిని 1940వ సంవత్సరములో అప్పటి మిలటరీ అవసరాల కోసం నిర్మించారు.

జిల్లాలో ప్రసిద్ధ కట్టడాలతో పాటు కొల్లేరు సరస్సు, ప్రకాశం బ్యారేజ్‌లు పర్యాటకులను విశేషంగా ఆకర్షిస్తున్నాయి. విజయవాడలో పురాతన జుమ్మా మసీదు కూడా వుంది. విజయవాడలోని గుణదల క్రైస్తవ మేరీమాత ఆలయం ఉంది. జిల్లాలోని కొండపల్లి వద్ద కొండపల్లి ఖిల్లా ఉంది.

జిల్లాలో వ్యవసాయధార పరిశ్రమలు వేలాది మందికి జీవనోపాధిని కల్పిస్తున్నాయి. ఉయ్యూరు, హనుమాన్ జంక్షన్‌లలో షుగర్ ఫ్యాక్టరీలు ఉన్నాయి. జిల్లాలో వరి పంట ప్రధానం కావడంతో రైసు మిల్లులు కూడా అధికంగానే ఉన్నాయి. విజయవాడ సమీపంలోని ఇబ్రహీంపట్నంలో విజయవాడ థర్మల్ విద్యుత్ కేంద్రం ఉంది.

**(8)** ప్రకాశం :

| | | |
|---|---|---|
| విస్తీర్ణము | : | 17,626 చదరపు కి.మీ. |
| జనాభా | : | 27,53,525 |
| జనాభా నిష్పత్తి | : | 1000 : 974 |

| | | |
|---|---|---|
| అక్షరాస్యత | : | 35.09 శాతము |
| జిల్లా కేంద్రము | : | ఒంగోలు |
| రెవిన్యూ డివిజన్లు | : | 3 |
| మండలాల సంఖ్య | : | 56 |
| అసెంబ్లీ నియోజక వర్గాలు | : | 13 |
| లోకసభ స్థానాలు | : | 2 |

ఆంధ్ర శాతవాహనుల అనంతరం గుంటూరు, కర్నూలు, నెల్లూరు జిల్లాలో కొన్ని ప్రాంతాలను ఇక్ష్వాకులు పరిపాలించారు. ప్రకాశం జిల్లాను నెల్లూరు, కర్నూలు, గుంటూరు జిల్లాలలోని ప్రాంతాలతో కలిపి ఏర్పాటు చేశారు.

జిల్లాకు ఉత్తరాన గుంటూరు జిల్లా, దక్షిణాన కడప, నెల్లూరు జిల్లాలు, తూర్పున బంగాళాఖాతం, పశ్చిమాన కర్నూలు జిల్లాలు ఉన్నాయి. జిల్లాలో 4.45 లక్షల హెక్టార్లలో అటవీ విస్తీర్ణం ఉంది. జిల్లా వైశాల్యం.లో అటవీ భూములు 26 శాతము ఆక్రమించుకున్నాయి.

జిల్లాలో లభించే ఖనిజ వనరులలో పలక రాళ్ళు ముఖ్యమైనవి. ఈ ఖనిజం జిల్లాలోని మార్కాపురం నుండి మళ్ళ పేట వరకు విస్తరించి ఉంది. జిల్లాలోని చీమకుర్తి ప్రాంతంలో అత్యంత మేలైన గ్రాఫైట్ ఖనిజ నిల్వలను గుర్తించారు.

జిల్లాలో పండించే పంటలలో వరి, పొగాడు, ప్రత్తి, పంటలు ముఖ్యమైనవి. అదే విధంగా జొన్నలు, రాగులు, మిర్చి, వేరుశెనగ, ఆముదం, కందులు, ఉలవలు తదితర పంటలు పండుతాయి.

జిల్లాలో మద్రాసు, కలకత్తా వెళ్ళే 5వ నంబరు జాతీయ రహదారి 50 కి.మీ. దూరం ప్రయాణిస్తుంది.

జిల్లాలోని ఒంగోలు ప్రాంతం గిత్తలకు ప్రసిద్ధి. ఈ ప్రాంతపు గిత్తలు అంతర్జాతీయంగా కూడా ప్రసిద్ధి చెందాయి. ఈ ప్రాంత గిత్తలను సంతానోత్పత్తి కోసం లాటిన్ అమెరికా దేశాలకు ఎగుమతి చేస్తున్నారు. జిల్లాలోని చీరాల ప్రాంతంలో సముద్ర తీరం కూడా వుంది.

**(9)** నెల్లూరు.

| | | |
|---|---|---|
| విస్తీర్ణము | : | 13,076 చదరపు కి.మీ. |
| జనాభా | : | 23,89,765 |
| జనాభా నిష్పత్తి | : | 1000 : 980 |
| అక్షరాస్యత | : | 41.25 శాతము |
| జిల్లా కేంద్రము | : | నెల్లూరు |
| రెవిన్యూ డివిజన్లు | : | 3 |
| మండలాల సంఖ్య | : | 46 |
| అసెంబ్లీ నియోజక వర్గాలు | : | 11 |
| లోకసభ స్థానాలు | : | 1 |

జిల్లా చరిత్ర శాతవాహన కాలం నుండి తెలుస్తోంది. జిల్లాను మొదట విక్రమ సింహపురంగా వ్యవహరించినట్లు తెలుస్తుంది. వరి ధాన్యం ఎక్కువగా పండే ప్రాంతమవడం వల్ల జిల్లాకు నెల్లూరు అని పేరు వచ్చినట్లు తెలుస్తోంది. తమిళంలో నెల్లూరు అనగా ధాన్యమని, వరి అని అర్థం.

జిల్లాకు ఉత్తరాన ప్రకాశం జిల్లా, దక్షిణాన చిత్తూరు జిల్లా, తమిళనాడు రాష్ట్రం, పశ్చిమాన కడప జిల్లా, తూర్పున బంగాళాఖాతం సరిహద్దులుగా ఉన్నాయి.

జిల్లాలో 2.45 లక్షల హెక్టార్లలో అటవీ భూములు ఉన్నాయి. జిల్లాలో విస్తీర్ణము 16.15 శాతము అటవీ భూములు ఆక్రమిస్తున్నాయి. జిల్లాలోని మైకా వనరులు ఎక్కువగా ఉన్నాయి. జిల్లాలో గూడూరు ప్రాంతంలోని రాపూరు, పొదలకూరు ప్రాంతాలలో విస్తరించి ఉన్నాయి.

జిల్లాలో ప్రవహించే నదుల్లో పెన్నానది, స్వర్ణముఖి నదులు ముఖ్యమైనవి. జిల్లాలో పెన్నానది వలిగొండల్లో సోమశిల వద్ద ప్రవేశిస్తుంది. ఈ నది జిల్లాలో 112 కి.మీ. ప్రయాణించి బంగాళాఖాతంలో కలుస్తుంది.

జిల్లాలో వరి, పొగాకు, సజ్జలు, వేరుశెనగ తదితర పంటలు పండిస్తారు. జిల్లాలో పండించే నిమ్మకాయలు, బత్తాయి, దానిమ్మ తదితర పండ్లను ఇతర ప్రాంతాలకు ఎగుమతి చేస్తారు.

జిల్లాలో కలకత్తా నుండి మద్రాసు వెళ్ళే 5వ నంబరు జాతీయ రహదారి ఉంది. ఈ జాతీయ రహదారి జిల్లాలో 200 కి.మీ. దూరం ప్రయాణిస్తుంది.

జిల్లాలోని పులికాట్ సరస్సుతో పాటు శ్రీహరికోట ప్రయోగ కేంద్రం పర్యాటకులను విశేషంగా ఆకర్షిస్తున్నాయి. అదే విధంగా ఇటీవల పూర్తయిన సోమశిల ప్రాజెక్టు డ్యామ్ కూడా పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చెందుతోంది. జిల్లాలోని సూళ్ళూరుపేటకు సమీపంలోనే బంగాళాఖాతం దీవుల్లో శ్రీహరికోట వుంది. ఇక్కడ కేంద్ర ప్రభుత్వం భారత అంతరిక్ష కేంద్రం సహాయంతో రాకెట్ ప్రయోగ కేంద్రాన్ని ఏర్పాటు చేసింది. ఈ కేంద్రం నుండి రాకెట్‌లను ప్రయోగించడంతో పాటు పృథ్వీ వంటి మధ్యంతర క్షిపణులను కూడా ప్రయోగించి పరీక్షిస్తున్నారు.

జిల్లాలో తీరప్రాంతం ఉండటం వల్ల మత్స్య పరిశ్రమ వేలాదిమందికి ఉపాధి కల్పిస్తోంది. అదే విధంగా విదేశాలకు ఎగుమతి అవకాశాలు ఉన్న రొయ్యల పెంపకాన్ని స్థానికులు చేపడుతున్నారు.

**(10) అనంతపురం :**

| | | |
|---|---|---|
| విస్తీర్ణము | : | 19,130 చదరపు కి.మీ. |
| జనాభా | : | 31,79,459 |
| జనాభా నిష్పత్తి | : | 1000 : 952 |
| అక్షరాస్యత | : | 35.65 శాతము |
| జిల్లా కేంద్రము | : | అనంతపురం |
| రెవిన్యూ డివిజన్లు | : | 3 |
| మండలాల సంఖ్య | : | 63 |
| అసెంబ్లీ నియోజక వర్గాలు | : | 14 |
| లోకసభ స్థానాలు | : | 2 |
| వర్షపాతం | : | 381 మి.మీ. సుమారు |

జిల్లాలో వజ్రకరూరు వజ్రాలకు ప్రసిద్ధి. అదే విధంగా లేపాక్షి, పెనుగొండలు చారిత్రక ప్రదేశాలకు ప్రఖ్యాతి వహించాయి.

జిల్లాకు ఉత్తరంగా కర్నూలు జిల్లా, దక్షిణ, పశ్చిమ దిశలలో కర్నాటక రాష్ట్రం తూర్పున కడప జిల్లాలు సరిహద్దుగా వున్నాయి.

జిల్లాలో లభించే ఖనిజాలలో బాక్సైట్, సున్నపురాయి, ముడి ఇనుము, స్టాటైట్ అనేవి ముఖ్యమైనవి. స్వాతంత్ర్యానంతరం 1984లో అప్పమానం గ్రామం వద్ద బంగారు గనిని ప్రారంభించారు. ఈ గనిని భారత్ గోల్డ్‌మైన్స్ సంస్థ నిర్వహిస్తోంది.

జిల్లాలో ప్రవహించే నదులలో పెన్నానది ముఖ్యమైనది. చిత్రావతి నది ఈ జిల్లాలో రెండో పెద్ద నది. జిల్లాలో ప్రధానంగా వరి పంట పండిస్తారు.

ఆసియా ఖండంలోనే అతి పెద్దదైన మర్రి చెట్టు అనంతపూర్ జిల్లాలోనే వుంది. ఈ మర్రి వృక్షం సుమారు 6,7 ఎకరాల స్థలంలో విస్తరించి వుంది. ఇది కదిరి సమీపంలోనే గూటి బయలు గ్రామంలో ఉంది. పర్యాటకులను విశేషంగా ఆకర్షిస్తోంది. పుట్టపర్తిలో సత్యసాయిబాబా సేవాశ్రమం కూడా భక్తులను విశేషంగా ఆకర్షిస్తోంది.

జిల్లాలో నాగపూర్-బెంగుళూరు జాతీయ రహదారి నెం. 7 106 కి.మీ. పొడవు ప్రయాణిస్తుంది.

**(11) చిత్తూరు :**

| | | |
|---|---|---|
| విస్తీర్ణము | : | 15,152 చదరపు కి.మీ. |
| జనాభా | : | 32,56,247 |
| జనాభా నిష్పత్తి | : | 1000 : 954 |
| అక్షరాస్యత | : | 43.03 శాతము |
| జిల్లా కేంద్రము | : | చిత్తూరు |
| రెవిన్యూ డివిజన్లు | : | 3 |
| మండలాల సంఖ్య | : | 65 |
| అసెంబ్లీ నియోజక వర్గాలు | : | 15 |
| లోకసభ స్థానాలు | : | 2 |

జిల్లాలో నవీన శిలాయుగం నుండి మానవులు నివసించినట్లు తెలుస్తోంది. చిత్తూరు జిల్లా ఆంగ్లేయుల వశము కాక ముందు పాలెగార్లను నియమించినట్లు తెలుస్తుంది. అయితే ఆంగ్లేయుల పాలనను పాలెగార్లు వ్యతిరేకించారు. ఆంగ్లేయులు తమ పోలీసు బలగం చేత

పాలెగార్ల తిరుగుబాటును అణిచివేశారు. అనంతరం జిల్లాలో పాలెగార్ల వ్యవస్థ అంతరించి జమీందార్ల వ్యవస్థ అమలులోకి వచ్చింది.

జిల్లాకు తూర్పున నెల్లూరు జిల్లా, చెంగల్పాట్టు జిల్లా (తమిళనాడు) పశ్చిమాన కర్నాటకలోని కోలార్ జిల్లా ఉత్తరాన కడప జిల్లా, దక్షిణాన నార్త్ ఆర్కాట్ ధర్మపురి (తమిళనాడు) జిల్లాలు సరిహద్దులుగా ఉన్నాయి.

జిల్లాలో **4.55** లక్షల హెక్టార్లలో అటవీ భూములు విస్తరించి వున్నాయి. జిల్లా మొత్తం విస్తీర్ణంలో **30** శాతము భూముల్లో అడవులు ఉన్నాయి. జిల్లా అడవులలో ఎర్రచందనం విశేషంగా లభిస్తుంది. అదే విధంగా గంధం చెక్క కూడా లభిస్తుంది.

జిల్లాలో బంగారం, ఇనుము, స్టియటైట్ ఖనిజాలు లభిస్తున్నాయి. చిత్తూరు సరిహద్దులలో చికరిగుంట, నందిమడుగులలోను, వల్లనకొండ ప్రాంతంలోను బంగారు గనులు కనుగొన్నారు.

జిల్లాలో ప్రవహించే నదులలో పాపఘ్ని, పించ, కౌండిన్య, అరణి, స్వర్ణముఖి నదులు ముఖ్యమైనవి. జిల్లాలో వరి, రాగులు, సజ్జ, జొన్న, ఉలవ తదితర పంటలు పండిస్తారు.

జిల్లాలో మద్రాసు-బెంగుళూరు వెళ్ళే **4**వ నెంబరు జాతీయ రహదారి **83** కి.మీ. దూరం ప్రయాణిస్తోంది. జిల్లాలో ఐదు మార్గాల్లో రైల్వే లైన్లు ఉన్నాయి.

జిల్లాలోని చారిత్రక కట్టడాలతో పాటు పుణ్యక్షేత్రాలు పర్యాటకులను విశేషంగా ఆకర్షిస్తున్నాయి. జిల్లాలోని చంద్రగిరి పట్టణంలో పురాతనమైన కోట, రాజప్రసాదం ఉంది.

జిల్లాలోని మదనపల్లికి **16** కి.మీ. దూరంలో హార్స్‌లీహిల్స్ ఉన్నాయి. ఈ హార్స్‌లీ వేసవి విడిది కేంద్రంగా ప్రసిద్ధి చెందింది. ఈ హార్స్‌లీహిల్స్ రిషి కొండగా వ్యవహరిస్తారు. ఈ కొండ **1,266** మీటర్ల ఎత్తు ఉంటుంది.

(12) కడప :

| | | |
|---|---|---|
| విస్తీర్ణము | : | 15,359 చదరపు కి.మీ. |
| జనాభా | : | 22,64,501 |
| జనాభా నిష్పత్తి | : | 1000 : 961 |
| అక్షరాస్యత | : | 41.65 శాతము |
| జిల్లా కేంద్రము | : | కడప |
| రెవిన్యూ డివిజన్లు | : | 3 |
| మండలాల సంఖ్య | : | 50 |
| అసెంబ్లీ నియోజక వర్గాలు | : | 11 |
| లోకసభ స్థానాలు | : | 2 |

శాతవాహన రాజులు జిల్లాను పాలించినట్లు మేకాదోని శాసనము, జమ్ముఁలమడగు ప్రాంతంలోని పెద ముడియంలో లభించిన నాణాల వల్ల తెలుస్తోంది.

జిల్లాకు ఉత్తరంగా కర్నూలు జిల్లా దక్షిణంగా చిత్తూరు జిల్లా, పశ్చిమాన అనంతపురం జిల్లా తూర్పున నెల్లూరు జిల్లాలు సరిహద్దుగా ఉన్నాయి. కడప జిల్లా పాల కొండలు, వెలి కొండల మధ్యన ఉన్నది.

జిల్లాలో 5.05 లక్షల హెక్టార్లలో అడవులు విస్తరించివున్నాయి. జిల్లా వైశాల్యంలో 32.37 శాతాన్ని అడవులు ఆక్రమిస్తున్నాయి. ఈ అడవుల వల్ల ఈశాన్య ప్రాంతంలో వర్షాలు ఎక్కువగా పడతాయి. భారత దేశంలో ఎర్రచందనం ఈ అడవులలోనే విస్తారంగా దొరుకుతుంది. జిల్లాలో లభించే ఎర్రచందనాలు విదేశాలకు ఎగుమతి చేసి, విదేశీ మారకద్రవ్యం పొందుతున్నారు.

రాష్ట్రంలో ఖనిజ సంపదకు కడప జిల్లా కాణాచిగా చెప్పవచ్చు. జిల్లాలో బైరెటు, సున్నపురాయి,. ఆస్‌బెస్టాస్, ముగ్గురాయి, సీసం తదితర ఖనిజాలు విస్తారంగా లభిస్తున్నాయి. జిల్లాలో మంగంపేటలో ప్రపంచ ప్రసిద్ధి చెందిన బైరైటు గని వుంది.

కడప జిల్లాలోని నదులన్నింటిలో పెన్నేరు ముఖ్యమైనది. జిల్లాలో వరి, జొన్న, చెరకు, వేరుశెనగ తదితర పంటలు ప్రధానంగా పండుతాయి. జిల్లాలోని ముద్దనూరులో రాయలసీమ థర్మల్ విద్యుత్ కేంద్రం నిర్మాణంలో వుంది.

జిల్లాలో మద్రాసు, బొంబాయి రైలు మార్గం వుంది.

జిల్లాలో తాళ్ళపాక, బంటిమిట్ట ప్రాంతాలు పర్యాటక ప్రదేశాలుగా ప్రసిద్ధి చెందాయి. అదే విధంగా గండికోట, సరభి గ్రామం, బ్రహ్మంగారి మఠం చారిత్రక ప్రదేశాలుగా గుర్తింపు పొందాయి.

**(13) కర్నూలు :**

| | | |
|---|---|---|
| విస్తీర్ణము | : | 17,658 చదరపు కి.మీ. |
| జనాభా | : | 29,67,837 |
| జనాభా నిష్పత్తి | : | 1000 : 951 |
| అక్షరాస్యత | : | 33.771 శాతము |
| జిల్లా కేంద్రము | : | కర్నూలు |
| రెవిన్యూ డివిజన్లు | : | 3 |
| మండలాల సంఖ్య | : | 53 |
| అసెంబ్లీ నియోజక వర్గాలు | : | 13 |
| లోకసభ స్థానాలు | : | 2 |

పూర్వం కర్నూలు జిల్లాను కందెనవోలుగా వ్యవహరించే వారు. కాలక్రమేణా కర్నూలుగా మారిపోయింది. మహబూబ్‌నగర్ జిల్లాలోని ఆలంపూర్ దేవాలయ నిర్మాణానికి రాళ్ళు తోలే బండ్ల జిల్లాలో లభించే గానుగ నూనె వేయించుకునేవని తెలుస్తోంది. బండ్లకు కందెన వేసుకోవడంతో కందెనవోలు అన్న పేరు ఏర్పడింది. కాలక్రమంలో ఇది కందనూలై ఆ తర్వాత కర్నూలుగా పిలుస్తున్నారు.

జిల్లాకు ఉత్తరాన మహబూబ్‌నగర్ జిల్లా దక్షిణాన అనంతపురం, కడప జిల్లాలు, పశ్చిమాన కర్నాటక రాష్ట్రం, తూర్పున ప్రకాశం జిల్లాలు సరిహద్దులుగా ఉన్నాయి. జిల్లాలో 3.45 లక్షల హెక్టార్లలో అటవీ ప్రాంతం ఉంది. జిల్లాలో 19.2 శాతం భూముల్లో అడవులు ఉన్నాయి. జిల్లాలోని నల్లమల అడవుల్లో టేకు, మద్ది, వేగి చెట్లు పెరుగుతాయి. రాయలసీమ ప్రాంతంలో పెద్దదైన రాయలసీమ పేపర్ మిల్స్ కర్నూలు జిల్లాలో వుంది.

జిల్లాలో లభించే ఖనిజ వనరులలో ముడి ఇనుము (హిమటైట్), సున్నపురాయి, బంకమన్ను ముఖ్యమైనవి.

జిల్లాలో తుంగభద్రా, హంద్రీ, కృష్ణా నది, కుందేరు నదులు ముఖ్యమైనవి. జిల్లాలో పండే పంటలలో వరి, జొన్న, సజ్జ, కొర్ర పంటలు ముఖ్యమైనవి. ప్రత్తి, వేరుశెనగ, పొగాకు వంటి వాణిజ్య పంటలు కూడా పండిస్తారు.

జిల్లాలో నాగపూర్ - బెంగుళూరు 7వ నంబరు జాతీయ రహదారి 93 కి.మీ. దూరం ప్రయాణిస్తుంది.

జిల్లాలో ప్రసిద్ధి పుణ్యక్షేత్రమైన మంత్రాలయం తుంగభద్రా నది ఒడ్డున వుంది. దక్షిణ భారత పుణ్య క్షేత్రాలలో ఒకటైన శ్రీశైలం కూడా కర్నూలు జిల్లాలో వుంది. జిల్లాలోని నల్లమల పర్వత శ్రేణుల్లో ఈ పుణ్యక్షేత్రం వుంది. ఈ అడవుల వల్ల ఈ ప్రాంతం ఎంతో రమణీయంగా ఉండి పర్యాటకులను ఆకట్టుకుంటోంది. ఈ పుణ్యక్షేత్రం కృష్ణానది ఒడ్డున వుంది.

**(14) రంగారెడ్డి :**

| | | |
|---|---|---|
| విస్తీర్ణము | : | 7,493 చదరపు కి.మీ. |
| జనాభా | : | 25,37,127 |
| జనాభా నిష్పత్తి | : | 1000 : 924 |
| అక్షరాస్యత | : | 41.82 శాతము |
| జిల్లా కేంద్రము | : | వికారాబాద్ |
| రెవిన్యూ డివిజన్లు | : | 3 |
| మండలాల సంఖ్య | : | 33 |
| అసెంబ్లీ నియోజక వర్గాలు | : | 6 |

**(15) హైదరాబాద్ :**

| | | |
|---|---|---|
| విస్తీర్ణము | : | 217 చదరపు కి.మీ. |
| జనాభా | : | 30,91,726 |
| జనాభా నిష్పత్తి | : | 1000 : 926 |
| అక్షరాస్యత | : | 56.75 శాతము |
| జిల్లా కేంద్రము | : | హైదరాబాద్ |
| అసెంబ్లీ నియోజక వర్గాలు | : | 14 |
| లోకసభ స్థానాలు | : | 2 |

హైదరాబాద్ జిల్లా చరిత్ర రంగారెడ్డి చరిత్రగా కూడా చెప్పవచ్చు. హైదరాబాద్ చుట్టూ వున్న ప్రాంతాలను వేరు చేసి రంగారెడ్డి జిల్లాను ఏర్పాటు చేశారు. రాష్ట్రంలో హైదరాబాద్ జిల్లా 217 చ.కి.మీ విస్తీర్ణంలో విస్తరించి వుంది. హైదరాబాద్ జిల్లా రాష్ట్రంలో అతి తక్కువ వైశాల్యం కలిగి ఉంది. తెలంగాణా జిల్లాల మాదిరిగానే హైదరాబాద్ ప్రాంతం 14వ శతాబ్దం వరకు

శాతవాహనులు, చాళుక్యులు, కాకతీయుల ఏలుబడిలో ఉంది. కాకతీయ రాజులపై ఉత్తరాపథం నుండి మహ్మదీయ రాజులు దాడి చేసి రాజ్యాన్ని హస్తగతం చేసుకున్నారు. హైదరాబాద్‌ను ప్రాచీన కాలంలో భాగ్యనగర్‌గా వ్యవహరించేవారు. కులీకుతుబ్‌షా - భానుమతిల ప్రణయ చిహ్నంగా హైదరాబాద్ నగరం నిర్మితమైంది. తానీషా కాలంలో 1687లో ఔరంగజేబు దండయాత్రలో హైదరాబాద్ ప్రాంతం మొగలాయి రాజుల వశమైంది. అనంతరం అసఫంజాహీ వంశస్థులు హైదరాబాద్ ప్రాంతాన్ని పాలించారు. 1724లో హైదరాబాద్ రాజధానిగా అసఫం జహి వంశపాలన ప్రారంభమైంది. 1748లో మొదటి అసఫ్ జా మరణించిన అనంతరం హైదరాబాద్ రాజ్యపాలనలో ఆంగ్లేయులు, ఫ్రెంచి వారు జోక్యం చేసుకున్నారు. ఫ్రెంచ్ వారి సహాయముతో అసఫ్ జా మనమడు రాజయ్యాడు. అనంతరం క్లైవ్ సహాయంతో నిజాం అలీఖాన్ 1767లో రాజ్యాధికారాన్ని చేపట్టాడు. అనంతరం 1803లో సికిందర్ జా రాజయ్యాడు. అతని పేరు మీదనే సికింద్రాబాద్ నిర్మించబడింది. 1827లో సాలార్‌జంగ్ ప్రధాని అయ్యాడు. ఈతని కాలంలో పలు సంస్కరణలు అమలు చేశారు. హాలీక్యా నాణేలను ప్రవేశపెట్టారు. ఆరన నిజాం కాలంలో హైకోర్టు ఏర్పాటు అయ్యింది. 1911లో నిజాం మీర్ ఉస్మాన్ అలీఖాన్ 7వ నిజామ్ రాజయ్యాడు. ఇతని పేరు మీదనే సికింద్రాబాద్ నిర్మించబడింది. 1827లో సాలార్‌జంగ్ ప్రధాని అయ్యాడు. ఈతని కాలంలో పలు సంస్కరణలు అమలు చేశారు. హాలీక్కా నాణేలను ప్రవేశపెట్టారు. ఆరవ నిజాం కాలంలో హైకోర్టు ఏర్పాటు అయింది. 1911లో నిజాం మీర్ ఉస్మాన్ ఆలీఖాన్ 7వ నిజామ్‌గా రాజయ్యాడు. అనంతరం 1947లో దేశం ఈ నగరాన్ని భారత్‌లో విలీనం చేయలేదు. అప్పటి భారత ప్రభుత్వం 1948లో పోలీస్ చర్య జరిపి హైదరాబాద్ నగరాన్ని భారత్‌లో విలీనం చేశారు. ఈ విలీనం సర్దార్ వల్లభాయ్ పటేల్ కృషి వల్లే జరిగింది. హైదరాబాద్‌తో పాటు సుమారు 500 సంస్థానాలు భారత్‌లో విలీనమయ్యాయి. అనంతరం 1948 నుండి కొంత కాలం నిజాం నే హైదరాబాద్ ప్రముఖ్‌గా వ్యవహరించారు. అనంతరం హైదరాబాద్ ప్రథమ ముఖ్యమంత్రిగా బూర్గుల రామకృష్ణారావు పని చేశారు.

### రంగారెడ్డి జిల్లా సరిహద్దు - అటవీ విస్తీర్ణం :-

రంగారెడ్డి జిల్లాకు ఉత్తరాన మెదక్ జిల్లా దక్షిణాన మహబూబ్‌నగర్, తూర్పున నల్గొండ జిల్లాలు, పశ్చిమాన కర్నాటక రాష్ట్రం సరిహద్దులుగా ఉన్నాయి.

రంగారెడ్డి జిల్లాలో క్వార్ట్జ్, ఫెల్‌స్పార్, సున్నపురాయి, తదితర ఖనిజాలు దొరుకుతాయి. అయితే హైదరాబాద్ జిల్లాలో చెప్పుకోదగ్గ ఖనిజ సంపద లేదు. గాజు పరిశ్రమకు ఉపయోగించే క్వార్ట్జ్, గ్రానైట్ రాయి లభిస్తాయి.

రంగారెడ్డి జిల్లా అనంతగిరి శివారెడ్డి పేటలో పుట్టిన మూసీనదీ హైదరాబాద్‌లో ప్రవేశిస్తుంది.

రంగారెడ్డి జిల్లాలో సాగుకు అనువైన నేలలో 82 శాతము విస్తీర్ణంలో ఆహారపు పంటలు పండిస్తారు. హైదరాబాద్ జిల్లాలో 1150 హెక్టార్ల భూముల్లో పంటలు పండిస్తారు. ఈ జిల్లాల్లో ప్రధానంగా వరి, జొన్న, పంటలు, కూరగాయలు పండిస్తారు. హైదరాబాద్ పరిసర ప్రాంతాలలో ద్రాక్ష తోటలు విస్తారంగా ఉన్నాయి.

ఈ జిల్లాలో రోడ్లు, రైలు మార్గాలు అభివృద్ధి చెంది జిల్లా పారిశ్రామికీకరణకు తోడ్పడుతున్నాయి.

ఈ రెండు జిల్లాలలోని చారిత్రక ప్రదేశాలు పర్యాటకులను విశేషంగా ఆకట్టుకుంటున్నారు. రంగారెడ్డి జిల్లాలోని అనంతగిరి కొండలు ఎంతో ఆహ్లాదకరంగా ఉండి పర్యాటకులను ఆకర్షిస్తున్నాయి. నాలుగు వందల ఏళ్ల పూర్తి చేసుకున్న హైదరాబాద్ నగరంలోని చారిత్రాత్మక కట్టడాలు, భవనాలు పర్యాటక ప్రదేశాలుగా ప్రసిద్ధి చెందాయి.

ఈ జిల్లాలో భారీ, మధ్య తరహా పరిశ్రమలు కేంద్రీకృతమై రాష్ట్ర పారిశ్రామిక అభివృద్ధికి తోడ్పడుతున్నాయి. ఈ జిల్లాలోని కూకట్‌పల్లి, బాలానగర్, కాంచన్‌బాగ్, మౌలాలి తదితర ప్రాంతాల్లో పరిశ్రమలు కేంద్రీకృతమై ఉన్నాయి.

**(16)** నల్గొండ :

| | | |
|---|---|---|
| విస్తీర్ణము | : | 14,240 చదరపు కి.మీ. |
| జనాభా | : | 28,47,231 |
| జనాభా నిష్పత్తి | : | 1000 : 931 |
| అక్షరాస్యత | : | 32.07 శాతము |
| జిల్లా కేంద్రము | : | నల్గొండ |
| రెవిన్యూ డివిజన్లు | : | 3 |
| మండలాల సంఖ్య | : | 59 |
| అసెంబ్లీ నియోజక వర్గాలు | : | 12 |
| లోకసభ స్థానాలు | : | 2 |

జిల్లా చరిత్ర శాతవాహనుల కాలం నాటి నుంచి తెలుస్తోంది. జిల్లాలోని కొన్ని ప్రాంతాలు శాతవాహనుల కాలంలో ఉచ్ఛస్థితిలో ఉన్నట్లు తెలుస్తోంది. నల్గొండ జిల్లా 1905 వరకు వరంగల్, మెదక్ సుబాలలో భాగంగా ఉండేది. హైదరాబాద్, మెదక్, వరంగల్ జిల్లాలు ఏర్పాటు చేసే సందర్భములో నల్గొండ జిల్లా సరిహద్దులో మార్పులు చేశారు. 1948లో హైదరాబాద్ పోలీస్ చర్య అనంతరం నిజామ్ సంస్థానం ఇండియన్ యూనియన్‌లో విలీనమైంది. ఆ తర్వాత నల్గొండ జిల్లా ఆంధ్ర ప్రదేశ్‌లో భాగమైంది.

జిల్లాకు ఉత్తరాన మెదక్, వరంగల్ జిల్లాలు, తూర్పున ఖమ్మం, కృష్ణా జిల్లాలు దక్షిణాన మహబూబ్ నగర్ జిల్లా, పశ్చిమాన రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాలు సరిహద్దులుగా ఉన్నాయి. జిల్లాలో 83,000 హెక్టార్లలో అటవీ విస్తీర్ణం వుంది. జిల్లా వైశాల్యంలో 5.83% (శాతము) అటవీ భూములు ఉన్నాయి. అయితే జిల్లాలో ఎక్కువ భాగం రాళ్ళమయంగా ఉంటుంది.

జిల్లాలో లభించే ఖనిజాలలో సున్నపురాయి ముఖ్యమైనది. రాష్ట్రంలో సిమెంట్ ఉత్పాదనలో నల్గొండ జిల్లా ప్రథమ స్థానంలో ఉంది. జిల్లా లభించే సున్నపురాయి నిల్వలే దీనికి ప్రధాన కారణం. జిల్లా గ్రాఫైట్ నిల్వలు కూడా ఎక్కువగానే ఉన్నాయి.

జిల్లాలో ఉన్న నదులలో కృష్ణానది, మూసీ నది ముఖ్యమైనవి. జిల్లాలో వరి, జొన్నలు, సజ్జలు, వేరుశెనగ, ఆముదాలు, కందులు తదితర పంటలను పండిస్తున్నారు. జిల్లాలో ముఖ్యమైన ప్రాజెక్టులలో నాగార్జున సాగర్ ప్రాజెక్టు ముఖ్యమైంది.

జిల్లాలో బొంబాయి - విజయవాడ మధ్య ఉన్న 9వ నెంబరు జాతీయ రహదారి 153 కి.మీ. దూరం ప్రయణిస్తుంది.

జిల్లాలో ప్రాచీన కట్టడాలతో పాటు నాగార్జున సాగర్, వన్యప్రాణి సంరక్షణా కేంద్రం తదితర ప్రాంతాలు పర్యాటక ప్రాంతాలుగా ప్రసిద్ధి చెందాయి.

### (17) మహబూబ్‌నగర్:

| | | |
|---|---|---|
| విస్తీర్ణము | : | 18,432 చదరపు కి.మీ. |
| జనాభా | : | 30,74,437 |
| జనాభా నిష్పత్తి | : | 1000 : 942 |
| అక్షరాస్యత | : | 25.02 శాతము |
| జిల్లా కేంద్రము | : | మహబూబ్‌నగర్ |
| రెవిన్యూ డివిజన్లు | : | 4 |
| మండలాల సంఖ్య | : | 64 |
| అసెంబ్లీ నియోజక వర్గాలు | : | 13 |
| లోకసభ స్థానాలు | : | 2 |

జిల్లా చరిత్ర చోళుల పరిపాలన కాలంలో వెలుగులోకి వచ్చింది. అనంతరం ఈ ప్రాంతం ఓరుగల్లు రాజధానిగా ఉన్న కాకతీయ సామ్రాజ్యంలో భాగమైంది. కాకతీయ సామ్రాజ్య పతనానంతరం జిల్లా బహమనీ సుల్తానుల వశమైంది. ఈ ప్రాంతాన్ని 1870లో ఎనిమిది తాలుకాలుగా విభజిస్తూ నాగర్ కర్నూల్ పేరుతో జిల్లాను ఏర్పాటు చేశారు. పరిపాలనా నిర్వహణ కోసం 1883లో జిల్లా ప్రధాన కేంద్రాన్ని నాగర్ కర్నూల్ నుంచి మహబూబ్‌నగర్‌కు మార్చారు. ఆ తరువాత 1905లో ఆంధ్రప్రదేశ్‌లో మహబూబ్ నగర్ జిల్లా భాగమైంది.

జిల్లాకు ఉత్తరాన హైదరాబాద్ జిల్లా నల్గొండ జిల్లాలు, తూర్పున నల్గొండ, గుంటూరు జిల్లాలు. దక్షిణాన కృష్ణా, తుంగభద్ర నదులు, పశ్చిమాన కర్నాటక రాష్ట్రం సరిహద్దులుగా ఉన్నాయి. జిల్లాలో 3.03 లక్షల హెక్టార్ల అటవీ ప్రాంతం ఉంది. జిల్లా విస్తీర్ణంలో 16.40 శాతం ప్రాంతాన్ని అడవులు ఆక్రమిస్తున్నాయి. జిల్లా అడవులలో మేలు రకం కలప లభిస్తుంది.

జిల్లాలో లభించే ఖనిజ సంపదలో ఆస్‌బెస్టాస్, బంకమన్ను, ఫెల్స్‌పార్, క్వార్ట్జ్ ఖనిజాలు ముఖ్యమైనవి.

జిల్లాలో ప్రవహించే నదులలో కృష్ణానది, తుంగభద్రా నది ముఖ్యమైనవి. జిల్లాలో వరి, జొన్న, సజ్జ, రాగి, వేరుశెనగ, చెరకు తదితర పంటలు పండుతాయి.

**(1B)** కరీంనగర్ :

| | | |
|---|---|---|
| విస్తీర్ణము | : | 11,823 చదరపు కి.మీ. |
| జనాభా | : | 30,29,822 |
| జనాభా నిష్పత్తి | : | 1000 : 959 |
| అక్షరాస్యత | : | 33.16 శాతము |
| జిల్లా కేంద్రము | : | కరీంనగర్ |

| | | |
|---|---|---|
| రెవిన్యూ డివిజన్లు | : | 3 |
| అసెంబ్లీ నియోజక వర్గాలు | : | 13 |
| లోకసభ స్థానాలు | : | 2 |

జిల్లాలోని కోటలు, దేవాలయాలు లభిస్తున్న శాసనాల వల్ల ఈ ప్రాంతం కాకతీయుల పాలనలో ఉండేదని తెలుస్తోంది.

జిల్లాకు ఉత్తరాన ఆదిలాబాద్ జిల్లా, దక్షిణాన వరంగల్, మెదక్ జిల్లాలు, తూర్పున ఆదిలాబాద్, పశ్చిమాన నిజామాబాద్ జిల్లాలు వున్నాయి. జిల్లాలో 1.76 లక్షల హెక్టార్లలో అటవీ ప్రాంతం విస్తరించి వుంది. జిల్లా విస్తీర్ణములో 14.80 శాతము ఆక్రమిస్తుంది. ఈ అడవులలో మంచి కలప లభిస్తోంది.

జిల్లాలో లభించే ఖనిజ సంపదలో బొగ్గు, మాగ్నటైడ్, క్వార్ట్ జ, ఇనుము ఖనిజాలు ముఖ్యమైనవి. సిమెంట్ తయారికి కావలసిన సున్నపురాయి కూడా లభిస్తుంది. జిల్లాలో లభించే సున్నపురాయి ఆధారంగా జిల్లాలోని బసంత్ నగర్‌లో వెస్పర్స్ కేశోరామ్ సిమెంట్ కర్మాగారాన్ని నెలకొల్పారు.

జిల్లాలో ప్రవహించే నదులలో గోదావరి, మున్నేరు నదులు ముఖ్యమైనవి. జిల్లాలో పండించే పంటలలో వరి, మొక్కజొన్న, జొన్న, పెసర పంటలు ముఖ్యమైనవి. వేరుశెనగ, ప్రత్తి, మిర్చి, పసుపు వంటి వాణిజ్య పంటలు కూడా పండిస్తున్నారు.

జిల్లాలోని కాళేశ్వరం పుణ్య క్షేత్రంతో పాటు రామగుండం, గోదావరిఖని పట్టణాలు పర్యాటకులను ఆకర్షిస్తున్నాయి. జిల్లాలోని రామగుండం, గోదావరిఖనిలలో బొగ్గు క్షేత్రాలు ఉన్నాయి. రామగుండంలో ధర్మల్ విద్యుత్ కేంద్రాలు, ఎరువుల కర్మాగారం కూడా ఉన్నాయి.

**(19) నిజామాబాద్ :**

| | | |
|---|---|---|
| విస్తీర్ణము | : | 7,956 చదరపు కి.మీ. |
| జనాభా | : | 20,35,809 |
| జనాభా నిష్పత్తి | : | 1000 : 975 |
| అక్షరాస్యత | : | 29.26 శాతము |
| జిల్లా కేంద్రము | : | నిజామాబాద్ |
| రెవిన్యూ డివిజన్లు | : | 3 |
| మండలాల సంఖ్య | : | 35 |
| అసెంబ్లీ నియోజక వర్గాలు | : | 9 |
| లోకసభ స్థానాలు | : | 1 |

జిల్లాను పాలించిన రాష్టకూటులు రాజవంశం నుండి మాత్రమే జిల్లా చరిత్ర తెలుస్తోంది. 10వ శతాబ్దంలో బోధన్ రాజధానిగా ఈ ప్రాంతాన్ని రాష్ట్రకూటులు పాలించారు.

జిల్లాకు ఉత్తరాన ఆదిలాబాద్ జిల్లా. నాందేడ్ జిల్లా (మహారాష్ట్ర) తూర్పున కరీంనగర్ జిల్లా, దక్షిణాన మెదక్ జిల్లా, పశ్చిమాన నాందేడ్ జిల్లాలు సరిహద్దులుగా ఉన్నాయి. జిల్లాలో 1.68 లక్షల హెక్టార్లలో అటవీ భూములు వున్నాయి. జిల్లాలో అటవీ భూములు 20.84 శాతము విస్తీర్ణాన్ని ఆక్రమిస్తున్నాయి.

జిల్లాలో ఇనుప ఖనిజము, మాంగనీసు ఖనిజాలు లభిస్తున్నాయి.

జిల్లాలో ప్రవహించే నదులలో గోదావరి, మంజీరా నదులు ముఖ్యమైనవి. జిల్లాలో వరి, చెరకు, జొన్నలు, మొక్కజొన్నలు, వేరుశెనగ తదితర పంటలు పండుతాయి. జిల్లాలోని రేగడి

భూములో వరి, చెరకు, వేరుశెనగ, మొక్కజొన్న పంటలను పండిస్తారు.

జిల్లాలో బెంగుళూరు, నాగపూర్ వెళ్లే 7వ నెంబర్ జాతీయ రహదారి ఉంది.

జిల్లాలోని చారిత్రక ప్రాంతాలతో పాటు నిజాంసాగర్ డ్యామ్ పర్యాటకులకు విశేషంగా ఆకర్షిస్తున్నాయి.

జిల్లాలో చెప్పుకోదగ్గ భారీ పరిశ్రమలు ఏమీలేవు. బోధన్ ప్రాంతంలో ఉన్న చక్కెర కర్మాగారం వేలాది మందికి ఉపాధి కల్పిస్తోంది.

**(19) మెదక్ :**

| | | |
|---|---|---|
| విస్తీర్ణము | : | 9,699 చదరపు కి.మీ. |
| జనాభా | : | 22,61,319 |
| జనాభా నిష్పత్తి | : | 1000 : 946 |
| అక్షరాస్యత | : | 27.23 శాతము |
| జిల్లా కేంద్రము | : | సంగారెడ్డి |
| రెవిన్యూ డివిజన్లు | : | 3 |
| అసెంబ్లీ నియోజక వర్గాలు | : | 10 |
| లోకసభ స్థానాలు | : | 2 |

శాతావాహనుల కాలం నుండి మెదక్ జిల్లా చారిత్రకంగా ప్రసిద్ధి చెందినట్లు తెలుస్తోంది. జిల్లాకు ఉత్తరాన కరీంనగర్, నిజామాబాద్ జిల్లాలు, దక్షిణాన హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాలు, తూర్పున వరంగల్, నల్గొండ జిల్లాలు, పశ్చిమాన కర్నాటక రాష్ట్రం సరిహద్దులుగా ఉన్నాయి.

జిల్లాలో లభించే ఖనిజాలలో క్వార్ట్జ్,తెల్ల బంకమన్ను ముఖ్యమైనవి. ఇక్కల లభించే క్వార్ట్జ ఖనిజాన్ని గాజు పరిశ్రమలో ఉపయోగిస్తారు. జిల్లాలో 8,800 హెక్టార్ల అటవీ విస్తీర్ణం ఉంది. జిల్లాలో వైశాల్యంలో 8.96 శాతం అడవులు ఆక్రమిస్తున్నాయి. జిల్లాలో అడవులలో నాణ్యమైన టేకు లభిస్తుంది.

జిల్లాలో ప్రవహించే నదులలో మంజిరా నది ముఖ్యమైనది. జిల్లాలో వరి, జొన్న, మొక్కజొన్న, కందులు, మిరప, చెరకు, వేరుశెనగ పంటలు పండుతాయి. జిల్లాలోని రామచంద్రాపురంలో అంతర్జాతీయంగా ప్రసిద్ధి చెందిన మెట్ట పంటల పరిశోధనా కేంద్రం ఇక్రిశాట్ (ఇంటర్నేషనల్ క్రాప్ట్ రీసెర్చి ఇన్స్టిట్యూట్ ఫర్ సెమి అరిడ్ ట్రాపిక్స్) ఉంది.

జిల్లాలో పరిశ్రమలు అత్యధికంగా కేంద్రీకృతమై ఉన్నాయి. జిల్లాలో ఇంజనీరింగ్, ఎలక్ట్రానిక్స్, రసాయన పరిశ్రమలు, డ్రగ్స్ అండ్ ఫార్మాస్యూటికల్ పరిశ్రమలు తదితర ప్రయివేట్, ప్రభుత్వ రంగ పరిశ్రమలు ఉన్నాయి.

జిల్లాలో సంగూరు వద్ద మంజీరా నదిపై రిజర్వాయర్ నిర్మించారు. ఈ రిజర్వాయర్ ద్వారా హైదరాబాద్, సికింద్రాబాద్ జంటనగరాలకు నీటిని సరఫరా చేస్తున్నారు.

**(21) ఖమ్మం :**

| | | |
|---|---|---|
| విస్తీర్ణము | : | 16,029 చదరపు కి.మీ. |
| జనాభా | : | 22,15,345 |
| జనాభా నిష్పత్తి | : | 1000 : 969 |
| అక్షరాస్యత | : | 34.24 శాతము |
| జిల్లా కేంద్రము | : | ఖమ్మం |
| రెవిన్యూ డివిజన్లు | : | 3 |

అసెంబ్లీ నియోజక వర్గాలు : 9

లోకసభ స్థానాలు : 2

క్రీ.శ. 6వ శతాబ్దంలో ఈ ప్రాంతం మహా దేవ వర్మ పాలనలో ఉన్నట్లు తెలుస్తోంది. ఖమ్మం జిల్లాను క్రీ.శ. 1006లో ఓరుగల్లులో దొరికిన అపారమైన నిధి నిక్షేపాలతో నిర్మించినట్లు తెలుస్తోంది.

ఖమ్మం జిల్లాకు ఉత్తరాన మధ్యప్రదేశ్, ఒరిస్సా రాష్ట్రాలు, తూర్పున తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి జిల్లాలు, దక్షిణాన కృష్ణా జిల్లా, పశ్చిమాన నల్గొండ, వరంగల్ జిల్లాలు ఉన్నాయి. జిల్లాలో 7.55 లక్షల హెక్టార్లలో అడవులు విస్తరించి వున్నాయి. జిల్లా వైశాల్యంలో 57.75 శాతం విస్తీర్ణాన్ని అడవులు ఆక్రమించాయి. జిల్లా అడవుల్లో 40 శాతం విస్తీర్ణంలో దట్టమైన అడవులు వున్నాయి. జిల్లా లభించే అటవీ సంపదలో టేకు, నల్లమద్ది, చంద్ర, వెదురు వృక్షాలు ముఖ్యమైనవి.

జిల్లాలో అపారమైన ఖనిజ వనరులు ఉన్నాయి. జిల్లాలో లభించే ఖనిజ వనరులలో బొగ్గు, ఇనుప ఖనిజం, గ్రాఫైట్, పాలరాతి నిల్వలు ముఖ్యమైనవి.

జిల్లాలో ప్రవహించే నదులలో గోదావరి, శబరి, కిన్నెరసాని, మునేరు, పాలేరు, ఆకేరు, వైరా నదులు ముఖ్యమైనవి. జిల్లాలో గోదావరి నది చందుపల్లి గ్రామంలో ప్రవేశిస్తుంది. జిల్లాలో పండే ఆహార పంటలలో వరి, జొన్నలు ముఖ్యమైనవి. వాణిజ్య పంటలలో వేరుశెనగ, మిరప, పొగాకు పంటలు ప్రధానమైనవి.

జిల్లాలో చారిత్రిక ప్రాంతాలు పర్యాటకులను విశేషంగా ఆకర్షిస్తున్నాయి. ఖమ్మం పట్టణంలో కాకతీయుల కాలంలో 1299లో స్తంభాద్రిపై నిర్మించిన కోట వుంది. జిల్లాలోని పర్యాటక ప్రాంతాలలో భద్రాచలం పుణ్యక్షేత్రం ఒకటి.

## (22) వరంగల్ :

| | | |
|---|---|---|
| విస్తీర్ణము | : | 12,846 చదరపు కి.మీ. |
| జనాభా | : | 28,13,634 |
| జనాభా నిష్పత్తి | : | 1000 : 953 |
| అక్షరాస్యత | : | 34.07 శాతము |
| జిల్లా కేంద్రము | : | వరంగల్ |
| రెవిన్యూ డివిజన్లు | : | 3 |
| మండలాల సంఖ్య | : | 50 |
| అసెంబ్లీ నియోజక వర్గాలు | : | 13 |
| లోకసభ స్థానాలు | : | 2 |

కాకతీయ సామ్రాజ్య చరిత్రకు ఓరుగల్లు (వరంగల్) ప్రతీకగా నిలుస్తుంది. కాకతీయ రుద్రుడు హనుమకొండ వద్ద వెయ్యి స్థంభాల గుడిని నిర్మించాడు.

జిల్లాలకు ఉత్తరాన కరీంనగర్ జిల్లా, పశ్చిమాన మెదక్ జిల్లా, దక్షిణాన నల్గొండ, ఖమ్మం జిల్లాలు తూర్పున ఖమ్మం జిల్లా సరిహద్దులుగా ఉన్నాయి. జిల్లాలోని 3.71 లక్షల హెక్టార్ల అటవీ భూములు ఉన్నాయి. జిల్లా వైశాల్యంలో 29శాతం భూముల్లో అడవులు ఉన్నాయి. జిల్లా అడవుల్లో టేకు లభిస్తుంది.

జిల్లాలో ఇనుప ఖనిజం, బొగ్గు, సున్నపురాయి, డొల్మైట్ ఖనిజ నిల్వలు ఉన్నాయి. జిల్లాలో 2450 చ.కి.మీ. విస్తీర్ణంలో బొగ్గు గనులు ఉన్నాయని కనుగొన్నారు.

జిల్లాలో ప్రవహించే నదులలో గోదావరి నది ముఖ్యమైనది. జిల్లాలోని వరి, జొన్న, సజ్జ, మొక్కజొన్న, మిర్చి, వేరుశెనగ, ఉలవలు, ఆముదాలు తదితర పంటలను పండిస్తారు. జిల్లాలోని వరంగల్‌లో వ్యవసాయ పరిశోధన కేంద్రం ఉంది.

**(23) ఆదిలాబాద్ :**

| | | |
|---|---|---|
| విస్తీర్ణము | : | 16,128 చదరపు కి.మీ. |
| జనాభా | : | 20,79,098 |
| జనాభా నిష్పత్తి | : | 1000 : 952 |
| అక్షరాస్యత | : | 27.81 శాతము |
| జిల్లా కేంద్రము | : | ఆదిలాబాద్ |
| రెవిన్యూ డివిజన్లు | : | 3 |
| మండలాల సంఖ్య | : | 52 |
| అసెంబ్లీ నియోజక వర్గాలు | : | 9 |
| లోకసభ స్థానాలు | : | 1 |

జిల్లా ప్రాచీన చరిత్రకు సంబంధించిన ఆధారాలు లభ్యం కాకపోవడంతో జిల్లా చరిత్ర సమగ్రంగా తెలియడం లేదు. ఆదిలాబాద్ జిల్లాను పరిపాలనా సౌలభ్యం కోసం బేజాపూర్ సుల్తానులు ఏర్పాటు చేసినట్లు తెలుస్తోంది. ఆదిలాబాద్ జిల్లా 1905లో ఏర్పాటైంది.

జిల్లాకు దక్షిణాన కరీంనగర్, నిజామాబాద్ జిల్లాలు, ఉత్తరాన, పశ్చిమాన, తూర్పున మహారాష్ట్రలోని జిల్లాలు (ఎట్మ్న నాందేడ్, చాందా జిల్లాలు).సరిహద్దులుగా ఉన్నాయి. జిల్లాలో 7.26 లక్షల హెక్టార్లలో అడవులు విస్తరించి ఉన్నాయి. మొత్తం జిల్లాలో 44.21 శాతం అడవులు

వున్నాయి. జిల్లా అటవీ విస్తీర్ణంలో టేకు, నల్లతుమ్మ, వెదురు, దేవదారు, ఎర్రమద్ది వృక్షాలు ఎక్కువగా ఉన్నాయి.

జిల్లాలో మాగ్నలైట్, హిమటైట్ ధాతువులు గల తక్కువ స్థాయి ఇనుప ఖనిజం నిల్వలు ఖానాపూర్ ప్రాంతంలో ఉన్నాయి. సిమెంట్ తయారికి పనికి వచ్చే సున్నపురాయి నిల్వలు కూడా ఉన్నాయి.

జిల్లాలో ప్రవహించే నదులలో గోదావరి ముఖ్యమైనది. జిల్లాలో ప్రధానంగా వరి, జొన్న, మొక్కజొన్న, చెరకు, ప్రత్తి పంటలు పండుతాయి.

జిల్లాలో నాగపూర్-బెంగుళూరు వెళ్ళే 7వ నంబరు జాతీయ రహదారి 109 కి.మీ. ప్రయాణం చేస్తుంది.

జిల్లాలో చారిత్రకంగా ప్రసిద్ధి చెందిన ఎన్నో పర్యాటక కేంద్రాలు ఉన్నాయి. ఈ పర్యాటక కేంద్రాలు విశేషంగా పర్యాటకులను ఆకర్షిస్తున్నాయి. జిల్లాలో బెల్లపల్లి, మందమర్రి, కుంతల బాసర, సిరిపూర్, నిర్మల్ ప్రాంతాలు పర్యాటక ప్రదేశాలుగా ప్రసిద్ధి చెందాయి. జిల్లాలో బెల్లంపల్లి, మందమర్రి ప్రాంతాలు బొగ్గు గనులకు ప్రసిద్ధి.

జిల్లాలో 12 భారీ మధ్య తరహా పరిశ్రమలు ఉన్నాయి. నిర్మల్‌లో ఆటబొమ్మలకు ప్రసిద్ధి చెందింది. ఈ పరిశ్రమ ద్వారా వేలాది మందికి ఉపాధి కలుగుతోంది. జిల్లాలో సిరిపూర్ కాగజ్‌నగర్ పేపర్‌మిల్లు, మంచిర్యాల సిమెంట్ ఫ్యాక్టరీ, చెన్నూరులో సిల్క్ పరిశ్రమ, ఆదిలాబాద్‌లో సిమెంట్ కార్పోరేషన్ సంస్థ, బెల్లంపల్లిలో సింగరేణి కాలరీస్ లిమిటెడ్ సంస్థలు ప్రధానమైనవి.

## భారత రాజ్యాంగము - విశిష్ట లక్షణాలు

ప్రజాస్వామ్య దేశాలన్నిటికి రాజ్యాంగము అనేది అత్యంతావశ్యక్షమైంది. భారతీయులకు ఒక రాజ్యాంగము, ఒక రాజ్యాంగ పరిషత్తు అవసరమనే భావాన్ని ప్రప్రథమంగా (1922) వెలిబుచ్చిన వ్యక్తి మహాత్మాగాంధి. అయితే 1927 భారతీయులు తమ రాజ్యాంగాన్ని తామే రూపొందించుకునే చట్టాన్ని (గవర్నమెంట్ ఆఫ్ ఇండియా యాక్ట్, 1935) ప్రకటించింది. 1940లో గవర్నర్ జనరల్ లార్డ్ లిన్ లిత్‌గో ద్వితీయ ప్రపంచ యుద్ధములో బ్రిటీష్ వారికి భారతీయులు సహకరిస్తే రాజ్యాంగ పరిషత్తు ఏర్పాటు చేయడానికి సంసిద్ధులమే అన్నారు. 1946లో లార్డ్ మౌంట్ బాటన్ వైశ్రాయిల్‌గా వున్నప్పుడు రాజ్యాంగ పరిషత్‌కు ఎన్నికలు జరిగాయి. రాజ్యాంగ పరిషత్తు మొట్టమొదటిసారిగా 1946 డిసెంబర్ 9వ తారీఖున సమావేశమైంది. 11వ తేదిన డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ దాని అధ్యక్షుడుగా ఎన్నికైనారు. ముసాయిదా తయారు చేయడము కోసము ఒక ముసాయిదా సంఘాన్ని (డ్రాఫ్టింగ్ కమిటీ) రాజ్యాంగ పరిషత్తు ఏర్పాటు చేసింది. దీనికి డా. అంబేద్కర్ అధ్యక్షులు. 1948 ఫిబ్రవరి 21వ ముసాయిదా సంఘు తన నివేదికను సమర్పించింది. 1949 సం. నవంబర్ 26వ తేదిన రాజ్యాంగ పరిషత్తు నూతన భారత రాజ్యాంగాన్ని ఆమోదించింది. 1950 జనవరి 26వ తేదిని రిపబ్లిక్ దినోత్సవంగా జరుపుకుంటున్నారు.

రాజ్యాంగ పరిషత్తు పదకొండు సార్లు సమావేశమై నూతన రాజ్యాంగాన్ని తయారు చేయడానికి 2 సం. 11 నెలల 18 రోజులు వ్యవధి తీసుకొన్నది. సుమారు 64 లక్షల రూపాయలు రాజ్యాంగ పరిషత్తు నిర్వహణకు రాజ్యాంగాన్ని రూపొందించడానికి ఖర్చు అయింది. నూతన రాజ్యాంగము అమలులోనికి వచ్చిన తర్వాత డా. రాజేంద్ర ప్రసాద్ భారతదేశానికి తొలి రాష్ట్రపతిగా ఏకగ్రీవంగా ఎన్నికైనారు.

**విశిష్ట లక్షణాలు :**

1. **సుదీర్ఘ వివరణాత్మక, లిఖిత రాజ్యాంగము** : మన రాజ్యాంగము ప్రపంచ రాజ్యాంగాలన్నింటిలో అత్యంత సుదీర్ఘమైనది. 395 నిబంధనలు, 11 షెడ్యూళ్లు, 22 భాగాలున్నాయి.

2. **రాజ్యాంగ ప్రవేశిక:** ఇది భారత రాజ్యాంగ విశిష్ట లక్షణంగా పరిగణించవచ్చు. దీనిని రాజ్యాంగ సారాంశంగా ప్రాణాంషంగా పేర్కొంటారు. 1976లో దీనిలో లౌకిక, సామ్యవాద అనే పదాలను సార్వభౌమాధికార, ప్రజాస్వామిక అనే పదాల మధ్య చేర్చడము జరిగింది. వీనితోపాటు సమగ్రత అనే పదము కూడా చేర్చబడినది. ప్రవేశిక రాజకీయ నాయకులకు, పరిపాలనాధికారులకు ఆర్థిక శాస్త్ర నిపుణులకు, న్యాయమూర్తులకు సహాయకారిగా ఉంటుంది.

3. **సర్వసత్తాక, ప్రజాస్వామిక, లౌకిక, సామ్యవాద గణతంత్ర రాజ్యము** : భారత దేశము సర్వసత్తాక, ప్రజాస్వామిక, లౌకిక, సామ్యవాద గణతంత్ర రాజ్యమని భారత రాజ్యాంగము ప్రకటించింది. సార్వభౌమాధికారము గల ఒక సర్వ సత్తాక రాజ్యాంగము భారత దేశము బాహ్యాంగా తన స్వతంత్ర ప్రతిపత్తిని కాపాడుకుంటూ, అంతరంగికంగా వ్యక్తులందరిపైనా, సంస్థలన్నిటిపైనా సంపూర్ణాధికారముతో తన ఆధిక్యత నిలబెట్టుకుంటుంది. ప్రపంచ ప్రజాస్వామ్య ప్రపంచ ప్రజాస్వామ్య దేశాలన్నింటిలో భారత దేశము పెద్దది. ఏ రాజకీయ పదవినైనా ఎన్నికలలో నెగ్గడము ద్వారా పొందే అవకాశము పౌరులందరికి లభించింది.

4. **మత ప్రమేయము లేని లౌకిక రాజ్యము** : 42వ సవరణ ద్వారా భారత రాజ్యాంగము భారత దేశాన్ని లౌకిక రాజ్యంగా పేర్కొన్నది. మత వ్యవస్థకే రాజ్యము అనుకూలము కాదు. పౌరులు తమకిష్టము వచ్చిన మతాన్ని అనుసరించవచ్చు. ప్రభుత్వ విద్యాలయాల్లో మత భోద జరగదు.

5. **ప్రాథమిక హక్కులు :**
ఇవి పౌరులలో సమానత్వ సౌభ్రాతత్వ భావాలను పెంపొందించి వారిలో సత్ప్రవర్తన అవలరుస్తాయి. ప్రాథమిక హక్కుల గురించి మనము పాఠము 10-5లో నేర్చుకుంటాము.

6. **నిర్దేశిక నియమాలు :**
వీటిని గూర్చి 10-5లో నేర్చుకుంటాము.

7. **ప్రాథమిక విధులు :**
భారత పౌరులు జాతిపట్ల దేశము పట్ల వ్యక్తులకు గల భాధ్యతల గూర్చి తెలియజేస్తాయి. రాజ్యాంగాన్ని, జాతీయ పతాకాన్ని, జాతీయగీతాన్ని ప్రతిపౌరుడు గౌరవించాలి.

8. **పార్లమెంటరీ లేక భాధ్యతాయుత ప్రభుత్వము :**
దీనిని కాబినెట్ ప్రభుత్వ విధానము అని కూడా అంటారు. భారత రాష్ట్రపతి కేవలము నామమాత్ర కార్యనిర్వహణాధికారిగా వ్యవహరిస్తాడు. మంత్రిమండలి రాష్ట్రపతి పేరుమీదుగా సర్వాధికారాలు చెలాయిస్తుంది. మంత్రులు వ్యక్తిగతంగాను, సమిష్టిగాను పార్లమెంటులోని దిగువ సభ అయిన లోక్‌సభకు భాధ్యత వహిస్తారు. అందువల్ల దీనిని భాధ్యతాయుత ప్రభుత్వమంటారు. రాష్ట్రస్థాయిలో కూడా ఇదే విధమైన పద్ధతి అమల్లో ఉంది.

9. **ఏక కేంద్ర లక్షణాలు గల సమాఖ్య వ్యవస్థ :**
భారత రాజ్యాంగము భారత దేశాన్ని స్వైఖ్య రాష్ట్రాలుగా పేర్కొన్నది. అత్యవసర పరిస్థితులలో ఏక కేంద్ర లక్షణాలను సాధారణ పరిస్థితుల్లో సమాఖ్య లక్షణాలను భారత రాజ్యాంగం సమకూర్చినది.

10. **న్యాయ సమీక్ష :**
మన రాజ్యాంగము స్వతంత్ర న్యాయ వ్యవస్థను నెలకొల్పింది. రాష్ట్రపతి నియమించినప్పటికి న్యాయమూర్తులను సాధారణ పరిస్థితుల్లో పార్లమెంటుగాని, కార్య నిర్వాహక వర్గము కాని తొలిగించే అవకాశము లేదు. వారి వేతనాలు సంఘటితనిది (కన్సాలిడేటెడ్ ఫండ్ ఆఫ్ ఇండియా) నుంచి చెల్లించే ఏర్పాటు చేయడము ద్వారా వాటిపై

నియంత్రణ చేసే అధికారము పార్లమెంటుకు లేకుండా చేసి, న్యాయశాఖ స్వతంత్ర ప్రతిపత్తిని కాపాడటంలో భారత రాజ్యాంగ నిర్మాతలు జాగ్రత్త పడ్డారు.

11. ఏక పౌరసత్వము : భారత రాజ్యాంగము భారత పౌరులకు ఏక పౌరసత్వాన్ని ప్రసాదించింది. దీని ఫలితంగా పౌరులందరు ఒకే విధమైన హక్కులను, సౌకర్యాలను అనుభవిస్తున్నారు.

12. సార్వజనీన వయోజన ఓటు హక్కు : భారత రాజ్యాంగము కుల, మత , ప్రాతినిధ్యాన్ని రద్దు చేసి, సార్వజనీన వయోజన ఓటు పద్ధతిని ప్రవేశపెట్టింది. ప్రాంతీయ విభేదాలతో నిమిత్తము లేకుండా వయోజనులైన పౌరులందరికి ఓటు వేసే హక్కు వుంది.

13. చట్టము ఆధిక్యత :: చట్టము ఆధిక్యత అంటే దేశములో వ్యక్తులందరిపైన, సంస్థలన్నింటిపైనా చట్టానికి గల ఆధిక్యత. చట్టము దృష్టిలో వ్యక్తులందరు సమానులే.

## ప్రాధమిక హక్కులు మరియు నిర్దేశిక నియమాలు

ప్రాధమిక హక్కులు : భారత రాజ్యాంగ ప్రధాన లక్షణాలలో భారత పౌరుల స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను సంరక్షించడానికి ప్రాధమిక హక్కులు అత్యంత ముఖ్యమైనవి. పౌరుల సర్వతోముఖాభివృద్ధికి వారి వ్యక్తిత్వ వికాసానికి దోహదము చేసే స్వేచ్ఛాయుత వాతావరణాన్ని సృష్టిస్తాయి.

ప్రాధమిక హక్కులు పౌరులలో సమానత్వ సౌభ్రాతృత్వ భావాలను పెంపొందించి వారిలో సత్ప్రవర్తన అలవరుస్తాయి. పౌరుల భౌతిక, నైతిక పరిపూర్ణత్వానికి తోడ్పడతాయి. ప్రజాస్వామ్యాన్ని అర్ధవంతము, ఫలప్రదము చేస్తాయి. సాంఘిక న్యాయాన్ని చేకూరుస్తాయి. సమాజములో జాతి, మత, కుల, వర్గ, భాషా, లింగ భేదాలను నిర్మూలించి, అల్ప సంఖ్యాక, బలహీన వర్గాలకు వెనుకబడిన తరగతులకు రక్షణ కల్పిస్తాయి. పౌరుల ధన, మాన ప్రాణాలను కాపాడుతాయి. సంక్షిప్తంగా చెప్పాలంటే ఇవి మానవ జీవితానికే పరిపూర్ణతను సమకూరుస్తాయి.

భారత పౌరులందరు ఈ హక్కులను అనుభవిస్తారు. శాసన నిర్మాణ, కార్యనిర్వాహక న్యాయశాఖలకు సంబంధించిన రాజ్యాధికారాలపై ప్రాధమిక హక్కులు కళ్ళెములుగా వ్యవహరించి నియంత్రణ చలాయిస్తాయి.

భారత రాజ్యాంగములో ప్రాధమిక హక్కులు మూడో భాగములోని 12వ నిబంధన నుంచి 35వ నిబంధన వరకు పొందుపరచబడ్డాయి.

### 1. సమానత్వ హక్కు : (14వ నిబంధన నుంచి 18వరకు)

సమానత్వ హక్కు చట్టబద్ధ పాలనను నెలకొల్పుతుంది. ఇది ప్రజాస్వామ్యమునకు మూలస్థంభము వంటిది. చట్టము ముందు వ్యక్తులందరు సమానులే నన్న హామినిస్తుంది. భారత భూ భాగములో నివసించే వారందరికి సమానావకాశములను సమకూరుస్తుంది. ఏ విధమైన

విచక్షణ లేకుండా చట్టాలు అందరికి వర్తిస్తాయి. వ్యక్తులందరు ఒకే చట్టానికి బద్ధులౌతారు. ఏ వ్యక్తికి ప్రత్యేక హక్కుగాని, సౌకర్యం గాని వుండదు. చట్టాన్ని ఉల్లంఘించిన వారందరికి ఒకే విధమైన శిక్ష విధించబడుతుంది.

2. స్వాతంత్ర్య హక్కు : (19వ నిబంధన నుండి 22 వరకు)

స్వాతంత్ర్య హక్కు పౌరస్వేచ్ఛకు గుండెకాయ వంటిది. 19వ నిబంధన సప్త స్వాతంత్ర్యాలకు హామీనిస్తుంది.

1. వాక్, భావ వ్యక్తీకరణ స్వాతంత్ర్యము.
2. సంస్థలకు, సంఘాలను ఏర్పాటు చేసుకొనే స్వాతంత్ర్యము.
3. నిరాయుధులుగా శాంతియుతంగా సమావేశము కావడానికి స్వాతంత్ర్యము.
4. పర్యటన స్వాతంత్ర్యము
5. నివాస స్థల స్వాతంత్ర్యము
6. ఆస్తి సంపాదనకు, అనుభవించేందుకు, అన్యాక్రాంతము చేసేందుకు స్వాతంత్ర్యము
7. వృత్తి స్వాతంత్ర్యము

పౌరుని వ్యక్తిత్వ వికాసానికి, ప్రజాస్వామ్యము విజయవంతముగా పనిచేయడానికి ఈ సప్త స్వాతంత్ర్యాలు అత్యంతావశ్యకాలు.

3. దోపిడీని నిరోధించే హక్కు : (23-24 నింబంధనలు)

సమాజంలో సంపన్న వర్గాలు కాని, రాజ్యంగాని, వ్యక్తులను దోపిడీ చేయరాదని దీని అర్థం. నిర్బంధంగా బిచ్చమెత్తించడము, వెట్టిచాకిరి, పడుపు వృత్తి నేరాలవుతున్నాయి. 14 సంవత్సరాలలోపు వయస్సు గల పిల్లలను కర్మాగారాలలో, గనులలో ప్రమాదకరమైన పరిశ్రమలలో కార్మికులుగా పని చేయించడాన్ని ఈ హక్కు విషేదిస్తుంది.

**4. మత స్వాతంత్ర్య హక్కు : (25-28 వరకు)**

భారత దేశములో నివశించే వారందరికి ఈ హక్కు లభిస్తుంది. తన అంతరాత్మ ప్రభోధము ప్రకారము తనకు నచ్చిన మతాన్ని స్వీకరించే హక్కు ప్రతి వ్యక్తికి వుంది. ప్రజా శాంతి, నైతిక ఆరోగ్య నియమాలకు లోబడి, తనకిష్టమైన మతాన్ని స్వీకరించే హక్కు ప్రతి వ్యక్తికి వుంది. ప్రజా శాంతి, నైతిక ఆరోగ్య నియమాలకు లోబడి, తనకిష్టమైన మతాన్ని ప్రభోధించడానికి, ఆచరించడానికి, ప్రచారము చేయడానికి ప్రతి వ్యక్తికి హక్కు వుంది. అయితే ప్రజా భద్రతకూ, నైతిక ఆరోగ్యాలకు వ్యతిరేకంగా ఉండటానికి వీల్లేదు.

**5. సాంస్కృతిక, విద్యా సంబంధమైన హక్కులు :-**

అల్ప సంఖ్యాక వర్గాలకు తమ సంస్కృతినీ, భాషనూ, లిపినీ సంరక్షించుకోవడానికి అవకాశముంది. భారత భూ భాగములో నివశించే ఏ పౌరునికైనా తమ ప్రత్యేక భాష, లిపి, సంస్కృతులను సంరక్షించుకునే హక్కు వుంది. ప్రభుత్వము నిర్వహించే విద్యలయాల్లోను, ప్రభుత్వ ఆర్థిక సహాయాన్ని పోషించే విద్యాలయాల్లోను, సీట్లు అంటుబాటు, వయస్సు, విద్యార్హతలకు లోబడి, పౌరులందరికి మత ప్రమేయము లేకుండా ప్రవేశావకాశాన్ని కల్గిస్తుంది.

**6. రాజ్యాంగ పరిహార హక్కు :** రాజ్యాంగము ప్రసాదించిన హక్కులన్ని ఈ ఒక హక్కు ద్వారానే భారత పౌరులకు లభ్యమయ్యే హామి వుంది. ప్రాధమిక హక్కులన్నింటిలోను ఈ హక్కు అత్యంత అపురూపమైనది, విశిష్టమైనది.

**7. ఆస్థి హక్కు :** ఈ హక్కు అత్యంత వివాదస్పదంగా తయారైంది. అనేక రాజ్యాంగ సవరణల తర్వాత ప్రాధమిక హక్కుల జాబితాల నుంచి ఆస్థి హక్కును తొలగించి 44వ రాజ్యాంగ సవరణ ద్వారా దీనిని చట్టబద్ధమైన హక్కుగా మాత్రమే గుర్తించడము జరిగింది.

## నిర్దేశిక నియమాలు

ఐరిష్ రాజ్యాంగము నుండి ఈ నఇయమాలు స్వీకరించడము జరిగింది. సమాజ వికాసానికి ఇవి ముఖ్యమైనవి. ప్రజలకు ఆర్థిక, సాంఘిక స్వాతంత్ర్యాలను సమకూర్చడములో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు మార్గదర్శక ఆవేశాలను ఇచ్చే రూపములో ఇవి మనకు కనిపిస్తాయి. మన దేశములో "సంక్షేమ" లేక "శ్రేయో" రాజ్యాన్ని నెలకొల్పడమే వీటి ముఖ్య లక్షణము.

పౌరులందరికి చాలినంత జీవనోపాది మార్గాలను సమకూర్చడము, న్యాయమైన సరసమైన రీతిలో సంపదను పంపిణీ చేయడం, కుటీర, లఘు పరిశ్రమలను నెలకొల్పడము 14 సం.రాల వరకు ఉచిత నిర్బంధ విద్యను సమకూర్చడము మొదలైనవి నిర్దేశక నియమాలలో ముఖ్యమైనవి.

## జాతీయ పతాకము - చిహ్నము - గీతము

బందరు నివాసి పింగళి వెంకయ్య 1921న రూపొందించిన త్రివర్ణ పతాకాన్ని మహాత్మాగాంధీ గారు పతాకంగా స్వీకరించారు. భారత దేశానికి జాతీయ పతాకాన్ని అందించిన ఘనత ఆంధ్ర దేశానికి దక్కినది.

జాతీయ పతాకాన్ని మూడు సమానమైన రంగులతో రూపొందించారు.

పైభాగాన - కాషాయ రంగు

మధ్యన - తెలుపు

క్రింది భాగాన - ఆకుపచ్చ సమాన పాళ్ళలో ఉంటాయి.

తెలుపు రంగు మధ్యన అశోకుని ధర్మ చక్రము 24 ఆకులతో నీలిరంగులో వుంటుంది. ఈ చక్రము సారనాథ్‌లోని అశోక స్థంభము (పిల్లర్)ను పోలి వుంటుంది. జాతీయ జెండాను జూలై 22, 1947 న భారత రాజ్యాంగము ఆమోదిందించి.

ఏ రకమైన జెండాను జాతీయ జెండాకు పై భాగాన కాని కుడి వైపున గాని ఉంచరాదు.

ఇతర జెండాలతో ఎగురవేయాలంటే ఇది అన్నిటి కంటే ఎత్తుగాను కుడి వైపున వుండాలి. సాధారణముగా జాతీయ జెండాను ముఖ్యమైన ప్రభుత్వ భవనముల మీద మరియు పర్వ దినములలోను ఎగుర వేస్తారు.

### జాతీయ చిహ్నము మరియు ముద్ర (ఎమ్బ్లమ్ అండ్ సీల్)

సారనాథ్‌లోని అశోక స్థంభమును జాతీయ చిహ్నము మరియు ముద్రగా భారత ప్రభుత్వము తీసుకొన్నది. చిహ్నము పై భాగాన నాలుగు సింహములు నోరు తెరుచుకొని నాలుగు వైపులకు చూస్తుంటాయి. అంది భాగాన ధర్మ చక్రము మధ్యలోను కుడివైపున ఎద్దు ఎడమ

వైపున గుఱ్ఱము నిలబడి వుంటాయి.

"సత్యమేవ జయతే" అను పదాలు చిహ్నము క్రింది వైపున దేవనగరి లిపిలో వ్రాసి వుంటుంది. దీనిని ముందాక ఉపనిషత్తు నుండి తీసుకొనబడినది. దీని అర్థము సత్యమొక్కటే జయించును.

జాతీయ చిహ్నము జనవరి 26, 1950 న భారత ప్రభుత్వము ఆమోదించింది.

జాతీయ గీతము :

జనగనమన అది నాయక జయహై మన జాతీయ గీతము. జాతీయ గీతాన్ని రవీంద్రనాథ్ ఠాకూర్ 1912న రచించినారు. దీనిని భారత రాజ్యాంగము జనవరి 24, 1950న ఆమోదించినది. పూర్తి గీతము 5 శ్లోకము (పద్యము)లుగా వుంటుంది. పూర్తి గీతాన్ని 52 సెకండ్లలో పాడవలెను.

# స్వాతంత్ర్యానంతర భారత దేశం -
# రాజకీయ సాంఘిక మరియు ఆర్థిక పరిస్థితులు

## భారత రాజ్యాంగ నిర్మాణం :

స్వాతంత్ర్యం తరువాత భారతీయులు చేపట్టిన ముఖ్యమైన పనులలో భారతదేశానికి ఒక రాజ్యాంగాన్ని రూపొందించడం అనేది ఒకటి. ఏడుగురు సభ్యులతో రాజ్యాంగ ముసాయిదా కమిటీని నియమించడమైనది. ఈ కమిటీకి బి.ఆర్. అంబేద్కర్ అధ్యక్షుడు.

రాజ్యాంగ పరిషత్తు నిర్ణయాలు, దానికి చెందిన వివిధ కమిటీల నివేదికల ప్రాతిపదిక మీద, 1935 చట్టం ప్రాతిపదిక మీద రాజ్యాంగ సలహాదారయిన బి.ఎన్.రావు. ఒక ముసాయిదా రాజ్యాంగాన్ని రూపొందించాడు. రాజ్యాంగ ముసాయిదా కమిటీ ఈ ముసాయిదాను పరిశీలించి, 1948 ఫిబ్రవరిలో ప్రచురించింది. ఈ ముసాయిదా రాజ్యాంగం మీద, దేశంలో పదకొండు నెలలపాటు చర్చను అనుమతించడమైనది. చర్చల ఫలితంగా చేసిన అనేక సవరణలు, తీర్మానాల తరువాత 1948 నవంబర్ 26న రాజ్యాంగ పరిషత్తు దీన్ని ఆమోదించింది. రాజ్యాంగ పరిషత్తు తన చివరి సమావేశంలో డాక్టర్ రాజేంద్ర ప్రసాద్‌ను భారత గణతంత్రానికి మొదటి రాష్ట్రపతిగా ఎన్నుకొంది. ఈయన 1950 జనవరి 26న పదవీ బాధ్యతలు స్వీకరించాడు. రాజ్యాంగ పరిషత్తు తాత్కాలిక పార్లమెంటుగా మారిపోయింది.

రాజ్యాంగం ప్రకారం, భారతదేశం లౌకిక, సర్వసత్తాక, ప్రజాస్వామ్య గణతంత్ర్య దేశంగా రూపొందింది. రాజ్యాంగం, భారత ప్రజలకు ప్రాథమిక హక్కులు, ఆదేశిక సూత్రాలు సమకూర్చింది.

## రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ :

బ్రిటీష్ పాలన కాలంలో భారత దేశంలో ప్రావిన్స్‌ల (రాష్ట్రాల) ఏర్పాటులో ఏ విధమైన జాతీయ, శాస్త్రీయ ప్రణాళికను అనుసరించలేదు. చాలా కాలంగా బ్రిటీష్ పాలన కాలం నాటి నుంచి రాష్ట్రాలను పునర్వ్యవస్థీకరించాలనే డిమాండ్ వచ్చింది. భాష ప్రతిపదికంగా రాష్ట్రాలను ఏర్పాటు చేయాలనే డిమాండ్ కూడా ప్రజల నుంచి వచ్చింది. 1905లో బెంగాల్ విభజన నాటి నుంచీ కూడా కాంగ్రెస్, భాష ప్రాతిపదిక మీద భారత దేశంలోని రాష్ట్రాలను వ్యవస్థీకరించాలనే సూత్రానికి కట్టుబడి వుంది.

స్వాతంత్ర్యం వచ్చిన వెంటనే, ప్రాతిపాదిత ఆంధ్ర, కర్నాటక, కేరళ, మహారాష్ట్ర రాష్ట్రాల ఏర్పాటును పరిశీలించడానికి దర్ అధ్యక్షతన ఒక కమీషన్‌ను నియమించడమైంది. భాష ప్రాతిపదిక మీద రాష్ట్రాల ఏర్పాటుకు గల అవకాశాలను గురించి కూడా పరిశీలించమని ఈ కమీషన్‌ను కోరడమైంది. దర్ కమీషన్ ఆ నివేదికను రాజ్యాంగ పరిషత్తుకు సమర్పించింది. కానీ ఈ కమీషన్ సిఫార్సులను అమలు చేయడంలో ఏమంత ప్రగతిని సాధించలేదు. ప్రజలు నిరసన వ్యక్తం చేయగా మళ్ళీ, 1948 డిసెంబర్‌లో, జవహర్‌లాల్‌నెహ్రూ, వల్లభాయ్ పటేల్, డాక్టర్ పట్టాభి సీతారామయ్యలు సభ్యులుగా ఒక త్రిసభ్య సంఘాన్ని నియమించడమైంది. ఈ సంఘాన్ని జె.వి.పి. సంఘంగా పేర్కొనడమైంది. ఈ జె.వి.పి. సంఘం, భాష అనేది కేవలం అనుసంధాన శక్తిగానే కాకుండా వేర్పాటు శక్తిగా కూడా ఉంటుందని ప్రకటించింది. 1949 ఏప్రిల్‌లో పార్లమెంటు, జె.వి.పి. నివేదికను ఆమోదించింది. భారత దేశంలోని రాష్ట్రాలను పునర్వ్యవస్థీకరించేటప్పుడు, భారత దేశ సమైక్యత, జాతీయ భద్రత, రక్షణ, సాంస్కృతిక, భాషా వ్యవహారాలు, పాలనాపరమైన, ఆర్థిక పరమైన ప్రగతి వంటి అంశాలను పరిగణనలోకి తీసుకోవలసి ఉంటుందని ఈ నివేదిక స్పష్టంగా పేర్కొన్నది.

ఈ నివేదికతో రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణను ఆశిస్తున్న దక్షిణాది రాష్ట్రాల భ్రమలు తొలగిపోయాయి. ఫలితంగా ప్రత్యేక రాష్ట్రాల కోసం పోరాటం ఉధృతమైంది. ఆంధ్రులకు ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు చేయాలనే అంశం మీద ఆంధ్రలో ఆమరణ నిరాహార దీక్ష చేపట్టిన పొట్టి శ్రీరాములు అసువులు బాశాడు. ఈ మరణం గొప్ప అలజడి సృష్టించింది. ప్రభుత్వం మద్రాసు రాష్ట్రంలో తెలుగు భాష మాట్లాడే ప్రజలతో ఆంధ్ర రాష్ట్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించింది. ఆంధ్ర రాష్ట్రాన్ని ఏర్పాటు చేయడం కోసం సెప్టెంబర్ 10న లోక్‌సభలో ఒక బిల్లు ప్రవేశపెట్టడమైంది. భాషా ప్రయుక్త రాష్ట్రంగా ఆంధ్ర రాష్ట్రం, కర్నూలు రాజధానిగా 1953 అక్టోబరు 1వ తేది నుంచి అమల్లోకి వచ్చింది.

ఆంధ్ర రాష్ట్ర ఏర్పాట్లు, భాషా ప్రాతిపదిక రాష్ట్రాల సూత్రాన్ని సమర్థించే వారికి మంచి ప్రేరణ కలిగించింది. ప్రత్యేక భాషా ప్రాతిపధిక రాష్ట్రాల కోసం వివిధ రాష్ట్రాలలోని ప్రజలు సాగిస్తున్న ఆందోళనకు ప్రతి స్పందనగా ప్రభుత్వం ఒక ఉన్నతాధికార సంఘాన్ని నియమించింది. ఈ సంఘానికి సయ్యద్ ఫజల్ అలీ అధ్యక్షుడు కాగా పండిట్ కుంజ్రూ, సర్దార్ కె.ఎమ్.పణిక్కర్ సభ్యులుగా ఉన్నారు: వస్తృశ్రయంగా రాష్ట్రాల వ్యవస్థీకరణను పరిశీలించమని ఈ సంఘాన్ని కోరడమైంది.

ఈ సంఘం, 16 రాష్ట్రాలు, 3 కేంద్ర పాలిత ప్రాంతాలు గల భారత యూనియన్‌ను సిఫార్సు చేసింది. ఈ సిఫార్సుల ననుసరించి 1956లో రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ చట్టాన్ని ఆమోదించడం జరిగింది. దీని ప్రకారం, 14 రాష్ట్రాలలోనూ, 6 కేంద్ర పాలిత ప్రాంతాలనూ ఏర్పాటు చేయడమైంది. అవి. ఆంధ్ర ప్రదేశ్, అస్సామ్, బీహార్, కేరళ, మధ్యప్రదేశ్, మద్రాస్, మైసూరు, బొంబాయి, ఒరిస్సా, పంజాబ్, పశ్చిమ బెంగాల్, జమ్మూ-కాశ్మీర్, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలు. ఢిల్లీ, హిమాచల్ ప్రదేశ్, మణిపూర్, త్రిపుర, అండమాన్, నికోబార్, లక్ష దీవులు అనేవి కేంద్ర పాలిత ప్రాంతాలు. ప్రస్తుతమున్న రాష్ట్రాలు కేంద్ర పాలిత ప్రాంతాల సమాచారం భూగోళశాస్త్రంలో ఇవ్వబడింది.

### స్వాతంత్ర్యం తరువాత ప్రణాళికలు, అభివృద్ధి పరమైన కృషి :

స్వాతంత్ర్యం వచ్చిన వెంటనే భారత ప్రభుత్వం భారీ తరహా ప్రణాళికల ద్వారా ప్రజల భౌతిక సంక్షేమానికి శీఘ్రంగా పెంపొందించడానికి దారిద్ర్యాన్ని, నిరుద్యోగాన్ని నిర్మూలించడానికి ఒక జాతీయ విధానాన్ని రూపొందించాలని నిర్ణయించింది.

మొదటి పంచవర్ష ప్రణాళిక (1951-56) చెప్పుకోదగ్గ ప్రగతి సాధించింది. దేశ విభజన వల్ల తలెత్తిన అత్యవసర సమస్యలపై ఈ ప్రణాళిక కృషి చేసింది. ఇది జాతీయ ఆర్థిక వ్యవస్థ ప్రాతిపదికను పటిష్టం చేసింది. భవిష్యత్తులో మరింత త్వరితమైన ప్రగతిని పెంపొందించే సంస్థాగతమైన పరిణామాలను ప్రారంభించింది.

మన దేశంలో ఇంతవరకూ ఎనిమిది పంచవర్ష ప్రణాళికలు పూర్తి చేయబడ్డాయి. తొమ్మిదో పంచవర్ష ప్రణాళిక 1997-98 నుండి ప్రారంభించబడింది.

స్వాతంత్ర్యానంతరం భారత దేశం స్వదేశీ సంస్థానాల విలీనం సమస్యలను పరిష్కరించుకోవలసి వచ్చింది. అప్పటికి భారత దేశంలో ఉన్న వందలకు పైగా స్వదేశీ సంస్థానాలకు కూడా భారత, పాకిస్థాన్‌లలో ఎందులో అయినా చేరే స్వేచ్ఛ ఇస్తూ స్వాతంత్ర్యం ప్రకటించడమైంది. కాశ్మీర్, జునాగడ్, హైదరాబాద్ లు తప్ప మిగిలిన సంస్థానాలన్నీ భారత యూనియన్‌లో విలీనం అయ్యాయి.

జునాగఢ్ ప్రజలు, తమ పాలకుడిపై తిరుగుబాటు చేయడం ద్వారా భారత యూనియన్‌లో చేరిపోయారు. కాశ్మీర్ పాలకుడు, స్వచ్ఛందంగా భారత యూనియన్‌లో చేరిపోయాడు. భారత ప్రభుత్వం చేపట్టిన పోలీసు చర్య కారణంగా హైదరాబాద్ రాష్ట్రం భారత యూనియన్‌లో విలీనమైంది.

స్వతంత్ర భారత దేశం రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ లాంటి సమస్యలను విజయవంతంగా చేపట్టి నిర్వహించింది. పంచవర్ష ప్రణాళికల పథకాల్ని ప్రతిపాదించింది. ఈ ప్రణాళిక ద్వారా

పారిశ్రామికంగా అభివృద్ధి నీటిపారుదల విద్యుదుత్పాదన ప్రాజెక్టులు వంటి భారీ కార్యక్రమాలను ప్రారంభించి అవస్థాపనా సదుపాయాలను నిర్మించుకుంది. స్వాతంత్ర్యానంతరం భారతదేశం అనేక రంగాలలో స్వయం సమృద్ధి సాధించింది.

## కులతత్వము - అస్పృశ్యత - షెడ్యూల్డు కులాలు - తెగలు

నేడు భారత దేశం ఎదుర్కొంటున్న సమస్యల్లో మరో ప్రముఖ సమస్య కులతత్వం. ఇది ఒక సమూహతత్వం. దీనిక్రింద ఒక తెగకు మాత్రమే పరిమితమైన వివాహాలను నిర్ణయించు సంప్రదాయం ఏర్పడింది. అందువల్ల కులతత్వం ఈ సమూహంలోని వివాహాలతో లేదా వంశానుక్రమంతో అనుసందానం పొందిన ఒక సమూహంగా బలపడింది. దీనిని 'జాతి' అని కూడా అంటారు. తెలుగులో 'కులం' అంటారు. జన నివాసంలో కులం వ్యక్తికి ఒక గుర్తింపు నిస్తుంది. సంప్రదాయంగా హిందూ సమాజం నాలుగు వర్గాలుగా విభజింపబడింది. ఆధునిక సమాజంలో హిందు సమాజం వేల కొలది కులాలతో సంక్లిష్ట రూపం ధరించింది. మన రాజ్యాంగం కుల ప్రాతిపదికగా వివక్షను గుర్తించనప్పటికీ, కులాల అసమానతలు వివక్షలు కొనసాగుతున్నాయి. నిమ్న కులాల వారి కన్న అధికులమనుకునే ఉన్నత కులాల వారి భావనలు కుల వివక్షకు, కులతత్వానికి ప్రతీకలని చెప్పవచ్చు.

హిందు సమాజంలో పారంపర్యంగా కొన్ని కులాలు ఉన్నత కులాలుగా పొందిన గుర్తింపు ఫలితంగా ఇతర కులాలను నిమ్న కులాలుగా పరిగణించారు.

మన దేశంలోని కుల వ్యవస్థ, కులతత్వం ప్రత్యేక లక్షణం కలవి. మన దేశంలో శ్రమ విభజనతో పాటు శ్రామికుల విభజన కూడా ఉందని అంబేద్కర్ పేర్కొన్నాడు. జన్మించిన కులం ఆధారంగానే వ్యక్తుల సామాజిక స్థాయి, వృత్తి సంప్రదాయకంగా గుర్తింప బడ్డాయి. తనకు ఇష్టమైన వృత్తిని ఎంపిక చేసుకొనే స్వేచ్ఛ వ్యక్తులకు లేకుండేది. శారీరక శ్రమ అవసరమైన, కఠినమైన, అపరిశుభ్రమైన పనులు మాత్రమే చేసే వారిని నిమ్న కులాలు వారిగా పరిగణించారు. ఈ నిమ్న కులాల వారు సంపద, భూమి, విద్యలను సంపాదించడానికి అనుమతించలేదు. సంప్రదాయమైన ఈ నిబంధనలను అతిక్రమించిన వారిని తీవ్రంగా శిక్షించే వారు. ఈ విధంగా 'అణచివేత

సంస్కృతికి', 'దమన నీతి సంస్కృతికి' కుల వ్యవస్థ ప్రాతినిధ్యం వహించింది. స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం అనే ప్రజాస్వామ్య సూత్రాలను కుల వ్యవస్థ వ్యతిరేకిస్తుంది.

స్వాతంత్ర్యోత్తర కాలంలో మన సమాజంలో ఎన్నో మార్పులు చోటు చేసుకున్నాయి. పట్టణీకరణం, పారిశ్రామికీకరణం వేగంగా జరుగుతున్నాయి. హిందూ సమాజంలో వివిధ కులాల వారికి కుల ప్రాతిపదికపై ఒక సామాజిక అంతస్థు ప్రసాదించబడినది. అయితే రాజకీయ రంగంలో మాత్రం వీరంతా సమ ప్రాధాన్యత పొందారు. అయినా కులాల ప్రత్యేక గుర్తింపులు ఇంక సమసిపోలేదు. నిమ్న కులాలు, మధ్య తరగతి వర్గాల వారు రాజకీయంగా, పరిపాలనా పరంగా తమ పలుకుబడిని పెంచుకొని రాష్ట్రాల్లో అధికారాన్ని కూడా హస్తగతం చేసుకున్నారు. అయినా అత్యధిక సంఖ్యాకులైన షెడ్యూల్డు జాతులు, షెడ్యూల్డు తెగల వారి పరిస్థితి ఇంకా దయనీయంగానే ఉందనుటలో సందేహం లేదు. ఆశించిన విధంగా వారి జీవన పరిస్థితులు ఇంకా అభివృద్ధి కాలేదు.

**అస్పృశ్యత**

ప్రాచీన భారతదేశంలో కొంతమంది చాతుర్వర్ణ్య వ్యవస్థకు దూరంగా వుంచబడ్డారు. ప్రాచీన కాలంలో వీరి యెడ అస్పృశ్యత పాటించబడేది. బ్రిటీష్ వారి పరిపాలనా కాలంలో వారిని 'అణచి వేయబడిన కులాలు' అని పిలిచేవారు. వారినే ఈరోజు షెడ్యూలు కులాలు అంటున్నారు. క్రీ.శ. 1935 వ సంవత్సరం నాటి భారత ప్రభుత్వ చట్టం మొట్ట మొదటిసారిగా 'షెడ్యూల్డు కులాలు' అనే పదాన్ని ఉపయోగించింది. వీరినే 'దళితులు' అని కూడా వ్యవహరిస్తున్నారు.

స్వాతంత్ర్య పోరాట కాలంలో అస్పృశ్యత నివారణకు, సమానత్వ విలువల ప్రబోధానికి ప్రజలు నడుం కట్టారు. మహాత్మాగాంధి అస్పృశ్యతను ఒక 'పాపం'గా అభివర్ణించాడు. భారత రాజ్యాంగంలోని 17వ అధినియమం (ఆర్టికల్) ప్రకారం అస్పృశ్యత నివారించబడినది. దీని ఆచరణ నిషేధించబడింది. ప్రజాస్థలాల్లో (పబ్లిక్ ప్లేస్) అస్పృశ్యత ప్రాతిపదికపై వ్యక్తుల ప్రవేశాన్ని నిరోధిస్తే క్రీ.శ. 1955వ సంవత్సరం నాటి పౌర హక్కుల రక్షణ చట్టం శిక్ష విధిస్తుంది.

ఐనా మన దేశంలో సామాజిక వివక్ష ఇంకా కొనసాగుతుంది. గ్రామీణ ప్రాంతాల్లో బాహాటంగా, పట్టణ ప్రాంతాల్లో ప్రచ్ఛన్నంగా ఈ వివక్షను గమనించవచ్చు. అస్పృశ్యత ఎంత త్వరగా నిర్మూలించబడితే అంత త్వరగా దేశానికి ప్రయోజనం కలుగుతుంది. ఇందుకోసం సామాజిక దృక్పథాల్లో గణనీయమైన మార్పు రావాలి. కేవలం ప్రభుత్వ వ్యవస్థ మాత్రమే ఈ భావనను నిర్మూలించలేదు. సామాజిక కార్యకర్తలు, స్వచ్ఛంధ సంస్థలు ఈ విషయంలో ప్రముఖ పాత్ర నిర్వహించాల్సిన అవసరం వుంది.

**షెడ్యూల్డు కులాల వారి సమస్యలు**

సంపద పంపిణీలో, భూమి యాజమాన్యంలో అసమానతలు మనదేశంలో కుల సమస్య కొనసాగడానికి ప్రముఖ కారణమయ్యాయి. ప్రాచీన భారతదేశంలో సామాజిక, ఆర్థిక సంబంధాల మధ్య అసమానతలు అధిక స్థాయిలో ఉండేవి. తరతరాలుగా శ్రమించినప్పటికి, నిమ్నకులాల వారికి సేద్యం చేసిన భూమిపై 'యాజమాన్య హక్కు' లభించలేదు. వారంతా శ్రామికులుగా, కట్టు బానిసలుగా తమ జీవితాలు గడిపారు. గత 70 ఏళ్ళ కాలంలో ఈ స్థితి కొంత మెరుగు పడినా, వారి సాధారణ స్థితిగతులు ఇంకనూ అసంతృప్తికరమే.

షెడ్యూల్డు కులాల వారిలో సుమారు సగభాగం వ్యవసాయ కూలీలని గణాంకాలు చెప్తున్నాయి. మన దేశ జనాభాలో 18శాతము ప్రజలు షెడ్యూల్డు కులాల వారైతే మొత్తం వ్యవసాయ కూలీల్లో 1/3 వంతు ఈ కులాల వారే. వీరికి శ్రమకు తగిన ప్రతిఫలం కూలి రూపంలో అందచేయాలని రాజ్యాంగం సంకల్పించింది. ప్రభుత్వం కూడా భూమిని సమానంగా పునః పంపిణీ చేయడానికి భూసంస్కరణలు అమలు చేసింది.

గ్రామీణ ప్రాంతాల్లో అక్కడక్కడ షెడ్యూల్డు కులాల వారు శ్రమ దోపిడీకి లోనవుతున్నారు. ఈ దోపిడీ కొన్ని పర్యాయాలు అత్యాచారాలకు కూడా దారి తీస్తోంది. అతి చిన్న సమస్యల కారణంగా ఉద్రిక్తలకు లోనై అత్యాచారాలు జరిగినా దీని కారణాలు మాత్రం బలీయమైనవే. దృక్పథాల్లో మార్పులు తెచ్చుట ద్వారా ఈ పరిస్థితులను మెరుగుపరచ వచ్చు. అత్యాచారాలకు నివారించవచ్చు. అత్యాచారాలకు గురైనవారు రాజ్యాంగం ప్రసాదించిన చట్టబద్ధమైన హక్కుల

రక్షణ కోరడమూ, వీరు అత్యాచారాలకు తగిన విధముగా ప్రతిఘటించడమూ, ఆహ్వానించదగిన విషయాలే. విద్యాస్థాయి, ఉద్యోగం, ఆదాయం, పట్టణీకరణ భావనల ద్వారా ఈ వర్గాల ప్రజల్లో ఆత్మగౌరవ స్పృహ కాంక్ష పెరుగుతోంది. గత కాలంలో కుల వ్యవస్థను పెంచి పోషించిన సంప్రదాయాలు, సామాజిక సంస్థలు కాలక్రమేణా బలహీనమై పోతున్నాయి.

### షెడ్యూల్డు తెగల వారి సమస్యలు

షెడ్యూల్డు కులాల వారి స్థితిగతుల కన్న షెడ్యూల్డు తెగల వారి స్థితిగతులు మరీ దయనీయం. వీరు పురాతన పద్ధతులపై వ్యవసాయోత్పత్తికి పాటుపడేవారు. పర్వత ప్రాంతాలు, అటవీప్రాంతాలు, సుదూర ప్రాంతాల్లో జీవించే కులాల వారిని షెడ్యూల్డు తెగల వారని పిలుస్తున్నారు. కొన్ని తెగల వారు ఇంకనూ ఆహారాన్ని సేకరించుకునే స్థాయిలోనే జీవిస్తున్నారు. మైదనప్రాంతాల్లో జీవించే గిరిజనులు సాధారణ పనుల్లో నిమగ్నమై కాయకష్టం చేస్తే పర్వత ప్రాంతాల్లోని వారు అటవీ ఉత్పత్తుల సేకరణతో బాటు కొన్ని సంచార వ్యవసాయ పద్ధతులపై ఆధారపడి బ్రతుకులు వెళ్ళదీస్తున్నారు.

ఒక్కప్పుడు గిరిజనులు భూ యజమానులే. బ్రిటీషు వారి కాలంలో వారి అటవీ భూములన్నీ రక్షించబడ్డాయి. తరతరాలుగా భూమిపై, అడవిపై వారు అనుభవిస్తున్న హక్కులు మెల్లమెల్లగా తగ్గించబడ్డాయి. అడవులతో బాటు గిరుజనులకు ప్రాచీన కాలం నుండి కొనసాగిన వారి జీవన విధానం నాశనం చేయబడ్డాయి. మైదన ప్రాంతాల్లో గిరిజనేతరులు గిరిజన ప్రాంతాల్లోకి చొరబడ్డారు. వ్యవసాయ యోగ్యమైన భూభాగం చాలా మేరకు గిరిజనేతరుల హస్తగతమైంది. గిరిజనులు సేకరించిన, పండించిన వస్తువులను వ్యాపారులు అతి తక్కువ ధరలకు కొని వారిని మోసం చేసారు. ఋణదాతలు గిరిజనులను ఋణ గ్రస్తులను చేసారు.

స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఎన్ని చట్టాలు అమలు చేసినా గిరిజనుల భూములు అన్యాక్రాంతం అగుట తగ్గలేదు. కొందరు అధికారులు చట్టబద్ధంగాని చెల్లింపులు కోసం వారిని వేధిస్తారు. వారి జీవన పరిస్థితులు దయనీయంగా మారుతున్నాయి. అత్యధికులైన గిరిజనుల్లో

అక్షరాస్యతా శాతం 2 శాతము కన్నా తక్కువగా వుంది. రాజకీయ అధికారంలో భాగస్వామ్యాన్ని విస్తరించినా ప్రజా కార్యక్రమాల్లో వారి పాత్ర తక్కువగానే వుంది. వారి జీవన విధానంపై వారి ఆధిపత్యం కూడా తక్కువే.

షెడ్యూల్డు జాతులు, తెగల వారి జీవన స్థితిగతుల్లో మార్పు తేవడానికి క్రింది తక్షణ సంక్షేమ చర్యలు అవసరం.

1. అర్థవంతమైన భూసంస్కరణలు అమలు చేసి కౌలుదారీ చట్టాలను రూపొందించి అమలు చేయాలి.

2. గిరిజనులకు గల భూమి హక్కును, అటవీ ప్రాంతాలపై హక్కును, గుర్తించుటకు వీరి భూములు అన్యాక్రాంతం కాకుండా చేయాలి.

3. దేశాభివృద్ధిలో ఈ జాతులు, తెగల ప్రజలను భాగస్వాములను చేయాలి. వారిని సమిధులు చేయరాదు.

4. వీరి సంక్షేమానికై, అభివృద్ధికై విద్యా కార్యక్రమాలకు అత్యధిక ప్రాధాన్యత నివ్వాలి.

5. వీరి కోసం విద్యా సంస్థల్లో, ఉపాధి కల్పనలో రిజర్వేషన్ సౌకర్యాలను ఖచ్చితంగా అమలు చేయాలి.

6. ఉన్నతస్థాయి ఉద్యోగాల్లో కూడా వీరికి తగినంత ప్రాతినిధ్యం కల్పించాలి.

7. వీరి అభివృద్ధిని నిరోధించే వారిని, వారి ఎడ క్రూరంగా ప్రవర్తించే వారిని నిర్దాక్షిణ్యంగా శిక్షించాలి.

సమాజంలోని ప్రజలంతా సమానత్వ, సౌభ్రాతృత్వ విలువలను ఒంట పట్టించుకుంటే కులతత్వం, బలహీన వర్గాల వారి ఎడ అపరాధం చేయడం వారి అభ్యున్నతిని నిరోధించడం అనే దుష్కర్మలను క్రమక్రమంగా దూరం చేయవచ్చు.

## కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ వ్యవస్థలు

భారత రాజ్యాంగము కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ నిర్మాణాన్ని ఒకే పద్ధతిలో సూచించింది.

**కేంద్ర ప్రభుత్వము** కేంద్రములో రాష్ట్రపతి ప్రధాని, మంత్రిమండలి కార్య నిర్వాహణ శాఖగా, పార్లమెంటు శాసన విభాగంగా, సుప్రీం కోర్టు న్యాయశాఖగా ఏర్పాటయినాయి.

**రాష్ట్రపతి** భారత రిపబ్లిక్‌కు అధ్యక్షుడు భారత పౌరులలో ప్రధముడు. పార్లమెంటరీ ప్రభుత్వ సూత్రాలను అనుసరించి రాష్ట్రపతి ప్రధానిని, మంత్రిమండలి సభ్యులను నియమిస్తారు. వారి సలహా పైన తన అధికారాలు మరియు విధులను నిర్వహిస్తారు.

**రాష్ట్రపతి పదవికి పోటీ చేసే అభ్యర్ధికి అర్హతలు :** 1. భారతీయ పౌరసత్వము,
2. 35 సంవత్సరాల వయస్సు.

రాష్ట్రపతి పార్లమెంటు సభ్యులు కారు. రాష్ట్రపతిని ఎన్నుకునే నియోజకులను "ఎలొక్టరల్ కాలేజి" అంటారు. అందులోని ఓటర్లు :

1. పార్లమెంటు ఉభయ సభల్లో ఎన్నికైన అభ్యర్థులు
2. రాష్ట్ర శాసన సభల సభ్యులు.

పదవిలో వున్న రాష్ట్రపతిపై ఎటువంటి క్రిమినల్ చర్య తీసుకోవారు. ఆయనను నిర్భందించరాదు.

రాష్ట్రపతి పదవీ భాద్యతలను ప్రమాణ స్వీకారము చేయించే వ్యక్తి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి. రాష్ట్రపతిని పార్లమెంటు "మహాభియోగ తీర్మాను" ద్వారా పదవి నుంచి తొలిగించవద్దు. 14 రోజుల వ్యవధిలో రాష్ట్రపతికి ఒక నోటీసును పంపి తీర్మానాన్ని ప్రవేశపెట్టవచ్చు.

ఈ తీర్మానము ప్రవేశపెట్టడానికి ఆ సభలో కనీసము 1/4 వంతు సభ్యుల సంతకాలు తప్పనిసరిగా కావాలి.

అధికారాలు : 1. కార్యనిర్వాహణాధికారాలు

2. శాసన నిర్మాణాధికారాలు

3. అత్యవసర ఉత్తర్వులు జారీచేసే అధికారం

4. ఆర్థికాధికారాలు

5. న్యాయసంబంధిత అధికారాలు

ప్రధానమంత్రి లోకసభ నాయకుడు : సాధారణ ఎన్నికలు తరువాత లోక్‌సభలో మెజారిటీ పొందిన రాజకీయ పక్షము నాయకుడని రాష్ట్రపతి ప్రధానిగా నియమిస్తారు.

అధికార పార్టీకి ప్రధాని నాయకుడు పార్టీ యంత్రాంగము పై ప్రధానికి గల ఆధిపత్యము ఆయనను జాతీయ వ్యవహారాల్లో తిరుగులేని నాయకునిగా రూపొందిస్తాయి.

ప్రధానమంత్రి మంత్రి మండలి అధ్యక్షుడు. భారత రాజకీయ వ్యవస్థలో ప్రధాని ప్రాబల్యము విపరీతంగా పెరిగిపోయింది. దీనికి కారణము ప్రధాన మంత్రి మంత్రి మండలి అధ్యక్షుడు. ప్రభుత్వాధినేత, లోక్‌సభ నాయకుడు, అధికారపార్టీ అగ్రనాయకుడు అవటము విశేష అధికారాలు చెలాయిస్తాడు. లోక్‌సభలో మెజారిటీ పొందినంత కాలము భారత రాజకీయ వ్యవస్థలో మకుటము లేని మహారాజని వర్ణిస్తారు.

మంత్రిమండలి : ప్రధాన మంత్రి అధ్యక్షతన కేంద్రములో మంత్రిమండలి రాష్ట్రపతికి పదవీ బాధ్యతల నిర్వహణలో "సహాయ సలహాల" నివ్వటానికి ఏర్పడి పనిచేస్తుంది.

మంత్రి మండలి సభ్యులను రాష్ట్రపతి ప్రధాన మంత్రి సలహాపై నియమిస్తారు.

మంత్రి మండలి సభ్యుల నియామకంలోను, వారికి శాఖలు కేటాయించడంలోను, ప్రధాన మంత్రికి పూర్తి అధికారముంటుంది.

మంత్రులు మూడు రకాలుగా వుంటారు.

1. కాబినెట్ మంత్రులు

2. స్టేటు మంత్రులు

3. డిప్యూటి మంత్రులు

పార్లమెంటు : యూనియన్ పార్లమెంటు అంటే రాష్ట్రపతి పార్లమెంటు ఉభయ సభలు. మన పార్లమెంటును రెండు భాగాలుగా రూపొందించినారు

1. రాజ్యసభ (ఎగువ సభ)

2. లోక్ సభ (దిగువ సభ)

రాజ్యసభ : ఇది శాశ్వత సభ ఇందులో 250 మంది సభ్యులుంటారు. వీరిలో 238 మందిని వివిధ రాష్ట్రాల శాసన సభల నిష్పత్తికి ప్రాతినిధ్యము పద్ధతి ద్వారా ఎన్నుకుంటారు.

1. పోటీచేసే అభ్యర్థి 30 సం. నిండి వుండాలి.

2. భారతీయ పౌరుడై వుండాలి.

3. ఆదాయాన్ని పొందే ప్రభుత్వ ఉద్యోగి అయి ఉండరాదు.

ఇది శాశ్వత సభ, రద్దు చేయటానికి వీలు పడదు. సభ్యుల కాలపరిమితి 6 సంవత్సరాలు.

భారత ఉప రాష్ట్రపతి రాజ్యసభ చైర్‌మెన్. ఆయన సభకు అధ్యక్షత వహిస్తారు.

లోక్‌సభ : దీనిని దిగువ సభ అని అంటారు. దీని కాల పరిమితి 4 సం.రాలు.

లోక్‌సభకు పోటీ చేసే అభ్యర్థికి 1. 25 సంవత్సరాలు నిండియుండాలి. 2. కేంద్ర లేదా రాష్ట్ర ప్రభుత్వంలో ఆదాయముగల ఉద్యోగిగా వుండరాదు. ఇది సంవత్సరానికి రెండుసార్లు సమావేశము కావాలి. మధ్యకాలము 6 మాసాలకు మించరాదు.

**స్పీకరు :** సభా కార్యక్రమాలు నిర్వహించడానికి లోక్‌సభ ఒక స్పీకర్‌ను ఎన్నుకుంటుంది. లోక్‌సభ స్పీకరు అధికార పక్షానికి చెందిన అభ్యర్థి అయి వుంటాడు. (సాధారణముగా)

లోక్‌సభ కార్యక్రమాలను గౌరవప్రదముగా, ప్రశాంత వాతావరణములో నిర్వహించవలసిన బాధ్యత స్పీకరుపై వుంది. స్పీకరు ఓటు చేయరు. అయితే ఒక తీర్మానముపై ఓటు సమానంగా విభజితమయితే స్పీకరు తన నిర్ణయక ఓటును ఉపయోగిస్తారు.

**సుప్రీంకోర్టు :** భారత రాజకీయ వ్యవస్థలో సుప్రీమ్ కోర్టు అత్యున్నత న్యాయస్థానంగా పరిగణించబడుతుంది. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి సలహాపై రాష్ట్రపతి హైకోర్టు న్యాయమూర్తులను నియమిస్తారు.

**రాష్ట్రప్రభుత్వము :** భారత రాజ్యాంగము రాష్ట్ర స్థాయిలో కేంద్ర ప్రభుత్వ విధానాన్ని అనుసరించింది. రాష్ట్రానికి గవర్నర్ రాజ్యాంగ పరమైన అధిపతి. ఆయనకు సలహా సహాయాలను అందివ్వడానికి ముఖ్యమంత్రి అధ్యక్షతన మంత్రిమండలి ఉంటుంది.

**గవర్నర్ :** రాష్ట్ర గవర్నర్ ను ఐదు సంవత్సరాల పదవీకాలానికి రాష్ట్రపతి నియమిస్తారు. ఆ పదివికి కనీస **అర్హతలు**

1. 35 సం.రాలు నిండిన భారతీయుడై యుండాలి.

2. కేంద్ర రాష్ట్ర శాసన సభ్యుడై వుండరాదు.

3. ఆదాయం పొందే ఉద్యోగి అయి వుండరాదు.

**అధికారాలు, విధులు :** సాధారణ పరిస్థితులలో మంత్రి మండలి సలహాపై చెలాయిస్తారు.

ముఖ్యమంత్రిని నియమిస్తారు. బడ్జెట్ సమావేశములో ఉభయ సభల సంయుక్త సమావేశములో ప్రసంగిస్తారు.

**ముఖ్యమంత్రి - మంత్రిమండలి :** ముఖ్యమంత్రి రాష్ట్ర ప్రభుత్వానికి అధిపతి. మంత్రిమండలికి అధ్యక్షుడు. రాష్ట్ర రాజకీయాలలో ముఖ్యమంత్రి అత్యంత ముఖ్యమైనది.

ముఖ్యమంత్రిని గవర్నర్ నియమిస్తారు. శాసన సభకు ఎన్నికలు జరిగిన తరువాత మెజారిటీ పార్టీ నాయకుడ్ని గవర్నర్ ముఖ్యమంత్రిగా నియమిస్తారు. రాష్ట్ర మంత్రిమంజలికి - గవర్నర్‌కు ముఖ్యమంత్రి సారధిలా వ్యవహరిస్తారు. ముఖ్యమంత్రి శాసనసభా నాయకుడు.

**మంత్రిమండలి :** రాష్ట్రములో గవర్నరు కు సలహా ఇవ్వడానికి ముఖ్యమంత్రి అధ్యక్షతన మంత్రి మండలి వుంటుంది.

ముఖ్యమంత్రి సలహాపై గవర్నర్ మంత్రులను నియమిస్తారు. మంత్రిమండలి శాసనసభకు సమిష్టి భాద్యత వహిస్తుంది.

**స్పీకరు :** సభా కార్యక్రమాలను నిర్వహించడానికి ఒక స్పీకరును శాసన సభ ఎన్నుకుంటుంది. సభా కార్యక్రమాలు జరగడానికి కనీసం పదోవంతు సభ్యులు హాజరయి వుండాలి.

**హైకోర్టు :** రాజ్యాంగము రాష్ట్రానికి ఒక ఉన్నత న్యాయస్థానాన్ని ఏర్పాటు చేసింది. దాన్నే రాష్ట్ర హైకోర్టు అంటారు.

హైకోర్టు ప్రధాన న్యాయమూర్తులను, ఇతర న్యాయమూర్తులను రాష్ట్రపతి నియమిస్తారు. వీరి పదవీ విరమణ వయస్సు 52 సంవత్సరాలు. వీరిని ఒక రాష్ట్రమునుండి మరొక రాష్ట్రానికి రాష్ట్రపతి బదిలీ చేయవచ్చు.

## భారత రక్షణ దళాలు - పౌర అధికారాలు - ఎన్.సి.సి.

భారత రక్షణ దళాల సుప్రీమ్ కమాండర్ రాష్ట్రపతి. రక్షణ మంత్రి అన్ని విషయాలకు బాధ్యత వహిస్తారు. భారత రక్షణ మంత్రిత్వ శాఖ రక్షణ దళాల పరిపాలన మరియు ఆపరేషన్ విధులు చూస్తుంటుంది.

భారత రక్షణ దళాలు మూడు (3) శాఖలుగా వుంటుంది.

1. ఆర్మీ 2. న్యావీ 3. ఎయిర్ ఫోర్స్

భారత రక్షణ మంత్రిత్వ శాఖపై మూడు దళాలపై ఆధిపత్యము వహిస్తూ పై మూడింటి మధ్య సన్నిహిత సంబంధాలు వుండేటట్లు చూస్తుంది.

ప్రభుత్వ పర్వమైన నిర్ణయాలు అమలు జరిగేటట్లు చూస్తుంది. పార్లమెంటు రక్షణ దళాలలకు కావలసిన ఆర్థిక వసతులు వనకూరేటట్లు చూస్తుంది.

ఆర్మీ : ఇది ఐదు (5) కమాండ్స్‌గా వ్యవస్థీకరించారు.

1. తూర్పు, 2. ఉత్తర, 3. పడమర, 4. దక్షిణ మరియు 5 కేంద్ర కమాండ్

ప్రతి విభాగానికి లెఫ్టినెంట్ జనరల్ హోదా ఉన్న జనరల్ ఆఫీసర్ కమాండింగ్ కమాండ్ చేస్తారు.

పై ఐదు (5) కమాండ్స్ ఏరియాస్ మరియు సబ్ ఏరియాస్‌గా విభజించి ఉంటుంది. ప్రతి ఏరియాను మేజర్ జనరల్ హోదాలో జనరల్ ఆఫీసర్ కమాండింగ్ కమాండ్ చేస్తుంటారు. ప్రతీ సబ్ ఏరియాను బ్రిగేడియర్ కమాండ్ చేస్తుంటారు.

నౌకాదళము (న్యావీ) : భారత న్యావీని మూడు (3) కమాండ్స్‌గా వ్యవస్థీకరించారు.

1. వెస్టర్న్ నావెల్ కమాండ్ - ముంబాయి

2. ఈ(స్టర్న్ నావెల్ కమాండ్ - విశాఖపట్నము

3. సదరన్ నావెల్ కమాండ్ - కొచ్చిన్

భారత న్యావి రెండు యుద్ధ నావల సమూహముగా వుంటాయి.

1. వెస్టర్న్ యుద్ధ నావల సమూహము.

2. ఈస్టర్న్ యుద్ధ నావల సమూహము

రెండవది 18-11-1971 లో స్థాపించినారు.

**ఎయిర్‌ఫోర్సు - (వాయు దళాలు)** : భారత ఎయిర్ ఫోర్సులు ఏడు (7) కమాండ్స్‌గా వ్యవస్థీకరించారు.

1. వెస్టర్న్ (ఉత్తర) ఎయిర్ కమాండ్

2. సెంట్రల్ (కేంద్ర) ఎయిర్ కమాండ్

3. ఈస్టర్న్ (తూర్పు) ఎయిర్ కమాండ్

4. ట్రైనింగ్ (శిక్షణ) కమాండ్

5. మెయింటెనెన్స్ (సంరక్షణ, పోషణ) కమాండ్

6. సౌత్, వెస్టర్న్ (దక్షిణ, పడమర) కమాండ్ మరియు

7. సదరన్ (దక్షిణ) కమాండ్

టెరిటోరియర్ ఆర్మీ : ఇందులో 18 సంవత్సరాల నుండి 35 సంవత్సరాల లోపు వున్న ఉత్సాహక వ్యక్తులను భర్తీ చేస్తారు. మాజీ సైనికుల పిల్లలకు వయోపరిమితి సడలింపు ఉంటుంది. టెరిటోరియల్ ఆర్మీ పౌరులు స్వల్పకాలిక మిలటరీ పద్ధతిలో శిక్షణ పొందుతారు. కనుక వీరు అవసరము. అత్యవసరము ఉన్నప్పుడు ఆయుధాలతో దేశాన్ని రక్షిస్తారు.

శిక్షణాకాలములో మరియు విధులు నిర్వర్తించునపుడు మాత్రమే జీతభత్యాలు ఇస్తారు.

**నేషనల్ క్యాడెట్‌కార్ప్స్ : (యన్.సి.సి.)**

ఇందులో పాఠశాల మరియు కళాశాల విద్యార్థి, విద్యార్థినులు చేరుతారు.

**ఉద్దేశ్యము** : యువకులలో సౌశీల్యము మరియు సాహసాన్ని పెంపొందించడానికి.

2. రక్షణ దళాలలో చేరడానికి కుతూహలాన్ని పెంపొందించడానికి.

3. అత్యవసర పరిస్థితులలో యువకుల సేవలను వాడుకొని దేశాన్ని రక్షించుకోవడము.

కనుక ఇది ముఖ్యంగా విద్యాపరంగాను మరియు యువకులలో దేశ రక్షణను కాపాడుటలోను ప్రాముఖ్యత వహిస్తుంది. పోలీసులోను, రక్షణ దళాలలోను భర్తీ చేయునపుడు యన్.సి.సి. సర్టిఫికెట్ ఉన్న అభ్యర్థులకు తగిన ప్రాముఖ్యత నిస్తారు.

యన్.సి.సి. మూడు (3) విభాగములుగా వుంటుంది.

1. సీనియర్ విభాగము.
2. జూనియర్ విభాగము
3. బాలికల విభాగము

రక్షణ దళాలు ముఖ్యంగా దేశ రక్షణలో ముడిపడి యుంటాయి.

అత్యవసర పరిస్థితులలో దేశములో కాని, ఏదైనా ప్రాంతములో కాని ప్రజారక్షణలో విధులు నిర్వర్తిస్తుంటాయి.

అంతరంగీక భద్రతా వ్యవహారాలు నిర్వరిస్తాయి. ఏదైనా రాష్ట్రములోని పోలీసులతో కాని విషయములలో రక్షణ దళాలు తల దూరుస్తాయి.

## జిల్లా, మండల మరియు గ్రామ పరిపాలన

**కలెక్టరు** : జిల్లా పరిపాలన అధిపతి కలెక్టరు. జిల్లాలోని అధికారులందరూ కలెక్టరు పర్యవేక్షణ క్రింద పనిచేస్తారు. ప్రతి మండల పరిషత్‌ను కలెక్టరు సంవత్సరానికి ఒకసారి తనిఖీ చేసి నివేదికను ప్రభుత్వానికి సమర్పించును. జిల్లా పరిషత్‌లో కలెక్టరు సభ్యుడు. ప్రభుత్వ గ్రాంట్లను వివిధ మండల ప్రజాపరిషత్‌ల మధ్య కేటాయించును.

**జిల్లా ప్రజాపరిషత్ :**

ఆంధ్ర ప్రదేశ్‌లో 22 జిల్లా ప్రజాపరిషత్‌లున్నాయి. ఇందులో మూడు భాగాలున్నాయి.

1. జిల్లా ప్రజాపరిషత్
2. జిల్లా ప్రజా పరిషత్ ఛైర్మన్
3. స్థాయి సంఘాలు

**సభ్యులు :**

1. జిల్లా ప్రజా పరిషత్ ఛైర్మన్
2. మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు
3. జిల్లాలో మండల ప్రజా పరిషత్ లో సభ్యత్వము కలిగిన విధాన సభ సభ్యులు
4. జిల్లాలోని మండల పరిషత్‌లో సభ్యులైన పార్లమెంటు సభ్యులు
5. మత లేక బాష పరంగా అల్ప సంఖ్యాక వర్గాలకు చెందిన ఎన్నుకోబడిన సభ్యుడు.

### జిల్లా పరిషత్ ఛైర్మన్ :

జిల్లా పరిషత్‌కు ఒక అధ్యక్షుడు . మరొక ఉపాధ్యక్షుడు ఉంటారు. పోటీ చేసే అభ్యర్థి 21 సంవత్సరాలు నిండిన వాడై వుండాలి. జిల్లాలోని 18 సంవత్సరాలు నిండిన ఓటర్లు అంతా కలిసి పార్టీ ప్రాతిపదికపై ప్రత్యక్షంగా జిల్లా ప్రజా పరిషత్ అధ్యక్షుణ్ని ఎన్నుకుంటారు. రాష్ట్రములో 22 జిల్లా ప్రజాపరిషత్ అధ్యక్ష పదవుల్లో 9 రిజర్వు చేసినారు. వీరి పదవీ కాలము 5 సంవత్సరాలు.

### అధికారములు :

1. జిల్లా స్థాయిలో ఉండే అనధికారులలో పరిషత్ ఛైర్మన్‌దే ప్రథమ స్థానము. ఛైర్మన్ గొప్ప హోదా, పలుకుబడి, అధికారము వున్న వ్యక్తి.
2. జిల్లా రాజకీయాలలోనే కాక రాష్ట్ర రాజకీయాలలో ప్రముఖ పాత్ర వహించును.
3. జిల్లా పరిషత్‌ను సమావేశ పరచి అధ్యక్షత వహించును.
4. జిల్లా ప్రజా పరిషత్‌ను మూడు నెలలకొకసారి అయినా ఏర్పాటు చేయాలి.
5. జిల్లా సెలక్షన్ కమిటీ ఎంపిక చేసే జాబితాల నుంచి జిల్లా క్యాడరు ఉద్యోగులను నియమించే అధికారముంది.
6. ప్రభుత్వము ఇతర వ్యవస్థల మధ్య ఉత్తర ప్రత్యుత్తరాలు ఛైర్మన్ ద్వారానే జరుగుతాయి.

### మండల అభివృద్ధి అధికారి

మండల ప్రజాపరిషత్‌లను ఏర్పాటు చేసిన తర్వాత సమితి అభివృద్ధి అదికార పదవి రద్దు చేసి మండల అభివృద్ధి అధికారి పదవి ఏర్పాటు చేయడము జరిగింది. మండల ప్రజాపరిషత్‌లో మండలాధ్యకుని తర్వాత మండల అభివృద్ధి అధికారి ముఖ్యుడు. మండలములో చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలన్నింటికి యమ్.డి.ఓ. భాద్యత వహించును. మండలములోని వివిధ స్థాయిలలోని ఉద్యోగులపై పర్యవేక్షణ నియంత్రణ చేస్తాడు. మండల ప్రగతి ఇతని పరిపాలనా, శక్తి సామర్థ్యాలు, కార్యదక్షత పైనే ఆధారపడి వుంటాయి.

**మండల అధ్యక్షుడు :**

మండల ప్రజాపరిషత్‌కు పోటీచేసే వ్యక్తి 21 సం.రాలు నిండి వుండాలి. మండల ప్రాంతములోని 18 సం.రాలు నిండిన ప్రతి వ్యక్తి అధ్యక్షున్ని ఎన్నుకుంటారు. పదవీ కాలము 5 సంవత్సరాలు. సాధారణముగా ప్రతి మూడు నెలలకు ఒకసారి సమావేశము జరపాలి.

**అధికారము :**

1. సమావేశానికి అధ్యక్షత వహించును.
2. మండల స్థాయిలో ప్రాధమిక పాఠశాల ఉపాధ్యాయులకు నియమించు అధికారము కలదు.
3. యమ్.డి.ఓ. మీద ఇతర మండల మంత్రాంగము మీద పాలనాయుత్తమైన నియంత్రణ చేయును.

**గ్రామ అభివృద్ధి అధికారి**

గ్రామ అభివృద్ధి అధికారికి పూర్వము గ్రామస్థాయి ఉద్యోగి అని పేరు. గ్రామ సేవకి అని కూడా అంటారు. గ్రామీణ స్థాయిలో అన్ని అభివృద్ధి శాఖలకు సంబంధించిన ఉద్యోగిగా సమాజాభివృద్ధి కార్యకర్తగా, విస్తరణ కార్యకర్తగా, నిపుణుడుగా గ్రామ అభివృద్ధి అధికారి అనేక విధులను నిర్వహిస్తాడు. ఇతను మండలం నుండి ప్రజలకు సమాధానం అందించే వార్తాహరుడు. ప్రజలకు ప్రభుత్వానికి మధ్య సంబంధము ఏర్పరిచే అనుసంధాన కర్త.

**నియామకము :**

1. ఈ పదవికి ఇంటర్మీడియట్ విద్యార్హత కలిగియుండాలి.
2. గ్రామీణ అభివృద్ధి అధికారులను ఆంధ్ర ప్రదేశ్ పబ్లిక్ సర్వీసు కమీషన్ ఎంపిక చేస్తుంది.
3. జిల్లాలో వుండే ఖాళీలను సర్వీస్ పోటీ పరీక్ష ద్వారా ప్రతిభావంతులను ఎంపిక చేస్తుంది.
4. ప్రతీ గ్రామీణ అభివృద్ధి అధికారి 5 నుండి 10 గ్రామాలు గల సర్కిల్ లో పని చేస్తాడు.

**శిక్షణ :** వీరికి ఒక సంవత్సర కాలము శిక్షణ ఇవ్వబడుతుంది. శిక్షణ కేంద్రాలు.

1. బాపట్ల, 2. శ్రీకాళహస్తి, 3. సామర్లకోట, 4. రాజేంద్రనగర్.

**విధులు :**

1. వ్యవసాయానికి సంబంధించిన విధులు
2. విద్యా విషయక విధులు
3. పరిపాలనా సంబంధమైన విధులు
4. ప్రగతి శీలక విధులు
5. సంకీర్ణ విధులు

**గ్రామ సభ :** ప్రతి గ్రామ పంచాయితీలో ఒక గ్రామ సభ వుంటుంది. గ్రామానికి సంబంధించిన ఎన్నికల జాబితాలో ఓటరులుగా నమోదు అయిన వ్యక్తులందరు గ్రామ సభ్యులుగా వుంటారు. ప్రతీ గ్రామ సమావేశానికి సర్పంచ్, అతను లేనప్పుడు ఉప సర్పంచ్ అధ్యక్షత వహిస్తాడు.

**సర్పంచ్ :**

ప్రతి గ్రామ పంచాయితీకి ఒక సర్పంచ్, ఒక ఉప సర్పంచ్ ఉంటారు. సర్పంచ్‌ను గ్రామములోని ఓటర్లు ప్రత్యక్షముగా ఎన్నుకుంటారు. పదవీకాలము 5 సంవత్సరములు. ప్రత్యక్షంగా ఎన్నికైన సర్పంచ్‌పై అవిశ్వాస తీర్మానము ద్వారా తొలిగించే హక్కు సభ్యులకు లేదు. అయితే అధికార దుర్వినియోగము చేసిన, విధులను చట్టబద్దంగా నిర్వహించకబోయినా సర్పంచ్‌ను సస్పెండ్ లేక తొలగించే అధికారము పంచాయితీ రాజ్య కమీషనరుకు వుంది.

పంచాయితీ రెండు రకాలు :

1. **మేజర్ పంచాయితీలు :** వీటికి 5000 వేల కంటే ఎక్కువ జనాభా 10,000 వేల రూపాయల కంటే ఎక్కువ ఆదాయము ఉంటుంది.
2. **మైనర్ పంచాయితీలు :** 5వేలు లోపు జనాభా, 10,000 వేలు కంటే తక్కువ ఆదాయం గలవి.

## ఆధునిక ప్రజాస్వామ్య సమాజంలో పోలీసు శాఖ పాత్ర

ఆధునిక సమాజములో పోలీసు పాత్ర ప్రాధాన్యత సంతరించు కొన్నది. మారుతున్న జన జీవన విధానాలు, సమకాలీన సమస్యలు, పోలీసు వృత్తికి ఒక సవాలు వంటిది. వాటిని ఎదుర్కొనడములో పోలీసులు నిర్వహిస్తున్న పాత్ర అద్వీతమైనది.

మారుతున్న ప్రపంచంలో పోలీసుల విధులు, వారి అధికార పరిధులు విస్తరిస్తున్నాయి. శాంతి భద్రతల పరిరక్షణ, నేర నివారణ, విచారణ, ప్రజా సంరక్షణ మొదలగునవి పోలీసుల కున్న విధులలో కొన్ని, తమ విధి నిర్వహణలో ప్రాణాలను సైతము లెక్క చేయని పోలీసుల గుండె నిబ్బరము, అచంచలమైన ఆత్మ విశ్వాసము, అద్వితీయమైన ధైర్య సాహసాలు ప్రపంచములోని ఏ పోలీసులకు తీసిపోనివి. పైగా అందరికి మార్గదర్శకమైనవి కూడా.

పోలీసుల ముఖ్య విధి ప్రజా రక్షణ, ప్రజలకు ప్రభుత్వముపై విశ్వాసాన్ని కలిగించి ప్రజాపాలన సాఫీగా సాగేటట్లు చేయడమే పోలీసుల ప్రధమ కర్తవ్యం. పవిత్ర ధర్మము.

శాంతి భద్రతల పరిరక్షణకు, నేరనివారణకు పోలీసులకు అన్ని రకాల అధికారాలు ఇవ్వబడ్డాయి. తమకున్న అధికారాలతో పోలీసులు తమ పరిధిలోని ప్రాంతాలలో తమ విధులను అవిఘ్నంగా నిర్వహించవచ్చు. అయితే ఈ అధికారాలను ఉపయోగించేటప్పుడు కొంత విచక్షణ, మానవతా దృష్టి కూడా పోలీసులకు ఎంతో అవసరము. ఎందుకంటే పోలీసు కూడా సమాజములోనే మనిషే. మనిషి బాధను అర్థము చేసుకొని, సంయమనాన్ని పాటించి, విజ్ఞతతో వ్యవహరిస్తారు మన పోలీసులు. ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటూ మానవతా తత్వాన్ని అలవరచుకున్నారు. విలువ కట్టలేని మనిషి ప్రాణాన్ని నిలబెట్టడానికి తన ప్రాణాన్ని ధారపోయడానికి కూడా వెనుకాడడు.

అకుంఠిత దీక్షా భావముతో వృత్తికి అంకితమైన మన పోలీసులకు కొన్ని క్రొత్త సమస్యలు కూడా ఎదురవుచున్నవి. దేశములో పెరుగుతున్న నేరాల సంఖ్య పోలీసుల బాధ్యతలను మరలా

చెప్పకనే చెప్తున్నది. దోపిడీలు, ధమనకాండలు, నక్సలిజం, ఉగ్రవాదము పెచ్చు మీరు తున్నాయి. జాతి మనుగడకు వాటిని కూకటివేళ్లతో సహా పీకి వేయడము తప్పనిసరి. ఆ విధి నిర్వహణలో మన రాష్ట్ర పోలీసులు, పంజాబు పోలీసులు దేశములో అగ్ర స్థానములో నిలిచారు. కరుడుగట్టిన ఉగ్రవాదులను అణచుటలో కూడా మానవత్వాన్ని ప్రదర్శిస్తున్న మన పోలీసులకు ఎవరు సాటి రాగలరు. ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొని భారత జాతి రక్షణకు పూనుకున్నారు. అనితర సాధ్యమైన వాటిని సాధించుట మన పోలీసులకు వెన్నతో పెట్టిన విద్య.

విధి నిర్వహణలో పోలీసులకు న్యాయ వ్యవస్థకు మధ్య కొంత సంఘర్షణ తప్పడము లేదు. నేరస్థులను పోలీసులు ధైర్యంగా ఎదుర్కొని బంధించినా, ప్రజలు సహకరించక పోవడము వలన వారి నేరాలను చాలా సంధర్భములలో ఋజువు చేయలేక పోతున్నారు. ఇది వ్యవస్థ లోపమే కాని పోలీసుల అసమర్థత కాదు. నిజ నిర్ధారణలో అడుగడుగునా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అయినా సరే మొక్కవోని ఆత్మ విశ్వాసంతో ముందుకు సాగిపోతున్నాడు పోలీసు.

## ఆంధ్రప్రదేశ్ స్పెషల్ పోలీసు యొక్క పాత్ర

ఈ యొక్క దళము వాస్తవపు మిలటరీ దళము. ఐతే ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక పోలీసుగా వ్యవహరించబడుతున్నది. దీని యొక్క ముఖ్య పాత్ర ఏమనగా? శాంతి భద్రతలను కాపాడుటకు చట్టమును అమలు పరచుటలో స్థానిక పోలీసులకు సహాయకారిగా ఉండుట.

ఈ దళము అల్లరిచేయు గుంపులను చెదరగొట్టుట, ప్రభుత్వ సామగ్రికి, ముఖ్యమైన వ్యక్తులకు, ప్రకృతి వైపరీత్యములయందు ప్రజలకు రక్షణ కలిగించుట, తీవ్రవాదుల చర్యలను అరికట్టుట, స్మగ్లరులను నిరోధించు దళములకు సహకరించుట మొదలయిన విధులను నిర్వర్తించును.

ఈ యొక్క దళములను దేశ భద్రతకు కూడా నియమించెదరు. వీరు ఇతర రాష్ట్రములందు ఆ రాష్ట్ర పోలీసు సహాయకారిగాను మరియు సైనికుల సహాయముతో దేశ సరిహద్దులను కాపాడు విధులు నిర్వర్తించెదరు. పై విధులు నిర్వహించుటకు ఈ యొక్క దళమును కంపెనీలుగా, ప్లటూన్లుగా, సెక్షన్లుగా, డి.జి.పి. గారు విభజించి రాష్ట్రములో ఎచ్చటనైనను నియమించెదరు. ఈ యొక్క దళము విధులు నిర్వహించునపుడు సంబంధిత జిల్లా పోలీసు సూపరింటెండెంటు గారి అధికారము క్రింద ఉందురు. కాని వీరి పరిపాలన వ్యవహారములు, మరియు కట్టుబాట్లు వారి అధికారుల క్రిందనే ఉండును.

### ఆర్గనైజేషన్ ఆఫ్ ఫోర్స్ :

ఎ.పి.యస్.పి. యొక్క వ్యవస్థీకరణ ప్రస్తుతము రాష్ట్రమునందు 13 ఏ.పి.యస్.పి. పటాలములు కలవు. ఈ మొత్తము దళములు ఒక ఐ.జి.పి. గారి ఆధ్వర్యములో ఉండును. ప్రస్తుతము వారిని ఐ.జి.పి., ఎ.పి.యస్.పి. పటాలములుగా వ్యవహరింతురు. మొత్తము పటాలములను 3 భాగములుగా విభజించి ఒక్కొక్క భాగము ఒక డి.ఐ.జి. గారి ఆధ్వర్యములో

ఉండును. వీరు ఎ.పి.యస్.పి. యొక్క పరిపాలన విధులు నిర్వహణ యందు ఐ.జి.పి. గారికి సహాయకారులుగా ఉందురు. అయితే ఐ.జి.పి. గారు డి.ఐ.జి. గారు వీరందరు డి.జి. మరియు ఐ.జి.గారి ఆధ్వర్యములో ఉందురు.

ప్రతి పతాలము ఒక శాసించు అధికారి క్రింద ఉండును. వారు యస్.పి. యొక్క స్థాయిని పొంది ఉండును. వారినే కమాండెంట్ అందురు. ప్రతి పతాలమునకు ఒక హెడ్‌క్వార్టర్సు కంపెనీ మరియు 7 లేక 8 యాక్టివ్ కంపెనీలు ఉండును. వీటి నిర్వహణ కమాండెంట్ గారికి ఒక అదనపు దళాధిపతి గారు సహాయకారిగా వుండును. వీరు అడిషనల్ యస్.పి. గారి హోదాలో ఉందురు. మరియు 3 లేక 4గురు సహాయ దళాధిపతులు ఉందురు. వీరు డి.యస్.పి. స్థాయి కలిగివుందురు. అదనపు దళాధిపతిగారు హెడ్‌క్వార్టర్స్ కంపెనీ పరిపాలన వ్యవహారములు క్రమశిక్షణ మరియు శిక్షణను నిర్వహించుచూ పతాలము యధావిధిగా జరుగు కార్యక్రమముల యందు కమాండంట్ గారికి సహాయకారిగా ఉండును. సహాయదళాధిపతులు 2 లేక మూడు కంపెనీలకు ఒకరు చొప్పున ఉందురు. వీరు కంపెనీ పరిపాలన, క్రమశిక్షణ మరియు శిక్షణలను పర్యవేక్షించెదరు.

### హెడ్‌క్వార్టర్స్ కంపెనీ :

క్రింద కనపరచిన గ్రూపులన్నియూ కలసి హెచ్.క్యూ. కంపెనీగా వ్యవహరింతురు.


1. కంపెనీ హెడ్ క్వార్టర్స్
2. గ్యారిజన్ ప్లటూన్ (భద్రతా దళము)
3. క్వార్టర్ మాస్టర్ గ్రూపు
4. ట్రైనింగ్ గ్రూపు
5. వాహన శాఖ గ్రూపు
6. బ్యాండు ప్లటూన్
7. టియర్ గ్యాస్ ప్లటూన్

హెచ్.క్యూ కంపెనీ నందు ఆర్.ఐ.లు. 4గురు, ఆర్.యస్.ఐ.లు 6గురు సీనియర్ ఏ.ఆర్.యస్.ఐ. ఒకరు, ఏ.ఆర్.యస్..ఐ.లు 12 మంది హెచ్.సి.లు 61 మంది, పి.సీ.లు 100 మంది, కుక్కలు 4గురు, మొత్తము 188 మంది ఉందురు.

యాక్టివ్ కంపెనీ :

యాక్టివ్ కంపెనీ నందు ఆర్.ఐ. 1, ఆర్.యన్.ఐ. -3, ఏ.ఆర్.యస్.ఐ.-4, హెచ్.సి.-27, పి.సి.-90, కుక్కలు - 3 మొత్తం 128 మంది ఉందురు.

యాక్టివ్ కంపెనీ నందు ప్రతీ కంపెనీ మూడు ప్లటూన్స్, ఒక కంపెనీ హెడ్ క్వార్టర్స్‌గా ఉండును. ఒక్కొక్క ప్లటూన్ 3 సెక్షన్‌లుగా ఉండును. ఒక ప్లటూన్‌కు ఆర్.యస్.ఐ.-1, వె.ఆర్.యస్.ఐ.-1, హెచ్.సి. - 8, పి.సి.-27, కుక్క - 1 మొత్తం ముప్పయి ఎనిమిది మంది ఉందురు. ఆర్.ఐ. -1, ఏ.ఆర్.యస్.ఐ.-1, హెచ్.సి.-3 పి.సి. - 9, మొత్తం 14 మంది కంపెనీ హెడ్‌క్వార్టర్స్ నందు విధులు నిర్వహించుచుందురు.


ఆంధ్ర ప్రదేశ్ ప్రత్యేక పోలీసు పరిపాలక పటము
ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీసు
డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీసు
డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీసు
డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీసు
కమాండెంట్ 1వ పటాలము యూసఫ్‌గూడ హైదరాబాద్
కమాండెంట్ సి.పి.యల్ అంబర్‌పేట హైదరాబాద్
కమాండెంట్ 7వ పటాలము నిజామాబాద్
కమాండెంట్ 8వ పటాలము కొండాపూర్ హైదరాబాద్
కమాండెంట్ 2వ పటాలము కర్నూలు
కమాండెంట్ 9వ పటాలము నెల్లూరు
కమాండెంట్ 10వ పటాలము బీచుపల్లి మహబూబ్‌నగర్
కమాండెంట్ 11వ పటాలము ద్రాక్షాపేట కడప
కమాండెంట్ 12వ పటాలము నాగార్జునసాగర్
కమాండెంట్ 3వ పటాలము కాకినాడ
కమాండెంట్ 4వ పటాలము వరంగల్
కమాండెంట్ 5వ పటాలము చింతలవలస విజయనగరం
కమాండెంట్ 6వ పటాలము మంగళగిరి గుంటూరు
కమాండెంట్ 13వ పటాలము బెల్లంపల్లి ఆదిలాబాద్
అడిషనల్ కమాండెంట్
అసిస్టెంట్ కమాండెంట్
అసిస్టెంట్ కమాండెంట్
అసిస్టెంట్ కమాండెంట్
అసిస్టెంట్ కమాండెంట్
రెండు లేక మూడు కంపెనీలు
కంపెనీ కమాండర్ (ఓ.సి.)
1 ప్లటూన్ కమాండర్
2 ప్లటూన్ కమాండర్
3 ప్లటూన్ కమాండర్
సెక్షన్ కమాండర్
సెక్షన్ కమాండర్
సెక్షన్ కమాండర్
ఎ.ఆర్.యస్.ఐ. / హెచ్.సి.

# Human Behaviour

# హ్యూమన్ బిహేవియర్

## మానవ నడత, ప్రవర్తన

**గుంపులు, మనోవికాసాలు పరివర్తన పై పరివేష్టనము (ఎన్విరాన్‌మెంట్) ప్రభావము**

ప్రతి పోలీసు, అధికారులు మానవ నడత వారి ప్రవర్తనా నియమాలను తెలుసుకొని అర్థము చేసుకోవాలి. ఎందుకంటే సమాజము వివిధ రకాలైన నేరాలు చేస్తుంటారు. నేరాలకు పాల్పడే వారి యొక్క నడవడికలు వేరు వేరు సమయాల్లో వేరుగా వేరుగా ఉంటాయి. సమాజంలో వివిధ రకాలైన మనుషులు వివిధ రకాల బుద్దులతో వుంటారు. కనుక వారి కదలికలను తెలుసుకోవాలి.


మానవ నడవడిక నియమావళి ప్రవర్తనా వారు ఉండే, చేసే వాతావరణ చర్యలకు అనుగుణంగా వుంటాయి.

1. మనిషి చేసే ప్రతి ప్రేరణకు ఒక కారణముంటుంది.
2. మనిషి నడతకు ఉద్దేశము ఉత్తేజము వుంటుంది.
3. మనిషి నడతకు ఫలిత సాధింపు చర్యగా వుంటుంది.

ప్రతి మనిషి నడవడిక ఈ క్రింది విధంగా వుంటుంది.

చేసే పని ఎంత సులభమైనది కాని, క్లిష్టమైనది కాని, ఫలితము మాత్రం సాధించాలి అని వుంటుంది. ఆ ఫలితము సాధించడానికి ఒక కారణమంటూ వుండాలి. ఉదాహరణకు ఆ పని ఎందుకు చేయాలి, నేనే చేస్తే నాకేమి వస్తుంది. ఏమి ఇస్తావు. నాకేమి లాభం అని వుంటుంది. అదే విధంగా ఆ ఫలితము సాధించడానికి ఒక అవసరమూ వుండాలి. అంటే ఏదైనా ఒక ఫలితము సాధించడానికి ఒక కారణము ఒక అవసరము వుండి తీరాలి. ఆ కారణము వల్ల అవసరము తీరలేదంటే ఆ మనిషి ఉద్రిక్తకు లోనవుతాడు.

ఉదాహరణకు ఒక వ్యక్తి దప్పికతో వున్నాడు అతని నడవడిక ప్రవర్తన మనస్సు నీరు త్రాగాలనుకుంటాడు. అతని దప్పిక ఒక గ్లాసుడు నీటితో తీరకపోతే అతని ప్రవర్తన వేరే విధంగా వుంటుంది. లేదంటే అవసరం తీరే వరకు వుంటుంది అంటే రెండవ గ్లాసు నీరు కూడా త్రాగుతాడు.




పై పటము ద్వారా వ్యక్తి యొక్క ప్రేరణ ఫలితముతో ముడి పడి వుంటుంది.

ఇదే చర్య అందరిపై వుంటుంది. సమాజంలో ప్రజలు వివిధ రకాలుగా వుంటారు. వారి వ్యక్తిగత విషయాలు కూడా అలాగే వుంటాయి. వారి విలువలు కూడా వేరు వేరుగా వుంటాయి. అవసరాలు, కోరికలు కూడా ఒక వ్యక్తిలో వేరు వేరుగా వుంటాయి. ప్రేరణ అనేది అవసరాన్ని బట్టి వుంటుంది.

ఉదాహరణకు ఒక పోలీసు ఆఫీసరు ట్రాఫిక్ విధులలో ఒకరోజు ఒక ఆర్డరు మరియొక రోజు ఇంకొక ఆర్డరు వేస్తాడు. హింసాత్మక చర్యలుగా వుంటే అతని ఆర్డరు ఒక విధంగాను, మామూలుగా వుంటే మరొక విధంగాను ఆర్డర్లు వుంటాయి. అంటే స్వాతంత్ర్యదినోత్సవ రోజు, రిపబ్లిక్ రోజు, ఏదైనా ముఖ్యులు వస్తున్నప్పుడు ఆ ట్రాఫిక్‌లో ప్రజలు తప్పు చేస్తే ఆ ఆఫీసరు శిక్ష వేస్తాడు. మామూలు రోజుల్లో నోటితో మందలించి వదిలేస్తాడు. అంటే ఆఫీసరు అవసరము, కోరిక, ఉద్రిక్తత, ఉద్వేగము వేర్వేరు సమయాల్లో వేరుగా వుంటాయి. అలాగే మామూలు మనిషి కూడా అంటే వ్యక్తిగత తేడాలు కనబడతాయి.

ఈ వ్యక్తిగత తేడాలను అనేక కారకాలు (ఫాక్టర్స్) వుంటాయి. 1. నడవడిక, ప్రవర్తన, 2. అవసరాలు, 3. పరివేష్టన పరిస్థితులు. ఒక వ్యక్తికి తెలివితేటలు అంతగా లేనప్పటికి అతనితో ఒక కార్యాన్ని కావలసినంతగా చేయించుకోవచ్చు ఎలాగంటే అతనిని ఉత్తేజపరచడం ద్వారా, ప్రేరణ

కలిగించడం ద్వారా అంటే శక్తి సామర్థ్యాలు తక్కువ వున్న వ్యక్తి లోకూడా ఎక్కువ పని చేయించవచ్చు. అయితే శక్తి సామర్థ్యాలు ఎక్కువ వున్న మనిషికి సరియైన ఉత్తేజము ప్రేరణ లేకపోతే అతను అనుకున్నంత ఫలితాన్ని సాధించలేదు.

కనుక సంస్థలో పనిచేసే ప్రతివ్యక్తికి ప్రతి మనిషికి ప్రేరణ ఉత్తేజము అవసరం. అలాగే మన పోలీసు వ్యవస్థలో కూడా. ఇక్కడ నాయకుడు తన క్రింది స్థాయి వారి మనోగతాలు వ్యక్తిగత సామర్థ్యాలు అవసరాలు తెలుసుకొని వారికి కావలసిన ప్రేరణ ఉత్తేజము (ఇక్కడ రివార్డులు శిక్షలు ప్రేరణగా పనిచేస్తాయి) ఇస్తే మనం అనుకున్నంత ఫలితాన్ని పొందుతాము.

మనిషి పెరిగి, ఎదిగే కొద్ది అంటే బాల్య దశ నుండి కౌమార దశకు ఎదిగే సమయం లోను ఆ తర్వాత కూడా అవసరానుగుణంగా మార్పు చెందుతాడు.

ఏ వ్యవస్థనైనా పరిష్కరచడానికి వ్యక్తి మూలకారణము. ఆ తర్వాత సమూహాము (యూనిట్ లేక డిపార్ట్‌మెంటు) పని. ఎ.సి.బి. కాని, సి.ఐ.డి. కాని, సివిల్ ఎ.ఆర్. పోలీసు ఒక గుంపు లేక సమూహాము అవుతుంది. ఈ సమూహాము అంతా కలసి ఒక వ్యవస్థ అవుతుంది. అదే పోలీసు వ్యవస్థ. ఈ వ్యవస్థ బయటి పరివేష్టనము అంటే వాటి విధులు, ట్రాఫిక్, నక్సలైట్, బందోబస్తు, క్రైంకారకాలు అవుతాయి.

కనుక మనము పోలీసు వ్యవస్థలో వుంటున్నాము కాబట్టి మన బయటి వున్నవారిని గూర్చి తెలుసుకోవాలి అనేది ముఖ్యము. పరివేష్టన పరిస్థితులు అక్కడ వున్న వ్యవస్థతో ముడిపడి వుంటాయి. ఏదో ఒకటి లేకపోయిన ఇంకొకటి మనుగడ సాధించలేదు. ఒకటి భూమి అయితే మరెకటి విత్తనము. భూమి లేనిదే ఎన్ని వున్నా విత్తనము మొలకెత్తదు. విత్తనాలు ఎన్నివున్నా ఇతర కారకాలు ఎన్ని వున్న భూమి లేనిదే జీవితమనుగడ లేదు. కనుక ఒక వ్యక్తి వ్యవస్థ మరియు పరివేష్టనము అనేవి ముఖ్యమైనవి.

**పోలీసు సంస్థ ఒక వ్యవస్థ**

| లోపల పరివేష్టనము | పోలీసు వ్యవస్థ | బయటి పరివేష్టనము |
|---|---|---|
| ప్రజలు | వ్యక్తులు | నేర నిరోధము |
| పరికరాలు | పరికరాలు | నేర విచారణ |
| ముడి పదార్థాలు | ముడి పదార్థాలు | అరికట్టుట |
| డబ్బు | ఆర్థిక వనరులు | ప్రజా శాంతి, భద్రతలు |
| సమాచారము | సమాచారము | ప్రజా సేవ |
| చట్టము | | |
| సాంఘిక విలువలు | | |

పై పటము ద్వారా పోలీసు వ్యవస్థ లోపల బయట పరివేష్టనలో ఎలా ముడి పడి వున్నదో తెలుసుకొన వచ్చును.

### గుంపులు మరియు సమూహాముల మనోవికాసాలు :

ఏ కారణము చేతకాని ప్రజా సమూహాము ఒక చోట చేరినచో పోలీసు బందోబస్తు అవసరము. ఆ గుంపులు లేక సమూహాములోని వ్యక్తులందరూ దాదాపు సమాన వయస్సు వారే వుంటారు. వారి సమస్యలు కూడా ఒకే విధముగా వుంటాయి. ఉదాహరణకు బస్టాపుల వద్ద యుండే యువకులంతా దాదాపు టీనేజి కుర్రవాళ్ళే వాళ్ళ సమస్య అమ్మాయిలను వేధించడం.

అలాంటి ఒక వయస్సు వున్న గుంపును 'పీర్ గ్రూపు' అంటారు. వారిలో ఎక్కువ మంది ఒకరినొకరు వారు చేసే పనులను ప్రోత్సహించుకుంటూ వుంటారు.

గుమిగూడిన ప్రజలు ప్రశాంతముగా తాము చట్టపరమైన ఉద్దేశ్యమును నెరవేర్చుకొని

పోవుచున్నారా లేక చట్ట విరుద్ధమైన పనులు చేయుటలో నిమగ్నమైయున్నారా అని వారి మనోగతాలను పరిశీలించాలి.

**పోలీసుల ప్రవర్తన నియమావళి**

ప్రజా భద్రతా, నేరాల అదుపు తదితర పోలీసు విధుల స్వభావం, ఈ విధులను పోలీసులు నిర్వరిస్తున్న విధానాల ప్రత్యక్ష ప్రభావం సమాజంలోని వ్యక్తుల వ్యక్తిగత జీవితం, పూర్తి సమాజ జీవనాలపై పడుతుంది. చట్టాలను అమలు చేసే అధికారులు తమ విధులను కష్టించి, శ్రద్ధతో, మానవ హక్కుల పట్ల మర్యాద, మన్ననలతో నిర్వహించినప్పటికీ, వారి విధి నిర్వహణలో అధికార దుర్వినియోగానికి అవకాశం చాలా ఉంటుంది. చట్టాన్ని అమలు చేసే ప్రతి అధికారి క్రిమినల్ న్యాయ వ్యవస్థలోని ఒక భాగం కనుక, అతడి మౌలిక లక్ష్యం నేరాలను నిరోధించడం, అదుపు చేయ.డం కాబట్టి చట్టాన్ని అమలు చేసే విధి నిర్వహణలో అనుసరించే ప్రవర్తనా సరళి పూర్తి వ్యవస్థపై ప్రభావాన్ని వేస్తుంది. అందువల్ల ఒక చక్కగా నిర్వచింపబడిన, సూత్రీకరించిన ప్రవర్తనా నియమావళి ద్వారా చక్కని నైతిక ప్రమాణాలను పాటించడం అవసరం. ఈ ప్రవర్తనా నియమావళి, చట్టాన్ని అమలు చేసే అధికారులు క్రమ శిక్షణను పాటించడంలో తోడ్పడుతుంది. ఇది వారి ముందు ఆదర్శవంతమైన నైతిక ప్రమాణాలను ఉంచుతుంది. పోలీసు అతడి నిర్దేశిత విధుల కారణంగా ఇతర ప్రభుత్వ ఉద్యోగుల కన్నా ఎక్కువగా నిర్దిష్ట ప్రవర్తనా నియమావళిని తప్పక పాటించవలసి ఉంది. సాధారణ పౌరులు ప్రవర్తనా సూత్రాలను ఉల్లంఘించినప్పటికీ అది మాములు విషయంగానే పరిగణింపబడుతుంది. కాని పోలీసులు ఆ పని చేస్తే నిందారోపణలకు గురి అవుతారు. అందువల్ల పోలీసులు తమ వ్యక్తిగత జీవితంలోనూ, తమ కర్తవ్య నిర్వహణలోనూ ఉన్నత నైతిక నియమావళిని పాటించడం అవసరం.

పోలీసు ఇన్స్పెక్టరు జనరళ్ళ సమావేశం 1960 లో పోలీసు ప్రవర్తనా నియమావళికి సంబంధించి కొన్ని సూత్రాలను ఆమోదించింది. జాతీయ పోలీసు కమీషన్ నివేదికలో ఈ

సూత్రాలను సంస్కరించడం జరిగింది. తదుపరి భారత ప్రభుత్వ గృహ మంత్రిత్వ శాఖ వాటిని జారీ చేసింది. ఆ నియమావళిని, రిఫరెన్సుకోసం, మార్గదర్శకత్వం కోసం ఇక్కడ పునర్ముద్రిస్తున్నాము.

**పోలీసు ప్రవర్తనా నియమావళి:**

1. పోలీసులు భారత సంవిధానం పట్ల విశ్వసనీయ విధేయత కలిగి వుండాలి. సంవిధానం పౌరులకు ప్రసాదించిన హక్కులను సమర్థించి సంరక్షించాలి.

2. పోలీసులు శాసనాల అవసరాన్ని ఔచిత్యాన్ని ప్రశ్నింపరాదు. వాళ్ళు చట్టాన్ని ఖచ్చితంగా, నిష్పక్ష పాతంగా ఎలాంటి భయమూ, ద్వేషము, పగ ప్రతీకారాలు లేకుండా, ఎవరి వైపూ మొగ్గు చూపకుండా అమలు పరచాలి.

3. పోలీసులు తమ అధికారాలు, విధులు పరిమితులను గుర్తించి మన్నించాలి. వాళ్ళు అపరాధులను శిక్షించడానికి, వ్యక్తులపై ప్రతీకారం తీర్చుకోవడానికి తీర్పరులై కూర్చొని న్యాయస్థానం విధులను తమ చేతుల్లోకి తీసుకోరాదు. అలా న్యాయస్థానం విధులను చేతుల్లోకి తీసుకొంటున్నట్లు కనబడరాదు కూడా.

4. చట్టాల అమలును కనిపెట్టి ఉండటం, ప్రజా భద్రతను నిర్వహించడంలో పోలీసులు సాధ్యమైనంత వరకు నచ్చచెప్పే, సలహానిచ్చే , హెచ్చరించే పద్ధతులనే పాటించాలి. బలప్రయోగం అనివార్యమైన పరిస్థితుల్లో సాధ్యమైనంత అతి తక్కువ బలాన్ని మాత్రమే ప్రయోగించాలి.

5. పోలీసుల మౌలిక కర్తవ్యం - నేరాలను, భద్రతా రాహిత్యాన్ని నిరోధించడం. ఈ రుగ్మతలను ఎదుర్కొంటున్నట్లు కనబడటం పోలీసుల దక్షతకు నిదర్శనం కాదు. ఈ రుగ్మతలు కనబడకుండా పోవడమే పోలీసుల సామర్థ్యానికి సాక్ష్యం.

6. పోలీసులు తాము కూడా ప్రజలలోని వారమేనని గుర్తించాలి. సాధారణ ప్రజలకు పోలీసులకు భేదం ఏమంటే సాధారణముగా ప్రతి పౌరుడు నిర్వర్తించక తప్పని కర్తవ్యాలు పట్ల పూర్తి శ్రద్ధ చూపటానికి సమాజం తరపున, సమాజ ప్రయోజనాల కోసం పోలీసులు నియమించబడ్డారు.

7. పోలీసులు అవసరమైనప్పుడు తక్షణం ప్రజల నుంచి పొందగలిగే సహాయసహకారాల పైన పోలీసుల విధి నిర్వహణ సామర్థ్యం ఆధారపడి ఉందని పోలీసులు గుర్తించాలి. మరో రకంగా ఇది పోలీసులు తమ ప్రవర్తన ద్వారా, తమ చర్యల ద్వారా ప్రజామోదాన్ని పొందటం పైన, ప్రజలతో గౌరవాదరాలను, ప్రజల విశ్వాసాన్ని సంపాదించడం పైన ఆధారపడి వుంది.

8. పోలీసులు ఎల్లప్పుడు ప్రజా సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకోవాలి. ప్రజల పట్ల సానుభూతితో, వారి కష్ట సుఖాలను అర్థం చేసుకుంటూ వ్యవహరించాలి. పోలీసులు ఎల్లప్పుడు వ్యక్తిగతంగా సేవను, స్నేహాన్ని అందించడానికి, గొప్ప - బీద భేదం లేకుండా అందరికీ అవసరమైన సహాయాన్ని అందించడానికి సంసిద్ధంగా వుండాలి.

9. పోలీసులు ఎల్లప్పుడు ఉద్యోగ విధికి ప్రధమ ప్రాధాన్యం ఇవ్వాలి. అపాయాలు, తిరస్కారాలు, ఎగతాళి, పరిహారాలు ఎదురయినప్పుడు శాంతంగా వ్య.వహరించాలి. ఇతరుల ప్రాణాలు కాపాడటానికి ప్రాణత్యాగానికైనా సిద్ధంగా వుండాలి.

10. పోలీసులు ఎల్లవేళల ఉత్తమ సంస్కారాన్ని, దయాగుణాన్ని ప్రదర్శించాలి. వాళ్ళు నిష్పక్షపాతంగా ఆదుకునేవారిలా ఉండాలి. వాళ్ళు హుందాతనాన్ని,ధైర్య స్థైర్యాలను కలిగి వుండాలి. మంచి పేరు, ప్రజల విశ్వాసాలను సంపాదించాలి.

11. సమగ్రమైన అత్యున్నత స్థాయి ప్రజా భద్రత పైనే పోలీసులు ప్రతిష్ట మౌలికంగా ఆధారపడి వుంది. దాన్ని గుర్తించి పోలీసులు తమ వ్యక్తిగత జీవితం అత్యంత స్వచ్ఛంగా ఉండేలా

జాగ్రత్త వహించాలి. నిగ్రహాన్ని పెంపొందింపజేసుకోవాలి. వ్యక్తిగత, ఉద్యోగ జీవితాల్లో చెప్పే మాటలు, చేసే పనులు స్థాయి సంధతను నిజాయితీని ప్రతిబింబించాలి. తద్వారా వారిని ఆదర్శప్రాయులుగా గుర్తించగలరు.

12. అత్యున్నత స్థాయి క్రమశిక్షణను పాటించడం, చట్టప్రకారం నిజాయితీగా విధులు నిర్వహించడం, ఉన్నతాధికారుల న్యాయబద్ధ ఆదేశాలను విధేయతతో శిరసావహించడం, పోలీసు వ్యవస్థ పట్ల సంపూర్ణ విశ్వాసం కలిగి వుండటం, నిరంతర శిక్షణతో, ఎల్లవేళలా విధులకు సంసిద్ధంగా ఉండటం - వీటి ద్వారా మాత్రమే రాజ్యానికి తమ వల్ల పూర్తి ప్రయోజనాలు సిద్ధిస్తాయని పోలీసులు గ్రహించాలి.

13. ఒక ప్రజాస్వామ్య, లౌకిక రాజ్యంలోని సభ్యులుగా పోలీసులు వ్యక్తిగత పక్షపాతాన్ని అధిగమించడానికి నిరంతరం ప్రయత్నించాలి. సుహృద్భావాన్ని ప్రోత్సహించడానికి కృషి చేయాలి. మత, భాష ప్రాంతం, వర్గ పర్లమైన వైవిధ్యాలను అధిగమిస్తూ భారతదేశ ప్రజలందరిలో సౌభ్రాతృతను పెంపొందించజేయడానికి శ్రమించాలి. సమాజంలో మహిళల బలహీన వర్గాల గౌరవ మర్యాదలను కించపరచే ఆచార వ్యవహారాలను విస్తరించాలి.

## ప్రజల యెడల పోలీసు ప్రవర్తనా నియమావళి

1. పోలీసు ఆఫీసర్ కాని, జవాను కాని మొదట ముఖ్యముగా చేయవలసిన డ్యూటీ ఏమనగా ప్రజల ప్రాణాలను కాపాడుట మరియు బయటివారి నుంచి ఆస్తులు కొల్లగొట్టకుండా సహాయము చేయుట. పోలీసు వారు ప్రజల నౌకర్లు. కాబట్టి అన్ని విధములుగా ప్రజలకు సుఖమైన నెమ్మది గల జీవితమును గడుపుటకై సహాయము చేయవలసి యుండును.

2. పోలీసులు ప్రజలకు సహాయము చేయుటలో మూలకారణము ఉండవలెను. అయితే వారికి నిర్బంధముగా ఉండకూడదు.

3. శక్తి లేని వారికి సహాయం చేయవలెను. దిక్కులేని వారికి సహాయం చేయవలెను. నిషాలో ఉన్న వారిని, అపాయకరమగు పిచ్చి వారిని స్వాధీనము లోనికి తీసుకొనవలెను.

4. ప్రజలకు కలుగు ఏ అపాయకర్మమైన విషయాలను ఆపుదల చేయాలి.

5. డ్యూటీని నెరవేర్చు కాలములో ఒక పోలీసు ఉద్యోగి ప్రజల యెడల కఠినముగా ఉండ కూడదు.

6. స్త్రీల యెడల నెమ్మది గాను, మర్యాదకు లోటు లేకుండా చలాకిగా నడుచుకొనవలెను.

7. ఆటంక పరచు గుంపు ఉన్నచో , వారిని నెమ్మదిగా భంగము కలుగకుండా శ్రద్ధ కలిగి, సకారణమగు ప్రతి సహాయము చేస్తూ వారిని పంపవలెను.

8. అలాంటి వారికి కావలసిన సమాచారము కూడా ఇవ్వవలెను.

9. ఉత్తర్వులు అమలు జరుపునప్పుడు జాగ్రత్తగా భయము కల్పించుట గాని, దొబ్బుట గాని, కఠిన్నమైన బూతు మాటలు ఉపయోగించుట గాని చేయకూడదు.

10. విజయాలు సాధించే ప్రతి పోలీసు ప్రజల నాడీ పైనే ఆధారపడి ఉంటాడు. ప్రజారక్షకుడుగా ఉండాలిగాని వారి గురువుగా, యజమానుడుగా, ప్రభువుగా వుండరాదు. ఒక్కమాటలో చెప్పాలంటే ప్రజాసేవలో ప్రజల మన్ననలు పొందాలి. "యాబ్ పవర్ టు హెల్ప్ పీపుల్"- జార్జి బుష్.

11. ప్రశాంతంగాను, నవ్వుతూ కనబడాలి. "గుడ్ టెంపర్ ఈజ్ యాన్ ఎస్సెట్ ఫార్ లైఫ్"

12. ప్రజల మధ్య నడుచునప్పుడు గాని, నిలబడినప్పుడు గాని, కూర్చున్నప్పుడుగాని చక్కగా వుండాలి ప్రజలలో ఇతను ఎప్పుడు జాగ్రత్తగా చురుకుగా ఉంటాడనే నమ్మకము కలగాలి.

13. నిజాయితీ పరుడుగా వుండాలి.

14. కోపతాపాలకు తావివ్వకూడదు. కోపమనేది తను చేసే పనిని ఆలోచించ నివ్వదు. "యాంగర్ ఈజ్ ఎ షార్ట్ మ్యాడ్‌నెస్"

15. మాటలలో ప్రశాంతత కనబడాలి. ప్రజలు చెప్పే మాటలు ఆలకించి తెలివి తేటలతో పాటించాలి.

16. తానున్న పరిసరాలు శుభ్రంగా ఉంచుకొనవలెను. వీలైతే తోటను కూడా వేయాలి.

17. ఇద్దరు అంత కంటే ఎక్కువ పోలీసులు మఫ్టీలోగాని, యూనిఫారంలో గాని నడిచేటప్పుడు వారి అడుగులు కలిచేటట్లు చూడాలి.

18. ప్రజా విధులలో ఉన్నప్పుడు ప్రొగతాగరాదు. పొగాకు గాని ఏ ఇతర వస్తువులు కాని నమల రాదు. ఎక్కడ పడితే అక్కడ ఉమ్మి వేయరాదు.

19. యూనిఫారములో ఉన్నప్పుడు నమస్కారము చేయరాదు. సెల్యూట్ మాత్రమే చేయాలి. "ఎ సెల్యూట్ క్యన్ బి యాజ్ రెస్పెక్టబుల్ యాజ్ నమస్కార్"

20. త్రాగుడు, పేకాట మరియు డాన్సింగ్ ప్రోగామ్స్‌లో పాల్గొనరాదు.

21. పోలీసు ప్రజలకు ఎన్నో విధాలుగా సేవ చేయవచ్చు.

22. సినిమాలలోను, పబ్లిక్ మీటింగులకు, ఆటలకు ఉచిత పాస్ ఆశించరాదు.

23. బంధువుల దగ్గర, స్నేహితుల దగ్గర, క్రింద స్థాయి వారి వద్ద ఒక కంటితో చూస్తుండవలెను.

24. అతి తక్కువగా గాని, అతి ఎక్కువగా గాని మాట్లాడరాదు. అవసరానుగుణముగా మాట్లాడాలి

25. ఎటువంటి సమయ సందర్భాలలో పిరికితనము చూపరాదు.

26. ప్రజల నుండి ఎలాంటి లంచము కాని, కానుకలు కాని స్వీకరించరాదు.

27. కక్ష్య, ద్వేషము, భాందవ్యము చూపకుండా ప్రజల యెడల నిష్పక్ష పాతముగా వుండవలెను.

28. తాము ప్రజలలో ఒక భాగమని గుర్తించి ప్రతి పౌరుడు సంఘములో బాగోగులకు విధిగా నిర్వర్తించ వలసిన బాధ్యతను తాను ఉద్యోగ రీత్యా నిర్వర్తించు చున్నామని గ్రహించవలెను.

29. ఎటువంటి సందర్భములలో కూడా డ్యూటీ విషయములో మిక్కిలి ఆసక్తి చూపకూడదు.

30. న్యూసెన్సులు చేయువరకు వేచి యుండి పిమ్మట నేరస్థులను పట్టుకొని చార్జి పెట్టరాదు. దీనిని ముఖ్యంగా స్త్రీలు, పిల్లల విషయములో గమనింపవలెను.

(బి) పోలీసు ప్రవర్తన నియమాలు :

1. అన్ని తరగతుల మనుష్యుల యెడల ఒక పోలీసు ఉద్యోగి ఓర్పుతోను, ప్రేమతోను, మర్యాదగాను మెలగవలెను.

2. తన డ్యూటి నెరవేర్చుటలో అవసరమైనప్పుడు మాత్రము మాట్లాడవలెను. అట్టి సమయముల యందు సగౌరముగాను, మర్యాదగాను మాట్లాడవలెను.

3. నేరము చేసినట్లు గాని, నేరము చేయుటలో అనుమానింప బడినట్లు మించబడని ఏ మనిషి జోలికి పోవుటకు గాని పలుకరించుటకు గాని ఏ పోలీసు ఉద్యోగికి అధికారము లేదు.

4. తానొక మనిషిని సందేహింప దగిన కారణము ఉన్నప్పుడు కూడా ఆ మనిషి తాను గుర్తు పెట్టుకోబడినాడని తెలుసుకొనులాగున చేయుట కన్నా యితరము అనావశ్యకము.

5. భారత రాజ్యాంగములో పొందు పరచిన పౌర హక్కులకు భంగము కలుగకుండా వాటిని కాపాడుతారని పౌరులలో నమ్మకము కలిగించాలి.

6. భయము లేకుండా ఏ వ్రాగనికి అనుకూలత చేయకుండా ధర్మ బుద్ధితో విధి నిర్వర్తించవలెను.

7. ప్రజలలో పోలీసులు కూడా భాగమేనని భావించవలెను. ప్రజా శాంతికి భంగము కలుగకుండా ప్రజలను విధేయులుగా వుండాలి.

8. మంచి ప్రవర్తనతో, ధైర్య సాహసాలతో విధులను నిర్వర్తించవలెను.

9. నిష్పక్షపాతముగా అన్ని వర్గాల వారికి న్యాయము చేయునట్లుండాలి.

10. తన కంటే విధియే ముఖ్యమని, స్వార్ధము కన్నా సేవే ముఖ్యమని భావించవలెను.

11. పోలీసు ఉద్యోగి ఎల్లవేళలా నిజాయితీగా ఉంటూ తప్పుడు సమాచారము కాని, అవసరమైన భయములు కాని చేయరాదు.

12. పోలీసులకు ప్రతిష్టాకరమైనది, అత్యున్నతమైనది సౌశీల్యము

13. ఇది గుర్తెరిగి మనసా, వాచా, కర్మణా, నీతి నిజాయితీగా మెలుగవలెను. అప్పుడే ప్రజలు పోలీసులను ఆదర్శపౌరులుగా గౌరవించెదరు.

## పిల్లలు మరియు స్త్రీల పట్ల పోలీసు ప్రవర్తన :

1. స్త్రీలతో మాట్లాడునప్పుడు అతి జాగ్రత్త పాటించవలెను. వీలైతే స్త్రీ పోలీసులను ఉపయోగించుకోవాలి.
2. సాధారణముగా స్త్రీలను పోలీసు స్టేషన్‌కు పిలువరాదు.
3. ఒక వేళ స్త్రీలు పోలీసు స్టేషన్‌కు వచ్చినట్లైతే వారి పట్ల మర్యాద మానముగాను బిడియముగాను ప్రవర్తించాలి.
4. నమస్కారము అనేది మన మర్యాదకు గుర్తు. పెద్ద వారితోను, స్త్రీలతోను నమస్కారము అని చెప్పాలి.
5. స్త్రీల యెడల సామరస్యంగా ఉంటూ వారి మర్యాదకు భంగము కలుగుకుండా చూడవలెను.
6. చేతనైనంత వరకు సహాయపడాలి.
7. రాజ్యాంగము స్త్రీలకు సమానత్వాన్ని ప్రసాదించింది. శతాబ్దాల తరబడి సామాజికంగా, ఆర్థికంగా, విద్యా విషయకంగా, రాజకీయంగా స్త్రీలు అణచివేయబడ్డారు. ఈ అణచివేతను నిర్వీర్యము చేయడానికి కృషి చేయాలి.
8. స్త్రీల హక్కులను రక్షించడానికి పాటుపడాలి.
9. స్త్రీలు ఈనాడు రక్షణ మాత్రమే కాక విముక్తిని కోరుకుంటున్నారు.
10. పురుషులతో పాటు స్త్రీలను కూడా సమానంగా గౌరవించగల స్వేచ్ఛా సమాజము సృష్టింపజేయాలి. ఉద్యోగులుగా స్త్రీలు వివిధ రంగాలలో ప్రవేశిస్తున్నారు. స్త్రీలు సమానముగా గుర్తింపబడిననాడు, తమ హక్కులను వినియోగించుకొన్న నాడు వారి అభివృద్ధికి బాటలు వేసేటట్లు నడవాలి.

11. ప్రజా ప్రతినిధులుగా, పరిపాలనాధికారులుగా, సైనికులుగా, ఉపాధ్యాయులుగా, కార్యాలయ ఉద్యోగులుగా స్త్రీలు వివిధ రంగాలలో ప్రవేశిస్తున్నారు. స్త్రీలు సమానంగా గుర్తింపబడిననాడు, తమ హక్కులను వినియోగించుకొన్న నాడు వారి అభివృద్ధికి బాటలు వేసేటట్లు నడవాలి.

12. బాల్య వివాహాలు నిర్మూలనలో పోలీసు బాధ్యత ఎంతైనా వుంది. మాతృత్వ భారము మోయలేక చిన్నతనములోనే ఆడపిల్లలు కష్ట నిష్టూరాలకు లోనవుతున్నారు. కనుక బాల్య వివాహాలు నిర్మూలించవలసిన అవసరము పోలీసులదే.

13. వరకట్న కేసులు, చిత్రహింసలు, కోడళ్ళను వేధించే అత్తగార్లు ఉన్నారు. అలాంటి వారిపై చట్టపరమైన చర్య తీసుకోవాలి.

14. స్త్రీల యెడల నెమ్మదిగాను, మర్యాదకు లోటు లేకుండా చలాకిగా నడచుకొనవలెను.

15. స్త్రీలలో భయం కల్పించుట కాని, దొబ్బుట కాని, బూతుమాటలు ఉపయోగించుటకాని చేయరాదు. మర్యాదకు లోపమైన మాటలనరాదు.

16. స్త్రీని గౌరవ భంగము చేయకుండా మరియొక స్త్రీచే సోదా చేయించవలెను.

17. స్త్రీలకు ఈవ్ టీజింగ్ పెద్ద తలనొప్పిగా తయారైంది. బస్సు స్టాపుల్లో వేధింపులు నివారించాలి.

**పిల్లలు :**

1. 14 సంవత్సరాల వయస్సుకు లోబడిన వారు పిల్లని జనాభా గణన పరిగణిస్తుంది.

2. పిల్లల సంక్షేమ బాధ్యత సమాజానిది. పోలీసులు సమాజములో ఒక భాగమే కాబట్టి పిల్లల సంక్షేమము చూడడము పోలీసుల బాధ్యత. స్వలాభము కోసం జరిగే దోపిడీల నుండి బాల బాలికలను విముక్తి చెందడాన్ని రాజ్యాంగము ఒక హక్కుగా గుర్తించింది. కష్టతరమైన పనుల కోసం వీరిని వినియోగించడాన్ని నిషేధించాలి.

3. సుకుమారులైన చిన్న వయస్సు పిల్లలను వేధించరాదు.

4. చిన్న పిల్లలను నిర్బంధించరాదు.

5. పిల్లలు స్వేచ్ఛగా, గౌరవంగా, ఆరోగ్యంగా జీవించ గలిగే అవకాశాలు కల్పించాలి.

6. నైతికంగా, భౌతికంగా పిల్లలను కాపాడాలి. వారిని శ్రమ దోపిడీ నుండి రక్షించాలి.

7. దోపిడీ నుండి, క్రూరత్వము నుండి దుర్వినియోగము నుండి స్వేచ్ఛ రక్షణ కల్పించాలి.

8. బాల్య వివాహాలు నిషేధించాలి.

**రాజకీయ నాయకుల, విద్యార్థుల, పత్రికా విలేఖరుల, న్యాయమూర్తుల మరియు బలహీన వర్గాల యెడల - పోలీసుల నడత**

ప్రజా శాంతిని నెలకొల్పుటలో పోలీసులు కీలపాత్ర వహిస్తారు. సమాజములో వివిధ రకాలైన మనుష్యులుంటున్నారు. వారిలో విద్యార్థులు, కూలీలు, వెనుకబడినవారు, పత్రికల వారు, మైనారిటీలు మొదలైన వారు వుంటున్నారు. ఇలాంటి సమాజములో పోలీసు ప్రవర్తనా ప్రభావము ఎక్కువగా వుంటుంది. ముఖ్యంగా పత్రికలు, టి.వి., రేడియో, సినిమాలు వార్తా వాహకులుగా వుంటాయి. మతతత్వము, కులతత్వము, రాజకీయ కుట్రలు అధిక ప్రభావము చూపుతుంటాయి.

ముఖ్యంగా ప్రజల దృష్టిలో పోలీసులు ఎక్కువ అవినీతికి పాల్పడతారని ఒకనానుడి వుంది. దుర్మార్గులు అని కూడా అంటుంటారు. అలాంటప్పుడు పోలీసు విధి, ప్రవర్తనా చక్కగా వుండాలి. రాజకీయ నాయకులు ఎక్కువగా వాడుకుంటుంటారు. ప్రజలలో శాంతి భద్రతలు చక్కగా ఉన్నాయి అనే భావన ప్రజల్లో ఉండేటట్లు చూడాలి.

రాజకీయ ప్రభావము వల్ల పోలీసు చేతులు ఫైర్ చేసేవికాకుండా భయపడేవిగా చేస్తుంది. (పోలీస్ ఈజ్ నాట్ ది ఫైరింగ్ ఆర్మ్ ఆఫ్ ది గవర్నమెంట్ బట్ ది ఫియర్ ఆఫ్ ది పీపుల్ త్రో దేర్ ఎలెక్టెడ్ గవర్నమెంట్)

సామాజిక జీవితములో శాంతి భద్రతలు సుస్థిరంగా ఉండేటట్లు చూడాలి. మొదట ప్రజలకు పోలీసులకు ఉండేది అవినాభావ సంబంధం. మన రాజ్యాంగంలో పొందుపరచిన ప్రాథమిక హక్కులు కాపాడటానికి, బలహీన వర్గాల వారికి సహాయం చేయడానికి పాటు పడేటట్లుండాలి. ఈనాటి విద్యార్థులే రేపటి పౌరులు. ఈరోజు పోలీసులు వారి ప్రవర్తనా ఎలాగుంటే అలాగే రేపు సమాజంలో చెప్పుతారు. స్వాతంత్ర్యము తరువాత ఆనాటి స్మృతులు గుర్తుకు తెచ్చుకొన్నట్లే విద్యార్థులు అన్ని విషయాలు రేపు సమాజంలో గుర్తుకు తెచ్చి పెడతారు. పోలీసులు చెప్పేది ఒకటి. చేసేది ఒకటి అని చెప్తారు. సర్వ సాధారణముగా పోలీసు స్టేషన్ రావటానికి ఎవరు ఇష్టపడరు. ఇలాంటి సందర్భాలలో పోలీసు ప్రవర్తనా ప్రతి ఒక్కరికి మంచి రెస్పాన్స్ ఇచ్చి మర్యాద పూర్వకముగా ఉండాలి. దుష్ప్రవర్తన, బూతు మాటలు ఉపయోగించడము చేయరాదు ఇలాంటి మాటలనే పోలీసులు వాడతారని ఒక నమ్మకము ప్రజలలో ఉన్నది.

ఆరోగ్య, ప్రశాంత వాతావరణమును సృష్టించడానికి కృషి చేయాలి. ఆస్తులు పోగొట్టుకొన్నవారు, దోపిడి దొంగతనాలకు గురి కాబడిన వారితో మంచిగా ఉంటూ వారి ఆస్తిని తిరిగి సంపాదించి (రికవరీ చేసి) అవసరమైతే నేరస్తులపై థర్డ్ డిగ్రీని ఉపయోగించి బాధితులను కాపాడాలి. అయితే సామాన్య ప్రజల్లో థర్డ్ డిగ్రీ వాడడం లేదు అన్నట్లుండాలి.

శాంతి భద్రతల విషయములో ఆలస్యము చేయకూడదు. నేర విచారణ విషయములో రెవిన్యూ వ్యవస్థలో, న్యాయ వ్యవస్థలలో లోపములున్ననూ పోలీసు వ్యవస్థదే అని అంటారు. ట్రాఫిక్ విధులలో ఎల్లప్పుడు ప్రజలతో దుర్భాషలాడకుండా ఉండాలి. పౌరులు ఎప్పుడూ రద్దీగా ఉన్న చోట ఎక్కువగా చలాకీగా ఉండాలి.

ఎప్పుడూ కూడా పోలీసులు చట్టము మనల్ని నమ్మదు. ప్రజలు మన సమస్యలను అర్థము చేసుకోరని అనుకుంటారు. అలాంటి అపనమ్మకము మనలో ఉండరాదు. సత్యమేవ జయతే అనే నమ్మకము వుండాలి.

ఇదంతా కాకుండా ఎప్పుడైతే చార్జ్ షీట్ తయారవుతుందో అప్పటినుండి విషయమంతా మన చేతులు దాటి పోతుందని పోలీలుసు భావించ రాదు.

న్యాయ నిర్ణేతలు నేర విచారణ తేదీలు ఎప్పుడూ మార్పుతూ పోలీసులు రూపొందించిన చార్జి షీటులోని అంశాన్ని అర్థం చేసుకోవడము లేదని భావించకూడదు. న్యాయ స్థానములో కూడా న్యాయ విచారణ ఆలస్యము జరిగితే ప్రజలు మాత్రం పోలీసులే కావాలని ఆలస్యం చేస్తున్నారనీ భావన ప్రజల్లో ఉంది. దీన్ని పోగొట్టాలి. చట్టాన్ని వివరించాలి.

ప్రతి విచారణలోను ఎస్.ఐ. ముఖ్య పాత్ర వహిస్తాడు. దొంగతనాలు, ఖూని కేసులలో ప్రజలు పోలీసుల వద్దకు పోతే న్యాయం జరుగుతుందనే భావన వచ్చేటట్లుండాలి. ఏ పని అయినా పోలీసు శాఖలో చాలా తొందరగా పని జరుగుతుందనే భావన రావాలి. కొన్ని సందర్భాలలో ఇది పోలీసు బాధ్యత కాదు, ప్రజలది అని చెప్పకూడదు.

పత్రికలు నేరములు జరిగితే వాటిని గోరంతను కొండంతలుగా చేసి తాటికాయలంతా అక్షరాలతో వ్రాస్తారు. వాటిని అరికట్టిన విధము మాత్రము కనీసం ఏ మూలన కూడా వ్రాయరు.

రాయలసీమ జిల్లాలో ముఠా గుంపులు వారు చేసే చర్యలు విపరీతముగా ఉంటాయి. పోలీసు శాఖలో యస్.ఐ. కీలక వ్యక్తి కనుక అలాంటి ముఠా గుంపులపై ఒక కన్ను ఉంచాలి. అవసరమైన చోట పోలీసు పార్టీని ఉంచాలి. పోలీసులు మాట్లాడే ప్రతీ విషయాన్ని ప్రజలు జాగ్రత్తగా వింటుంటారు. కనుక నిదానముగా మాట్లాడవలెను. మనం చేసే ప్రతి పనిని వారిలో వారు తీర్పు చెప్పుకుంటారు. కనుక ప్రజలతో మాట్లాడేటప్పుడు చాకచక్యముగా ఉండవలెను. ప్రజలు చెప్పే ప్రతి విషయాన్ని మొదట నెమ్మదిగా వినవలెను. ఓపిక అనేది అతి ముఖ్య లక్షణాము. వాదన అనేది ఉండకూడదు. చట్టము మనం చేసిందే అని వాదించే ప్రజలున్నారు.

రాజకీయ నాయకులతో :

ప్రజాస్వామ్య దేశమైన మన భారత దేశములో రాజకీయ నాయకులు కీలకపాత్ర వహిస్తున్నారు. ప్రజల అండదండలతో ఉండేవారు కాబట్టి వారు ప్రజలపై ఎప్పుడూ ఒక కన్ను వేసి యుంటారు. పోలీసుల విధులు ఎప్పుడూ ప్రజలతోనూ, రాజకీయ నాయకులతోను ముడిపడివుంటాయి. ప్రజల నుండి రాజకీయ నాయకులకు వచ్చే ఫిర్యాదులను తిరిగి పోలీసు శాఖకు వస్తాయి. అన్ని పోలీసు చర్యలను చట్టము చేతి కిందికి వస్తాయి కనుక అన్ని న్యాయశాఖ వ్యవస్థలు రాజకీయ నాయకులను అనుసరిస్తాయి. రాజకీయ నాయకులు చేసే బూటకపు మాటలను, మొరటు పద్ధతులను ప్రజలను వారి స్వలాభమునకు వినియోగించుకొనడానికి చెప్పుతుంటారు. పోలీసులు అన్ని రంగాలలో రాజకీయనాయకులను తృప్తి పరచేటట్లుండాలి. నిష్పక్షపాతంగా, కష్టపడి పనిచేస్తూ అన్ని వర్గాల వారికి న్యూట్రల్‌గా వుండాలి.

ఒక ప్రక్క పోలీసు వారు ప్రజలకు సన్నిహితులు కావలెనని చెప్పుచున్నప్పటికి మరియొక వైపు అధికార ప్రతినిధులుగా, హింసాయుత అలజడులు, అల్లర్లను అణుచుటకు తగిన రీతిలో చర్య తీసుకొనవలెను. అధికారములో ఉన్న పార్టీ ప్రభుత్వమునకు అనుకూలతగా పనిచేయుచున్నదన్న అపవాదము రాకుండా చూడాలి. పౌర హక్కులను కాపాడుటలో పోలీసు భయపడవలసిన అవసరం లేదు.

పత్రికా విలేకరులు :

ప్రజాస్వామ్య దేశములో పత్రికలు ముఖ్య పాత్ర వహిస్తాయి. అందుకే వీటిని ఫోర్త్ ఎస్టేట్ అందురు. మంచి చెడులను ప్రజలకు ఎప్పటికప్పుడు చేరవేస్తాయి. ప్రజలు కూడా ప్రభుత్వము యొక్క పనితీరును పరిశీలిస్తుంటారు. పోలీసు సమాజములో ప్రతి చోట ఉంటుంది కనుక పత్రికలు పోలీసు వారిని అనుసరిస్తుంటాయి. మన మంచి పనులను పత్రికలు మరుగున పెడుతాయి కూడా. పత్రికలకు కావలసింది నిజాలు. పోలీసులు ఆ నిజాలను తెలుపకపోతే ప్రజలకు తప్పుడు సమాచారాన్ని దిన పత్రికల ద్వారా తెలియజేస్తాయి.

మంచి పోలీసు ఆఫీసరు, వ్యవస్థ పత్రికల వారితో అవినావభావ సంబంధాలు పెట్టుకొని సరియైన సమాచారాన్ని అందజేయాలి. పత్రికల విషయములో నిజాయితే మంచి మార్గము. ఆపరేషనల్ విధులలలో అన్ని విషయాలను పత్రికలకు తెలుపనవసరం లేదు. వ్యక్తిగత విషయాలు తెలుపరాదు. పోలీసు అత్యుత్తమంగా పని చేయాలంటే పత్రికల వారిని కూడా ఉపయోగించుకోవాలి. పోలీసులు సమాజ లాభం కోసం ప్రజలలో ఏమి చేసేది తెలియపరచడానికి పత్రికలను వాడుకోవాలి. బాగా పనిచేసే విలేకరులు పోలీసు వ్యవస్థతో సహకరిస్తారు కూడా.

న్యాయ వ్యవస్థతో సంబంధాలు :

పోలీసు చేసే ప్రతి చర్య న్యాయ వ్యవస్థ పరిశీలిస్తుంది. నేరము చేసిన వారిని ఖైదు చేసి, కాపలాలో వుంచి, తగిన నేరారోపణ చేసి, న్యాయస్థానం సమక్షానికి హాజరుపరచి, తగిన విచారణ తరువాత, నేరానికి తగిన శిక్షను ఒక న్యాయ స్థానము విధిస్తుంది.

నేరానికి సంబంధించిన సమాచారము అందగానే దర్యాప్తును ప్రారంభించే పోలీసువారు సత్వర చర్య తీసుకోవాలి.

న్యాయస్థానము పోలీసులు ఏ పరిస్థితులలో ఫలనా పనిచేసింది అని అర్థం చేసుకుంటుంది. కనుక న్యాయ వ్యవస్థతో పోలీసులు సమాన్నమైన సహకారము సమతుల్యత పాటించవలెను. శాస్త్ర పరిజ్ఞానము పెంచుకొని చాకచక్యముగా ఉండవలెను.

విద్యార్థులు :

నేటి విద్యార్థులే రేపటి పౌరులు. సమాజములో అందరి కంటే విద్యార్థులకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారు.

ఏ ఒక్క విద్యార్థికి వారి సమస్యలలో అన్యాయము జరిగిన మొత్తము విద్యార్థులు ఘర్షణకు దిగుతారు. కొన్ని సందర్భాలలో రాజకీయ గూండాలు, ముఠాలు విశ్వవిద్యాలయాల్లోని హాస్టలులో తలదాచుకొంటున్నారు. ఎందుకంటే అక్కడకు పోలీసులు రారని. పోలీసులు విద్యార్థుల పట్ల

దురుసుగా ప్రవర్తించరాదు. విద్యా సంస్థ యొక్క అధికారి అనుమతి లేనిదే లోనికి వెళ్ళకూడదు. పోలీసులు కూడా సమాజములో ఒక సభ్యుడే. ఒకప్పుడు అదే విద్యాలయంలో చదువుకొన్న వ్యక్తే. ఈనాడు పోలీసు వ్యవస్థలో కూడా ఎక్కువమంది విద్యాధికులే ఉన్నారు. అయినా కూడా పోలీసులను అవహేళన, ఎగతాళి చేస్తుంటారు. పోలీసులకు హాని జరిగితే కన్నీటి బొట్టు రాల్చే వాళ్ళు కూడా కన్పించరు. ఒక తప్పు చేసిన విద్యార్థిపై పోలీసులు తగిన చర్య తీసుకుంటే నానా గొడవలు సృష్టించి, బస్సులు కాల్చి, బంద్‌లు జరిపి రాద్ధాంతము చేస్తారు. కనుక విద్యార్థుల పట్ల పోలీసులు దురుసుగా, కఠినముగా వుండక, సభ్యత, సౌహార్ద్రత, గౌరవము, సద్గుణములతోను, సోదర భావాన్ని, ఐక్యతను ప్రదర్శించాలి.

**వెనుకబడిన తరగతుల పట్ల :**

1. రాజ్యాంగములో పొందు పరచిన అన్ని హక్కులు వెనుకబడిన తరగతులు అనుభవించేటట్లు చూడాలి. అసమానత చూపకూడదు.
2. మానవ కుటుంబములో సమస్త వ్యక్తుల గౌరవాన్ని స్వతస్సిద్ధ గుర్తింపు ఇచ్చే వారికి సమాన హక్కులు కలుగజేయుట ద్వారా స్వేచ్ఛ, న్యాయం, శాంతి భావాలకు పునాదులు వేయాలి.
3. బలహీన వర్గాల వారికి కల్పించిన రిజర్వేషన్లు వారి జీవన పరిస్థితి మెరుగు పరచడానికి కృషి చేయాల్సిన బాధ్యత మన పోలీసులపై ఉంది.
4. బలహీన వర్గాల వారి పట్ల క్రూరంగా ప్రవర్తించకూడదు.
5. సమానత్వ, సౌభాతృత్వ విలువలు కాపాడటానికి కృషి చేసి అవరోధాలుంటే పారద్రోలాలి /నిరోధించాలి. /శిక్షించాలి.

**పోలీసులు - పోలీసు వ్యవస్థ పటిష్టంగా ఉండాలంటే :**

పోలీసు బలగములో సామర్థ్యము అత్యున్నత స్థాయిలో ఉండుటకు కృషి చేయాలి. భయ, పక్షపాతము లేకుండా చట్టమును అమలు పరచవలెను.

హద్దులు, అధికారములు తెలుసుకొని మెలగవలెను.

హద్దులు, అవరోధాలు అతిక్రమించి తప్పించుకొనుటకు ప్రయత్నించరాదు.

నేర వ్యవస్థతోను, న్యాయ వ్యవస్థతోను, సమాజ సేవా సంస్థలతోనూ, ప్రచురణ, ప్రసార సాధనాలతోను సహకరించి పనిచేయవలెను.

పరిశోధనల ద్వారా పోలీసు శిక్షణను ఆధునీకరణం చేసి పటిష్టం చేయాలి.

డబ్బుకు, వత్తిడులకు, పలుకుబడికి లోనుకాకుండా వ్యవస్థలోని ప్రతి సభ్యుడు విధిగా పౌరులకు తగు సేవ చేయాలి.

## పోలీసు ప్రతిమ - ప్రజలతో సంబంధాలు - నీచమైన ప్రతిమకు గల కారణాలు - పోలీసు ఉద్యోగము - సంఘసేవ, పోలీసు - సంఘముతో సంబంధాలు, పోలీసు - పత్రికా విలేఖరులతో సంబంధాలు

ప్రజాస్వామ్యంలో పోలీసు పాత్ర చాలా ప్రముఖమైంది. ముఖ్యంగా మన భారత ప్రజాస్వామ్యంలో నిరక్షరాస్యులు ఎక్కువ. మూఢ నమ్మకాలు ఎక్కువ. సాంఘిక నేరాలు కూడా ఎక్కువగానే వున్నాయి. ముఖ్యంగా ఈ ఉద్యోగం సేవా ధృక్పధంతో కూడుకున్నది. త్రికరణశుద్ధితో ప్రజలకు సేవ చెయ్యాలంటే ఎన్నో విద్యుక్త ధర్మాలు నిర్వర్తించాలి. ప్రజాస్వామ్యం అంటే ప్రజలదే అధికారం. పైగా ప్రజలకు ప్రజాస్వామ్యం విజయవంతమవుతుంది. వారి హక్కులకు భంగం కలిగితే పోలీసు ప్రమేయం అవసరమవుతుంది. ముఖ్యంగా మన దేశంలో ఎక్కువమంది నిరక్షరాస్యులు కావటం మూలాన హక్కులు, విధుల గురించి కూడా అవసరమైతే పోలీసు నచ్చచెప్పవలసి (ఎడ్యుకేట్) వుంటుంది. సమాజంలో శాంతి భద్రతలుంటే ప్రజాస్వామ్యం విజయవంతమవుతుంది. వాటిని కాపాడే బాధ్యత పోలీసులదే కదా! సమాజంలో సంఘ విద్రోహులు ఉంటుంటారు. వారిని గుర్తించడం, వారి వలన సాంఘిక జీవనం పాడవకుండా చూడటం పోలీసు వంతు. గూండాల నుంచి, సంఘ విద్రోహుల నుంచి వ్యక్తులను, ఆస్తులను కాపాడటానికి, ప్రజలను వివిధ ఆపదల నుండి కాపాడటానికి వీలుగా పోలీసు మంచి ప్రజా సంబంధాలను ఏర్పరుచుకొని ప్రజలకు మిత్రులుగా ఉండాలి. అందుకే ఈ మధ్య కాలంలో పోలీసులు ప్రజలకు మిత్రులం అని కూడా ప్రచారం చేసుకుంటున్నారు.

ఆధునిక సమాజంలో పోలీసులు నిర్వహించే పాత్ర ముఖ్యమైనది. ఆధునిక ప్రజాస్వామ్య వ్యవస్థలో వారు పోషించే భూమికపై జాతి భవితవ్యం ఆధారపడి ఉంటుంది. ప్రజాస్వామ్య మనుగడకు సమర్థవంతమైన పోలీసు వ్యవస్థ శ్రీరామరక్ష. ప్రజల ధన, మాన, ప్రాణాలకు రక్షణ కల్పించాలి. వారి ప్రాథమిక హక్కులను వారు వినియోగించు కొనేటట్లు చేయటంలోనే పోలీసుల గొప్పతనం

ఇమిడి ఉన్నది. ఎందుకంటే పౌరహక్కులు లేనిదే ప్రజాస్వామ్యం లేదు. ప్రజాస్వామ్యం లేనిదే ప్రజల సర్వతోముఖాభివృద్ధి సాధ్యం కాదు. తమ విధిని నిర్వహించుట ద్వారా పోలీసులు ప్రజలలో ప్రభుత్వంపై విశ్వాసాన్ని కలిగించాలి. ప్రజల ఆదరాభిమానములను ప్రభుత్వానికి అందేటట్లు చేయాలి. అప్పుడే ప్రజాస్వామ్యం మనుగడ సాధ్యమవుతుంది.

నేర పరిశోధనలో కాని, శాంతి భద్రతల పరిరక్షణలో కాని పోలీసు చర్యల విజయాలు వారికి లభించే ప్రజా సహకారంపై ఆధారపడి వుంటాయి. - పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ.

పోలీసు ప్రజల మధ్య సమన్వయం, సహకారం లేకపోవడం వల్లనే ఎక్కడైనా, ఎప్పుడైనా నేరాల సంఖ్య గణనీయముగా పెరుగుతుంది. - లాల్‌బహదూర్‌శాస్త్రి.

ప్రజల పట్ల, ముఖ్యంగా స్త్రీల విషయములో పోలీసు వ్యవస్థ మచ్చ తెచ్చేలా ఏ పని చేయరాదు. ప్రజాభిమానాన్ని చూరగొనే విధంగా పోలీసులు ప్రవర్తించాలి. - శ్రీమతి ఇందిరా గాంధి.

"పోలీసులకు ప్రజల సంపూర్ణ సహకారం లభించాలంటే విద్రోహ చర్యలు అరికట్టుటలో తమ సామర్థ్యాన్ని,నైపుణ్యాన్ని ఋజువు చేసుకోవాలి. గూండా చర్యలను ధృఢ నిశ్చయంతో తమ కఠిన చర్యల ద్వారా రూపు మాపాలి" - శ్రీ గుల్జారీ లాల్ నంద.

"ఏ పోలీసు ఫోర్స్ కూడా ప్రజల సహకారం లేనిదే ముఖ్యంగా సంక్షేమ రాజ్యమైన మన దేశంలో పనిచేయడం కష్టతరం" - పి.సి. సేఠీ.

పత్రికా విలేఖరులతో మంచి సంబంధాలు పెట్టుకొని, వారికి వాస్తవమైన సమాచారం ఇవ్వడం, సంఘంలోని సాంఘిక నేరాలను రూపుమాపడం కోసం పోలీసు శాయశక్తులా కృషి చేయడం, అవసరమైన సమాచారాన్ని ప్రజా సంక్షేమం దృష్ట్యా ఉన్నతాధికారులకు తెలియజెప్పి, అవసరమైన చర్యలు తీసుకోవడానికి అవకాశం కల్పించడం, ఉండే పోలీసులను ఉత్తేజంలో ఉండేలా చేసి (మోటివేట్) వారు చిత్తశుద్ధితో పనిచేసేలా చూడటం, సంఘంలో ఉండే నేరస్తులను గుర్తించడం, వ్యభిచార నేరాలను అరికట్టడం, అల్ప సంఖ్యాకులకు రక్షణ కల్పించడం ఇవన్నీ పోలీసు ఉద్యోగంతో

ముడిపడి ఉన్నవే. ఇవన్నీ సక్రమముగా నెరవేర్చగలిగితే ప్రజాస్వామ్యం విజయవంతమవుతుంది. అంటే, ప్రజాస్వామ్యానికి పోలీసులు వెన్నెముక లాంటి వారు. అయితే పోలీసు మీద ఎన్నో రాజకీయ ఒత్తుడులు కూడా పని చేస్తుంటాయి. వీటన్నిటి నుంచి కాపాడుకుంటూ చిత్తశుద్ధితోను, సేవా దృక్పథంతోనూ పనిచేయవలసి ఉంటుంది. పెద్దల అంగీకారం లేకుండా ఆగిపోయిన పెళ్ళిళ్ళను చొరవ తీసుకొని చేస్తున్నారు. ఇవన్నీ ప్రజాస్వామ్యం విజయవంత మవడానికి ప్రముఖమైన అంశాలు. వీటన్నిటినీ పరిశీలించి చూస్తే, ప్రజాస్వామ్యంలో పోలీసు పాత్ర ఎంత క్లిష్టమైనదో తెలుస్తుంది.

వివిధ వ్యక్తులలో వారిలోని సామర్ధ్యాలలో భేదాలుంటాయి. ఒకరు ఇతరలకు సహాయము చేసే స్వభావము ఉంటే ఇంకొకరు హింసించే రకంగా ఉంటారు. కొందరు సాధు స్వభావులు, కొందరు దౌర్జన్యులు ఉంటారు. శాంతి భద్రతలను కాపాడవలసిన బాధ్యత, నేరాలు అరికట్టడం ముఖ్యవిధి. మానసిక ఆరోగ్యం, శారీరక దారుఢ్యం, ప్రజ్ఞ, క్రమశిక్షణ, విధి నిర్వహణ, పట్టుదల, సమయస్ఫూర్తితో వ్యవహరించడం, సరియైన నిర్ణయాలు, తీసుకొనే శక్తి, ధైర్య సాహసాలు, నిజాయితీ, సేవా ధక్పథము, సామాజిక బాధ్యతలు నెరవేర్చడం, నాయకత్వపు లక్షణాలు, సిబ్బందిని తగు విధంగా ప్రేరేపించి వారి మనో బలాన్ని పెంపొందించే సామర్ధ్యము ఉన్నప్పుడే సమాజంలో పోలీసుకు మంచి ఇమేజ్ వస్తుంది.

హుందాతనము, స్నేహశీలత, న్యాయశీలత, విశ్వాసనీయత, ఆత్మ నిగ్రహం, సమూహ మనోబలం పెంపొందించాలి. సమూహములోని ఇతర సభ్యులతో సన్నిహిత సంబంధాలు కలిగి యుండాలి.

సమాజంలోని సభ్యులందరితోను సమానత్వ భావముండేటట్లు చూడాలి. సభ్యుల మధ్య విచక్షణ చూపరాదు. "మానవ సేవయే మాధయ సేవ" అను దృక్పధముతో సంఘ సేవలో నిమఘ్నులు కావాలి. అనాధులకు సేవ చేయవలెను.

నేర తీవ్రత, అవినీతి, నేరస్థులతో లాలూచీ పడుట, చిత్తశుద్ధి లేకుండుట వలన సమాజంలో పోలీసులపై చెడు అభిప్రాయం ఏర్పడుతుంది.

## పై అధికారుల పట్ల సహోద్యుగల పట్ల పోలీసు ప్రవర్తన - సహోద్యోగులు శత్రువులు కాదు, సెల్యూటులు - పై అధికారులను సంప్రదించుట - విన్నపములు చేయుట

వ్యక్తి అంతస్థును పెంచుకోవాడనికి క్రమశిక్షణ తప్పనిసరి. క్రమశిక్షణ విధి నిర్వహణలో చాలా ఇబ్బందులు ఎదురు అవుతాయి. ముఖ్యంగా పోలీసు శాఖలో క్రమశిక్షణ యొక్క ఆవశ్యకత చాలా ఎక్కువ. క్రమశిక్షణా రాహిత్యానికి పాల్పడితే వారిపై వివిధ క్రమశిక్షణ చర్యలు తీసుకుంటారు. శాంతి భద్రతలు పరిరక్షించవలసిన బాధ్యత పోలీసులదే కనుక క్రమశిక్షణ తప్పనిసరి.

పై అధికారుల పట్ల విశ్వాసము, గౌరవము, సభ్యతతోను నడుచుకొనవలెను. ఉన్నతాధికారుల సూచనల మేరకు నడుచుకొనవలెను. వ్యవస్థపై భక్తి విశ్వాసములు, నిత్య, సుశిక్షత, సంసిద్ధత కలిగియుండవలెను.

రాజకీయ ఉద్యోగుల పట్ల మర్యాదగాను, వినయముగాను ఉండవలెను. వారికి శాసనమును శాసించు అధికారము కలదు.

సహోద్యోగుల పట్ల రాగద్వేషాలకు దూరంగా ఉంటూ, ఐక్యతను, సోదర భావాన్ని వృద్ధి చేసుకొనవలెను. భాష, కుల, మత, వర్గ ప్రాంతీయ తత్వాలకు అతీతంగా ఉండాలి. అందరితోను కలుపుగోలు తనముతోను, హుందాతనముతోను మెలగాలి. ఒకరినొకరు మర్యాద ఇచ్చిపుచ్చుకొనవలెను. ఎవరు ముందుగా విష్ చేయలి అనే పద్ధతి కి దూరముండాలి. అది ఒక గ్రీటింగ్ పలకరింపు, కుశలప్రశ్న మాత్రమే అని గ్రహించి చిన్న పెద్దా తేడా లేకుండా ఉండాలి (సాధారణముగా చిన్నవారు ముందుగా పెద్దలకు చేస్తారు). కుల, ధన ప్రమేయం లేకుండా అందరితో స్నేహభావము కలిగివుండాలి. అవసరమైనప్పుడు ఒకరిపైఒకరు సమస్యలను అవగాహన చేసుకొని తీర్చుకొన వలెను.

సెల్యూట్‌లు :

1. పోలీసులు వారి కంటే పై హోదా గల పోలీసు ఆఫీసర్ల యెదుట వెళ్లుచున్నప్పుడు, మాట్లాడుచున్నప్పుడు, సంబోధించు చున్నప్పుడు సెల్యూట్ చేయవలెను. అయితే కానిస్టేబుల్సు రిక్రూట్లుగా ట్రైనింగ్‌లో యున్నప్పుడు తప్ప హెడ్ కానిస్టేబుల్స్‌కు సెల్యూట్ చేయరాదు.

2. యూనిఫారంలో ఉన్న సబార్డినేట్ పోలీసు ఆఫీసర్లు, ప్రభుత్వ సివిల్ గజిటెడ్ ఆఫీసర్లందరికినీ, యూనిఫారంలో వున్న నావికా, వాయు, విమాన, మిలిటరీ ఉప దళములకు చెందిన ఉద్యోగులందరికి వారితో సంభాషించునప్పుడు సెల్యూట్ చేయవలెను.

3. యూనిఫారంలో యున్న సొబార్డినేట పోలీసు ఆఫీసర్లు, మెజిస్ట్రేటు డ్యూటీలో వున్న మెజిస్ట్రేట్లు అందరికి సెల్యూట్ చేయవలెను.

4. ఒక పోలీసు ఆఫీసర్లు, సెల్యూట్ పొందుటకు అర్హతగల మరియొక ఆఫీసరును దాటి పోవుచున్నప్పుడు, అతనిని సమీపించక పూర్వము మూడడుగులు ఉండగనే తల, కండ్లు, సెల్యూట్ పొందు ఆఫీసరు వైపు త్రిప్పి నిలబడకుండా సెల్యూట్ చేసి, అతనిని దాటిన తర్వాత మూడడుగులు వేసి చెయ్యి దించవలెను.

5. ఒక పోలీసు ఆఫీసరు నిలబడి యుంటే సెల్యూట్ పొందుటకు అర్హత గల ఆఫీసరు పోవునపుడు "సావధాన్"కు వచ్చి సెల్యూట్ చేయవలెను. ఒకవేళ కూర్చొని వుంటే నిలబడి సెల్యూట్ చేయవలెను.

6. సబార్డినేటు పోలీసులు సైకిలు, మోటారు సైకిలు నడుపునప్పుడు సెల్యూట్ చేయరాదు. వారి రెండు చేతులు హ్యాండిల్ బార్‌పై నుంచి తిన్నగా చూడవలెను. మోటారు బండి నడిపేటప్పుడు స్టీరింగు మీద చేతులు తీయరాదు.

7. పోలీసు ఆఫీసర్లు, యూనిఫారం, తలపాగా ధరించనప్పుడు కూడా సెల్యూట్ చేయవచ్చును.

8. ఒక సీనియర్ ఆఫీసరు పోలీసు స్టేషనులోనికి గాని, తరగతి గదిలోనికి కాని ప్రవేశించినప్పుడు ఆ గదిలో ఉన్న సిబ్బంది వారి వారి స్థలములలో కాని, పనులలో కాని తిరిగి కూర్చుండమని చెప్పు వరకు "సావధాన్"లో నిలబడి యుండవలెను. ఆ సీనియర్ ఆఫీసరు వెంబడి ఒక జూనియర్ ఆఫీసరు వచ్చిన యెడల, ఆ జూనియర్ ఆఫీసరు "సావధాన్"లో నిలుచుటకు ఉత్తర్వు చేయవలెను. లేక ఏ సీనియర్ ఆఫీసరైనా గదిలోనికి ప్రవేశించుటను మొదట చూచిన వ్యక్తి వారి రాకను తెలుటకు తక్కిన వారికి సావధాన్ లేక ఎటనేషన్ అని కేక వేయవలెను.

## పై అధికారులను సంప్రదించుట, విన్నపములు విన్నవించుట :

సబార్డినేట్ పోలీసు ఆఫీసర్లు మరియు సిబ్బందిపై అధికారులను మొదట సంప్రదించునప్పుడు సెరిమోనియల్ డ్రస్‌లో సంప్రదించవలెను. అంటే ఆఫీసర్లు, శ్యామ్ బ్రౌన్ బెల్టు, సిబ్బంది టోపిపై ఫ్లూమ్ (ఈకలు) పెట్టుకొనవలెను.

సిబ్బంది కాని, సబార్డినేట్ ఆఫీసర్లు కాని వారి విన్నపములు చెప్పుకొన దలిస్తే కూడా పై విధముగా డ్రస్సు ధరించవలెను. చెప్పే విన్నపములు వినయ విధేయతతో చెప్పుకొనవలెను.

## ప్రకృతి వైపరీత్యాలు పోలీసు బాధ్యతలు

భూకంపములు, తుఫాను వరదలు మరియు యితర రైలు ప్రమాదములు మొదలగు ప్రకృతి వైపరీత్యములు సంభవించినప్పుడు పోలీసులు నిర్వహించ వలసిన బాధ్యత. ఎ.పి.పి.యమ్. ఆర్డరు నెం. 388.

భూకంపములు, తుఫాను, వరదలు మరియు రైలు ప్రమాదములు మొదలగు ప్రకృతి వైపరీత్యములు ముందుగా తెలియకుండా సంభవించును. కాబట్టి అట్టివి సంభవించినప్పుడు జరగవలసిన పోలీసు ఏర్పాట్లు చేయవలసి వుండును. అటువంటి పరిస్థితులలో ప్రాణ, ఆస్తి నష్టము కలుగకుండా కాపాడుట, శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసు అధికారులు

సాధ్యమైనంత సహాయ సహకారాలు అందించుట విధిగా భావించవలెను. రెవెన్యూ, పబ్లిక్ వర్క్స్ యితర శాఖలకు రక్షణ ఏర్పాట్లులో అన్ని విధముల పోలీసుల సహకారము అందించవలెను. ఈ వైపరీత్యములకు గురియైన వారికి ఆశ్రయం మరియు పునరావాసం కల్పించుటయందు ప్రత్యామ్నాయమై మరియు నివారణోపాయ చర్యలను సాధ్యమైనంత త్వరగా తీసుకొనుట యందు పై మూడు డిపార్టుమెంట్లు వారికి సహాయము అందించవలెను. ఇటువంటి వైపరీత్యములు సంభవించినప్పుడు అత్యవసర పరిస్థితులలో వాటిని ఎదుర్కొనుటకు తమ క్రింది ఉద్యోగులు మానసికంగా అప్రమత్తతో వుండునట్లు చూచుట ప్రతి పోలీసు అధికారి యొక్క కర్తవ్యము.

2. కొన్ని ప్రకృతి వైపరీత్యములను కొంతవరకు ముందుగా వూహించి తగు జాగ్రత్త తీసుకొనవచ్చును. ఉదా: వరదలు సామాన్యముగా వర్షాకాలములో సంభవించును. అటువంటి వరదల వలన తగ్గు ప్రదేశములు మునిగిపోవుట, చెరువులకు గండ్లు పడుట, నదులకు కట్లు తెగిపోవుట మొదలగునవి అదే ప్రదేశములో లేక యితర ప్రదేశములలో జరుగవచ్చును. ఇటువంటి పరిస్థితులలో తీసుకొనవలసిన చర్యలను గురించి ఒక పథకమును జిల్లా పోలీసు అధికారి (ఎస్.పి.) తయారు చేసి డి.జి.పి. వారి అనుమతికి పంపెదరు. ఈ పథకము క్రింద వరద తాకిడికి గురి కానున్న లేదా వరద ముంపునకు గురియైన ప్రదేశముల నుండి ప్రజలను, పశువులను ఖాళీ చేయించుట అందుకై రవాణా సౌకర్యములను అభ్యర్ధించుట ఆ ప్రదేశములలో రక్షణ సౌకర్యములు చూచుట మున్నగు అంశములు ఉండును. ఈ ప్రదేశములలో కాపలా ఏర్పాట్లు శాంతి భద్రతలు పరిరక్షణ ఆస్తి మరియు ప్రాణ నష్టము కలుగకుండా కాపాడుటలో సహాయము మొదలగునవి కూడా ఈ పథకము క్రింద వచ్చును. తప్పిపోయిన పిల్లలను వారి తల్లిదండ్రులకు లేక సంరక్షకులకు చేర్చుట శవములను వెతికి వాటి గురించి పరిశ్కరించుట, తప్పిపోయిన వారి జాడను తీసుకొనుట, కేసులను దర్యాప్తు చేయుట, జన సమర్ధములో ట్రాఫిక్ కంట్రోలు

చేయుట సత్వర వార్తలు అందించుటకు వైర్‌లెస్ సౌకర్యములు కల్పించుట మొదలగు వాటి కొరకై అవుట్ పోస్టులను ప్రారంభించవలెను.

3. వరదలు, తుఫాను గురించి అపాయకర్మైన వార్తను దగ్గరలో వున్న స్థానిక పోలీసు స్టేషన్‌కు తత్సమయములలో అందిన వెంటనే వారు దీనిని సంబంధిత సంస్థలు ఐన రెవెన్యూ, పబ్లిక్ వర్క్స్, వైద్య ఆరోగ్య శాఖ అధికారులకు సత్వరమే తెలియజేయపరచవలెను. దిగువ ప్రాంతాలలో వున్నటువంటి నివాసులకు రాబోయే అపాయము గురించి హెచ్చరింపవలెను. తరువాత పైన తెలిపిన పథకము ప్రకారము ఇతర శాఖల సంబంధిత అధికారులకు వీలైనంత సహాయము అందజేయవలెను. కాని తన అవసర విధులకు భంగము కలగకుండా చూచుకొనవచ్చును.

4. సమాచారము అందిన వెంటనే ఎస్.పి. గారు తగినంత పోలీసు బలగముతో ఆ ప్రదేశమునకు వెళ్ళి ఆ పరిస్థితి యొక్క తీవ్రతకు సంబంధించిన సమాచారమును సేకరించి దానిని డి.జి.పి. రేంజి మరియు సి.ఐ.డి., డి.ఐ.జి. గారికి మరియు జిల్లా కలెక్టరుకు త్వరితముగా దానిని అందజేయవలెను. అప్పుడు ఉన్న పరిస్థితికి సాధారణముగా రెండవ పేరాలోని పథకమును కొద్దిగా గాని లేక పూర్తిగా గాని అమలు పరుచుటకు ఏర్పాట్లు చేయవలెను. పరిస్థితి తీవ్రత గురించి అదనపు పోలీసు బలగమును దగ్గరలో వున్న వరదలకు గురికాని ప్రాంతమునుండి అవసర్మైనచో రప్పించవలెను. అంతేకాక యింకను అవసర్మైనచో కలెక్టరును అభ్యర్థించి దగ్గరలో వున్న సైన్యమును లేక యితర జిల్లాకు రాబోవు వరదల అపాయము గురించి హెచ్చరికలు పంపవలెను.

5. వరద తాకిడికి గురియైన ప్రాంతము యొక్క సబ్ డివిజినల్ ఆఫీసరు జనరల్ కంట్రోలు ఆపరేషన్‌కు మరియు ఎస్.పి. గారి పర్యవేక్షణ క్రింద యిమ్మీడియట్ చార్జ్ అగును సంబంధిత ఎస్.పి. గారు అట్టి దానినికి గురియైన పరిస్థితులను డి.జి.పి. జిల్లా కలెక్టరుకు రేడియో ద్వారా తెలియపరిచి వెంటనే పూర్తి సమాచారమును విశదీకరించి పంపవలెను.

# Miscellaneous Subjects

# మిస్ లేనియస్ సబ్జెక్ట్స్

# ప్రకృతి వైపరీత్యాలు-పోలీసు బాధ్యతలు

అగ్ని ప్రమాదము వాటిల్లినప్పుడు పోలీసు వారి యొక్క విధులు

### 1. అగ్నిమాపక యంత్రమును పిలిపించుట.

అగ్ని ప్రమాదము సంభవించిన వెంటనే ఆ దగ్గర్లో వుండు మొట్టమొదటి పోలీసు అధికారి ఆ సమాచారము తెలిసిన వెంటనే దగ్గరలో వున్న అగ్ని మాపక దళమును లేక అగ్నిమాపక యంత్రములు గల చోటునకు టెలిఫోను ద్వారా కాని లేక ఒక అత్యవసర వార్తాహరుని ద్వారా గాని ఆ అధికారి పేరు హోదా ప్రమాదము జరిగిన స్థలము ప్రమాద తీవ్రతను సాధ్యమైనంత క్లుప్తంగా తెలియపరచవలెను. ఆ తరువాత దగ్గరలో వున్న పోలీసు స్టేషన్‌కు పై విషయము తెలియపరిచి ప్రమాదము జరిగిన స్థలమునకు బాధితుల సహాయార్థము వెల్లవలెను.

### 2. పోలీసు అధికారి ప్రమాదము జరిగిన చోటకు వెళ్ళవలెను.

ప్రమాద స్థలమునకు దగ్గరలోని ఏ పోలీసు అధికారి ఐనను విధి నిర్వహణలో నెప్పటికి ప్రమాదము గురించిన సమాచారము తెలిపిన వెంటనే ఆ స్థలమునకు వెళ్ళవలెను.

### 3. పోలీసు స్టేషన్‌లో తీసుకొనవలసిన చర్య.

ప్రమాదము గురించిన సమాచారము అందిన వెంటనే పోలీసు స్టేషన్‌లో యుండి సీనియర్ పోలీసు అధికారి క్రింద కనబరచిన చర్యలు వెంటనే తీసుకొనవలెను.

ప్రమాదమును గురించి ఖచ్చితమైన సమాచారమును వెంటనే దగ్గరలోని అగ్నిమాపక కేంద్రమునకు గాని, అగ్నిమాపక సిబ్బందికి గాని అతి శీఘ్రగతిలో వీలైన పద్ధతిలో సమాచారమును తెలియపరచవలెను. సాధారణముగా అగ్నిమాపక పరికరములను హెడ్ క్వార్టర్స్ నుండి 30 మైళ్ళ దూరము గల ప్రదేశములకు కూడా వెళ్ళవలెనని ప్రభుత్వము ఆదేశించినది. ఆ సీనియర్ అధికారి

క్రింద విషయములలో తగు సమీక్షలు ఉపయోగించుకొనవలెను.

1. అగ్ని మాపక కార్యాలయము లేదా యంత్రము ప్రమాదము జరిగిన చోట నుంచి వున్న దూరము పరిగణలోనికి తీసుకొని సరియైన సహాయాలు అందగలదా లేదా అని .

2. అగ్నిమాపక వాహనము దూరప్రయాణము చేయుటకు ఆ ప్రమాద పరిస్థితి తీవ్రమైనదా లేదా అని గమనించవలెను.

3. అవసర్మైనచో వైద్య సహాయము మరియు అంబులెన్సులను పంపించవలెను.

4. తదుపరి వున్నత హోదా అధికారిని సాయుధ పోలీసు అధికారిని అగ్ని ప్రమాదమునకు సమీపములో ఉన్న హెడ్ క్వార్టర్స్ నందు ఉన్నచో తెలియపరచి అందుబాటులో వున్న పోలీసు సిబ్బంది అంతటిని విధి నిర్వహణకు అగ్ని ప్రమాదము జరిగిన స్థలమునకు పంపవలెను.

5. అగ్ని మాపక కార్యాలయము ప్రమాద స్థలమునకు దగ్గరలో లేనప్పుడు అందుబాటులో వున్న ఫైర్ హుక్స్, రాక్స్ మరియు ఫైర్ బకెట్స్‌లను పంపించవలెను.

6. ప్రమాదములో 50వేలకు లేదా అంతకుమించి అస్థి నష్టము లేదా ప్రాణ నష్టము సంభవించినపుడు ఆ విషయములను డి.యస్.పి.గారికి లేదా ఎస్.పి. గారికి గాని ఫిరాయదు చేయవలెను.

**4. చుట్టుప్రక్కల మున్న స్టేషన్ల నుంచి సహాయము.**

ముఖ్యమైన ప్రమాద స్థలమునకు దగ్గరలో రెండు లేక అంతకన్న ఎక్కువ పోలీసు స్టేషన్లు వున్నచో ప్రమాద స్థలమునందున్న సీనియర్ పోలీసు ఆఫీసరు దగ్గరలోవున్న ఇతర పోలీసు సిబ్బందిని సాయుధ పోలీసు సిబ్బంది తగిన రీతిలో గుంపులను అదుపులో వుంచుటకు మరియు అగ్ని ప్రమాదమును తగ్గించుటకు పిలిపించవలెను.

**5. ప్రమాద స్థలములను శుభ్రముగా వుంచుట**

అధికారులను మంట చుట్టు వలయముగా ఏర్పరచి గుంపును దూరముగా వుంచుటకు మంటను ఆర్పివేయుటకు కావలసిన నీటిని ఇతర వనరులను చేర్చునట్లు ఆదేశించవలెను.

ఆ సీనియర్ అధికారి ఆ గుంపులోని జనము మంటలలో చిక్కుకున్న ఆస్థిని దొంగిలించకుండా పహరా ఏర్పాటు చేయవలెను. ఈ పహరా మనుష్యులు సాధారణముగా సంబంధిత స్టేషన్ నుండి వచ్చెదరు. వ్యర్థాలాపన చేయువారిని వలయమునుండి తొలింగించవలెను.

**6. పోలీసులను రిజర్వులో ఉంచుట.**

పోలీసు అధికారులు ప్రమాద స్థలమునకు వచ్చిన వెంటనే ఒక అధికారికి దానిని ఇన్‌ఛార్జిగా నియమించి వారిని విధి నిర్వహణలో వుంచినట్లు, అదనముగా వున్నటువంటి బలగమును ఆ ఆఫీసరు అజమాయిషీ క్రింద రిజర్వులో వుంచవలెను.

**7. మంటలను ఆర్పుటకు తీసుకొనవలసిన ప్రాథమిక చర్యలు**

ప్రమాద స్థలమునకు వచ్చిన వెంటనే పోలీసు అధికారులు ఈ క్రింది ప్రాథమిక చర్యలు తీసుకొనవలెను.

ఎ. ఇంటిలో ప్రతి వ్యక్తిని బయటికి తీసుకొనిరావలెను. అపాయములో వున్న వ్యక్తులను కాపాడుటకు ప్రయత్నించవలెను

బి. ప్రమాదములో చిక్కుకున్న ఇండ్లను పశువుల పాకలను జాగ్రత్తగా పరిశీలించి ఆ పశువుల కళ్ళకు గుడ్డతోనైనా లేక గోనె సంచితో మూసి బయటకు తీసుకొనివచ్చుటకు గాని లేక వాటి తాళ్ళను విడిపించి అవి తప్పించుకొనునట్లు చేయవలెను.

సి. ఇంటి క్రింది అంతస్తులలో ఉన్నటువంటి కిటికీలను వాకిళ్ళను మూసి వుంచవలెను. ఎందుకనగా వాటి వలన మంట ఎక్కువ అయ్యే అవకాశముంది.

డి. ఆ యింటికి విద్యుచ్ఛక్తి సరఫరా నిలిపివేయవలెను.

ఇ. వైద్య బృందము వచ్చేవరకు గాయపడిన వారికి ప్రాధమిక చికిత్స చేయవలెను.

ఎఫ్. అందుబాటులో వున్నటువంటి వాహనముల ద్వారా ఆస్పత్రికి చేర్చవలెను.

జి. చరాస్థికి సంబంధించినటువంటి సామగ్రి అంతయు ఒక చోట వుంచి దొంగబారినుండి కాపాడుటకు గస్తీ ఏర్పాటు చేయవలెను.

హెచ్. ఆ సామగ్రి స్వంత దారులకు వివరములు తెలుపు పట్టీ యివ్వవలెను.

8. అగ్నిమాపక యంత్రములు వచ్చు వరకు తీసుకొనవలసిన చర్య.

అక్కడ వున్నటువంటి పోలీసు అధికారులు దగ్గరలో వున్నటువంటి అగ్నిమాపక యంత్రములు వచ్చువరకు మంటను ఆర్పివేయుటకు వీలైనన్ని చర్యలు తీసుకొనవలెను. సులభముగా కాలెడు వస్తువులన్నియు మంట వ్యాపించకుండా వుండునట్లు దూరముగా వుంచవలెను.

9. అగ్ని మాపక యంత్రమునకు దారి చూపుట.

ఎ. అగ్ని మాపక దళమువారికి ప్రమాదము జరిగిన చోట సామాన్యముగా ఖచ్చితముగా తెలియదు కనుక ప్రజలు లేదా అక్కడ వున్న పోలీసు అధికారులు ముఖ్య రహదారి యందు నిలబడి అగ్నిమాపక యంత్రమునకు దారి చూపవలెను. అక్కడ విధి నిర్వహణలో వున్నటువంటి ఇన్‌స్పెక్టరు నుండి హెడ్ కానిస్టేబుల్ హోదా వరకు గల పోలీసు అధికారులు పై విషయములను బాగుగా గుర్తించుకొని అగ్నిమాపక యంత్రము ప్రమాద స్థలమునకు వచ్చునట్లు చూడవలెను.

బి. ఈ విధముగా అగ్నిమాపక యంత్రమును ప్రమాదస్థలమునకు చేర్చిన తరువాత ఆ స్థలములో వున్నటువంటి పోలీసు అధికారులు దగ్గరలో ఏమైనా నీటి వనరులు లేదా నీటి సరఫరాకు సంబంధించిన వనరులు ఏమైనా వున్నవో చూడవలెను.

10. ఇండ్లను సోదా చేయుట.

ప్రమాదములో చిక్కుకొన్న ఇండ్లపై భాగములను మెట్ల ద్వారా లేక నిచ్చెనలతో చేరి ప్రవేశ ద్వారములన్నింటిని మూసి వుంచవలెను. మెట్లద్వారా పోవుటకు వీలుగా ఉవన్నప్పుడు కిటికీల ద్వారా జాగ్రత్తగా వెళ్ళవలెను. ఆ విధముగా ప్రవేశించిన తరువాత బయటి గాలి లోపలికి ప్రవేశించకుండా కిటికీలను మూసి వుంచవలెను.

11. కాలుచున్న ఇండ్లలో సంచరించుట

కాలుచున్న ఇండ్లలో సంచరించుటకు చేతులమీద లేదా మోకాళ్ళ మీద ప్రాకుట చాలా మంచిది పొగవలన ఊపిరి అందకపోవుటను నివారించుటకు ముక్కుకు నోటికి అడ్డముగా ఒక తడిగుడ్డను కట్టవలెను.

12. నిచ్చెన ద్వారా రక్షణ

ఎప్పుడైతే ఒక వ్యక్తిని కిటికీ నుంచి లేదా నిచ్చెన ద్వారా రక్షించునప్పుడు సంబంధిత పోలీసులు అన్ని సమయముల నిచ్చెనమీద దిగునప్పుడు తన బరువునంతయు జాగ్రత్తగా కేంద్రీకరించవలయును. నిచ్చెన మీద దూరదూరముగా అడుగులు వుంచి దిగుట శ్రేయస్కరము.

13. అగ్ని ప్రమాదము సంభవించునపుడు పోలీసులకు గల అధికారములు.

ఐ.పి.సి. చట్టములోని 81వ సెక్షన్ ప్రకారము అగ్ని ప్రమాదమును నివారించుటకు విధి నిర్వహణలో వున్న పోలీసు అధికారులకు కొన్ని విశేష అధికారములున్నవి. మంటను ఆర్పివేయు ప్రయత్నమునందు ఏదైనా సామగ్రి లేదా వస్తువులకు నష్టము కలిగించునప్పుడు ఈ సెక్షను వారికి రక్షణ కల్పిస్తుంది. పై అధికారము కానిస్టేబుల్స్ కన్నా ఎక్కువ హోదాలో వున్నవారికి మాత్రమే వర్తిస్తుంది.

ఎ. ఎవ్వరైనా వ్యక్తులు మంటను ఆర్పివేయు ప్రయత్నములో ఆటంకపరచుట, లేక అడ్డములు కల్పించినపుడు వారిని ఆ స్థలములలో నుండి తొలగించుట ఆస్థి లేదా ప్రాణ నష్టము జరగకుండా వుంచుట, ప్రమాద స్థలమునకు వున్న మార్గమును మూసివేయుటకు అధికారము కలదు.

బి. తనకు గాని లేదా తన ఆజ్ఞకు లోబడి విధి నిర్వహించుచున్నటువంటి వారు గాని మంట ఆర్పివేయు ప్రయత్నములో ఏదైనా ఇండ్ల ద్వారా ప్రవేశించుటకు అడ్డముగా నున్నటువంటి వస్తువులు తొలగించుటలోను సాధ్యమైనంత తక్కువ నష్టము కల్గించవలెను.

సి. ప్రమాద స్థలములో వున్నటువంటి సీల్లుపైపులలో ఎక్కువ వత్తిడి కలుగచేయుటకుగాను దగ్గరలో వున్న ఇతర పైపులను మూసివేయుటకు అధికారము కలదు.

డి. అగ్నిమాపక యంత్రము లేని చోట అగ్ని ప్రమాదము సంభవించినప్పుడు దగ్గరలో ఏదైనా అగ్నిమాపక కేంద్రము వున్నచో దాని యొక్క ఇన్‌చార్జ్ వ్యక్తిని మంటను ఆర్పు ప్రయత్నములో తగిన సహాయము అందించునట్లు ఆదేశించవచ్చును.

ఇ. అట్టి పరిస్థితులలో ఆస్థి, ప్రాణ నష్టము సంభవించకుండా ఉండుటకు కావలసిన చర్యను చేపట్టవచ్చును.

## 14. మంటలను ఆర్పుట అగ్నిమాపక దళము యొక్క కర్తవ్యము, శాంతి భద్రతలు వాటి పరిరక్షణ :

అగ్నిమాపక కేంద్రము సమీపములో ఏదైనా అగ్నిప్రమాదము సంభవించినప్పుడు, అగ్నిమాపక దళము ఆ ప్రదేశము చేరుకొనిన వెంటనే సీనియర్ అగ్నిమాపక దళాధికారి మంటలను ఆర్పు పనులలో ఇన్‌ఛార్జిగా వ్యవహరించుట ముఖ్య విధి. కాని పోలీసు వారు మాత్రము మంటలను ఆర్పు ప్రయత్నములో స్వయంగా పాల్గొనరాదు. కానీ సీనియర్ అగ్నిమాపక దళాధికారి ఆదేశించిన సహాయము చేయవలసి వుండును. శాంతి భద్రతల పరిరక్షణ పోలీసుల యొక్క ప్రధాన కర్తవ్యము.

అగ్ని ప్రమాద స్థలములలో గుంపు నుంచి అగ్నిమాపక దళమునకు ఏ విధమైన ఆటంకములు కలుగకుండా చూచుట పోలీసుల విధి.

పోలీసు స్టేషన్ పరిధిలో అగ్నిమాపక దళమునకు పోలీసులు తమ సహాయ సహకారములు సంపూర్ణముగా అందించవలయును.

15. **తుఫాను, వరదలు, అగ్ని ప్రమాదములు జరిగినప్పుడు వెంటనే తీసుకొనవలసిన చర్య :**

దెబ్బతిన్న గ్రామాలను చేరిన వెంటనే యుద్ధ ప్రాతిపదికపై రక్షణ, సహాయ కార్యకలాపాలను చేపట్టాలి.

నష్టపడిన వారికి సహాయ కార్యకలాపాలతో పాటు ఉదారంగా ఆర్థిక సహాయం కూడా చేయాలి.

పూర్తిగా కూలిపోయిన / ధ్వంసమైన ఇండ్లను నష్ట పరిహారము ఇస్తూ ప్రతి బాధిత కుటుంబానికి 25 కిలోల బియ్యము ఇవ్వాలి.

శవాలు, కళేబరాలు కుళ్ళిపోక ముందే వాటిని పూడ్చటానికి పోలీసు శాఖ చర్య తీసుకోవాలి. అవసరమైతే ప్రతిఫలము ఇచ్చి కూలీలను వినియోగించుకోవడానికి పోలీసు శాకకు అధికారము ఇవ్వబడినది.

వైద్య సదుపాయాలు

తుఫానుకు గురియైన ప్రజలకు వెంటనే టీకాలు వేయడానికి, విటమిన్లు మున్నగు మందులు పంచడానికి ఆ ప్రాంతాలకు వైద్య బృందాలను జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారిని పంపాలి. పట్టణాలలో మునిసిపాలిటీ సిబ్బంది తగిన శుభ్రత పరమైన చర్యలు తీసుకోవాలి. బావులలోను మరియు మంచినీటి వనరులలో క్లోరిన్ కలపాలి. అత్యవసర పరిస్థితులు వచ్చినప్పుడు జిల్లా వైద్యాధికారులు ప్రభుత్వ/ప్రైవేటు డాక్టర్ల జాబితాను తయారు చేయాలి. తగినన్ని అంబులెన్సులు

సిద్ధంగా వుంచాలి. అంబులెన్సులు లేకపోతే మామూలు వాహనాలను తాత్కాలికంగా అంబులెన్సులుగా మార్చాలి.

వివిధ రకాలైన అంటు వ్యాధులు ప్రబలుతాయి. అంటువ్యాధులు ప్రబలకుండా టీకాలు సరఫరా చేయాలి. అతిసారము, మలేరియా నివారక మందులు. బాధనాశక మందులు యాంటి అలెర్జిక్ మందులు, పసిబిడ్డల మందులు, శ్వాస కోశ సంబంధమైన మందులు, అంటురోగాల చికిత్స కోసం మందులు స్టోరులో అత్యధికంగా ఉంచాలి.

బ్లీచింగ్ పౌడరు, క్లోరిన్ వంటి మందులు, నీటి శుభ్ర పరిచే మందులు, ఫినాయిల్ సరఫరా చేయాలి. మంచినీటి రవాణా చేయడానికి నీటి ట్యాంకర్లు, డ్రమ్ములు, జెర్రి క్యానులు ఉంచాలి.

**ఆహారము :**

1. జిల్లాలోని సప్లయ్ అధికార్లు, తీర ప్రాంతాలకు తగినన్ని బియ్యపు బస్తాలను రవాణా చేయాలి.
2. అవసరాన్ని బట్టి సెలవు దినములలో సైతము, అప్పు మీదైనా సరే భారత ఆహార సంస్థ నుండి ఆహార ధాన్యాలను పొందాలి.
3. నిల్వ ఉండేటటు వంటి బ్రెడ్డు, బన్ను వంటి తిను పదార్ధములను నిల్వలో ఉంచాలి.
4. ఆహారపు ప్యాకెట్లను, పాల ప్యాకెట్లను ఇతర ఆహారపు పొట్లాలను హెలికాప్టరు ద్వారా జారవిడిచే ఏర్పాటు చేయాలి.

**పోలీసు శాఖ :**

1. అన్ని వేళలా పోలీసులు అప్రమత్తులై ఉండాలి.
2. గృహాలను ఖాళీ చేసి ఆశ్రయాలకు వెళ్ళవలసిందిగా ప్రజలకు సలహా ఇచ్చినప్పుడు ఆస్తుల విషయములో ఎలాంటి దొంగతనము జరుగకుండా ఆ ప్రాంతాలను నిరంతరము కనిపెట్టి వుండాలి.

3. ప్రజలు తాము లేని సమయములో తమ ఆస్తుల, వస్తువులను సక్రమంగా కాపలా కాస్తున్నారని ప్రజలలో నమ్మకము ఏర్పడాలి.

4. కాబట్టి పోలీసు శాఖ ప్రజలలో నమ్మకాన్ని కలిగించడానికి సర్వ విధాల కృషి చేయాలి.

5. వీలైనప్పుడు స్థానికులు సహాయాన్ని వినియోగించుకోవాలి.

## పౌర రక్షణ :

### స్వచ్ఛంధ సేవాదళము

ఈ సంస్థ 1959 సం. నుండి కేంద్ర ప్రభుత్వ వుత్తర్వుల మేరకు స్థాపించబడినది. సహజముగా 18 సం. నుండి 50 సం.లు వయస్సు కలిగి దేహదారుడ్యము గల అని మతములకు చెందిన వ్యక్తులను యీ సంస్థలో చేర్చుకొనవచ్చును. 3వ తరగతి 4వ తరగతి ఉద్యోగులను కూడా ఈ సంస్థలో చేర్చుకొనవచ్చును. యిందులో 45 సం.లు దాటిన స్త్రీలను కూడా చేర్చుకొనవచ్చును.

**విధులు :** అంతరంగిక విధులలో యీ సంస్థ పోలీసువారికి సహాయకారిగా ఉండునము. వైమానిక దాడి, అగ్ని ప్రమాదము, వరదలు, మరియు అంటువ్యాధులు ప్రబలినప్పుడు అత్యవసర పరిస్థితులలో వీరు సమాజమునకు సేవ చేయవలెను. మరియు మత సామరస్యము కాపాడుట, సాంఘిక అభివృద్ధికి సంబంధించిన అన్ని విధములైన కార్యక్రమములలో పాల్గొనుట వీరి యొక్క విధి.

వీరు విధులలో నిర్వర్తించిన కాలమునకు రోజుకు రు.15/- ప్రకారము 1984 సం.నుండి నిర్ణయించబడినది. వీరికి యూనిఫారం అలెవెన్సు మరియు ప్రయాణభత్యము ప్రత్యేకంగా యిచ్చెదరు. వీరి సేవలు వినియోగించుకున్న సంస్థ, వారి యొక్క ఖర్చులు భరించవలెను.

యీ సంస్థకు రాష్ట్రములో డిప్యూటీ ఇన్స్పెక్టరు జనరల్ ఆఫ్ పోలీసు అధినేతగా వుండి కార్యక్రమములను నిర్వర్తించును. వీరితో సహకరించుటకు కొంతమంది కమాండెంట్లు మరియు రెండు జిల్లాలకు ఒక డిప్యూటీ పోలీసు సూపరింటెండెంట్ ప్రతి జిల్లాకు ఒక రిజర్వు ఇన్స్పెక్టరు కొంత మంది రిజర్వు హెడ్ కానిస్టేబుల్స్ వీరు యొక్క విధులను పరిరక్షించెదరు.

## రైలు మరియు విమాన ప్రమాదము మరియు జాగ్రత్తలు

పై ప్రమాదములు అనుకోకుండా, ఉన్నట్లుండి ఊహించని రీతిలో జరుగును. ఇలాంటి ప్రమాదములు జరిగినప్పుడు ప్రతి పోలీసు ఆఫీసరు తన వద్ద పనిచేసే సిబ్బందిని మానశికంగాను, శారీరకంగాను ఎదుర్కొనడానికి సిద్ధంగా వుంచాలి. సిబ్బందికి అలాంటి పరిస్థితిని ఎలా ఎదుర్కోవాలి అనే విషయాన్ని తెలియజేయాలి. అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకుంటూ ప్రజల ఆస్థిని మరియు ప్రజా శాంతిని కాపాడాలి.

తగినంత రవాణా సదుపాయం కల్గించాలి. దెబ్బతిన్న ప్రజలను ప్రధమ చికిత్స చేసి చేసి దగ్గరున్న ఆసుపత్రులను తరలించాలి. చనిపోయిన శవాలను గుర్తించి సంబంధించిన వారికి పోస్టుమార్టెమ్ చేసిన తర్వాత అప్పగించాలి. టెలిఫోన్లు ద్వారా వైర్‌లెస్ సెట్‌ల ద్వారా సందేశములను సమర్ధవంతంగా పంపాలి.

రాత్రి వేళలయితే జనరేటరును ఏర్పాటు చేయవలెను. అవసరమైన సంఖ్యతో తగినన్ని మందులతో మెడికల్, పారామెడికల్ సిబ్బందిని రప్పించాలి. ఆహార సరఫరా కోసం తగిన ఏర్పాట్లు చేయాలి. పసిబిడ్డల ఆహాల విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలి.

రైలు ఆగిపోయినప్పుడు రైలు మార్గాన్ని బాగు చేయడానికి ఏర్పాట్లు చురుకుగా చేయాలి.

ట్రాఫిక్ కంట్రోలు చేయాలి. ప్రమాదములో ప్రముఖులు మహా ప్రముఖులు ప్రమాదములో వున్నట్లయితే వారికి ప్రధమ స్థానములో సేవలందించాలి.

ప్రమాదము జరిగిన గ్రామము / పల్లె యొక్క గ్రామాభివృద్ధి అధికారి జరిగిన మొత్తము విషయము దగ్గరలో వున్న పోలీసు స్టేషనుకు మరియు మెజిస్ట్రేటుకు తెలియజేయాలి.

ప్రమాదము జరిగిన గ్రామము / పల్లె యొక్క గ్రామాభివృద్ధి అధికారి జరిగిన మొత్తము విషయము దగ్గరలో వున్న పోలీసు స్టేషనుకు మరియు మెజిస్ట్రేటుకు తెలియజేయాలి.

ప్రమాదము జరిగిన విమానము / రైలు ఏ దేశానికి / నగరానిదో దానిపై వ్రాసి యున్న గుర్తులను బట్టి గుర్తించాలి. ఆ విమానము యొక్క సొంతదారుని పేరు గుర్తుంచుకోవాలి. నడిపే వ్యక్తి పేర్లు గుర్తించాలి.

ప్రమాదము జరిగిన సమయము, స్థలము మరియు తేదీని తెలియపరచాలి.

బయలుదేరిన సమయాన్ని తెలుసుకోవాలి.

అందులో ప్రయాణించే ప్రయాణికుల సంఖ్యను, వారిని గుర్తించాలి.

ఎంతమందికి దెబ్బలు తగిలాయి, ఎంతమంది చనిపోయారు, పేర్లు అడ్రసులు తెలుసుకోవాలి.

ప్రమాద స్థలానికి దగ్గరలో వున్న పోలీసు అధికారి కాని మెజిస్ట్రేటు కాని సమాచారాన్ని ఢిల్లీ వున్న పౌర విమాన సంస్థ డైరెక్టరు జనరల్ గారికి పంపాలి.

ప్రమాద స్థలములో గార్డును వేసి ఆస్తికి ఎలాంటి భంగము కలుగకుండా చూడాలి.

వీలైనంత త్వరగా ఫొటోలు తీసి వార్తా పేపర్లలో ప్రచురించాలి. అవయువాలు గుర్తించుటకు వీలుకాక పోయినట్లయితే వాటిని భద్రంగా నిలువచేయాలి.

అక్కడ వున్న సాక్ష్యాల యొక్క అడ్రసులు తీసుకోవాలి. ప్రజలు సమూహాముగా, గుంపులుగా ప్రమాదస్థలానికి వస్తారు. వారిని అదుపులో వుండేటట్లు చూడాలి.

చనిపోయిన వ్యక్తులను గుర్తించిన తర్వాత అక్కడ నుండి తీసివేయవలెను. లేక సంబంధిత వ్యక్తులకు అప్పగించవలెను.

పైలెట్ చనిపోయినట్లయితే తప్పని సరిగా పోస్టుమార్టమ్ పరీక్షలు నిర్వహించాలి.

పౌర విమాన సంస్థ వారికి పోలీసు సిబ్బంది సహకరించాలి. ప్రమాద స్థాయిలో దొరికిన పేపర్లు వస్తువులు జాగ్రత్తగా పోలీసుల ఆధీనములో వుంచాలి. సాక్ష్యాలు వున్నట్లయితే స్టేటుమెంట్లు తీసుకోవాలి.

## ఆరోగ్యం - పరిశుభ్రత - మామూలు అంటువ్యాధులు

శరీర విధులన్నీ సక్రమంగా జరుగుతున్నప్పుడు ఆ వ్యక్తి ఆరోగ్యముగా ఉన్నట్లు చెప్పవచ్చు. సంకుచిత ఆహారము, క్రమబద్ధ వ్యాయాయము శరీరాన్ని ఆరోగ్యముగా ఉంచుతుంది. అంతేకాకుండా పరిశుభ్రమైన ఆరోగ్యకరమైన పరిసరాలు కూడా శరీర ఆరోగ్యానికి అవసరమైతాయి. అనారోగ్య పరిసరాల్లో నివసించుట వలన వ్యాధులు వస్తాయి. అటువంటి వాతావరణములో వ్యాధి జనక జీవులు నివశిస్తాయి. వాటికి పరిస్థితులు అనుకూలముగా ఉన్నప్పుడు అవి మనపై దాడెత్తి శరీరములోకి ప్రవేశిస్తాయి. అవి శరీరములో ప్రవేశించి శరీర విధులను కల్లోల పరచి ఆ వ్యక్తిని అస్వస్థునిగా చేస్తాయి. ఈ పరిస్థితినే వ్యాధి అంటారు. సక్రమంగా పనిచేసే శరీర విధులను తాత్కాలికంగా గాని, శాశ్వతంగా గాని కల్లోల పరిచే పరిస్థితిని వ్యాధి అంటారు. వ్యాధి జనక జీవులు శరీరములో ప్రవేశించినది మొదలు ఆ వ్యక్తి అస్వస్థత అయ్యే వ్యవధిలో అనేక దశలుంటాయి. ఈ దశలు అన్నీ కలిపి వ్యాధి పద్ధతి అంటారు.

ఆరోగ్యమే మహాభాగ్యము అన్నారు పెద్దలు. మన జీవిత కాలములో ఏది పోయినా సంపాదించుకొనవచ్చును. కాని ఆరోగ్యము పాడైతే తిరిగి సంపాదించడము మహా కష్టము. ఆరోగ్య సంరక్షణా వ్యవస్థలో వైద్యశాలలు ప్రధాన భాగము. గ్రామీణ ప్రజలు ఆరోగ్య అవసరాలు పట్టణవాసుల ఆరోగ్య అవసరాలకు భిన్నంగా వుంటాయి.

ముఖ్యంగా మన పోలీసు క్యాంపులు పట్టణాలకు కొంత దూరములోను, పల్లెటూర్లకు దగ్గరలోను ఉంటాయి. ప్రతీ యూనిట్ నందు ఒక ఆరోగ్య కేంద్రముంటుంది. వ్యక్తి ఆరోగ్యము ఎంత ముఖ్యమో సమాజ ఆరోగ్యము కూడా అంతే ముఖ్యము. ఈ విషయాన్ని గుర్తు పెట్టుకొని రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు గ్రామీణ పట్టణ జనాభాలకు ఆరోగ్య సంరక్షణా వ్యవస్థలను ఏర్పరిచింది.

ఆరోగ్య పరిశుభ్రతను దృష్టిలో పెట్టుకొని పోలీసు ఆఫీసులు మరియు ఇళ్ళ యందు మరియు క్యాంపుల యందు ఈ క్రింది చర్యలు తీసుకొనవలెను.

1. చేతులు కడుగు కోకుండా ఆహారము తినడము చేయరాదు.
2. అపరిశుభ్రమైన నీరు త్రాగరాదు. ఈ అపరిశుభ్రమైన నీటి వలన రోగ జనక క్రిములు వ్యాప్తి చెందుతాయి. (రెండేళ్ళ నుండి బ్రిటన్‌లో రోగకారక క్రిములతో కలుషితమైన మేత పశువులు తినుట వలన మ్యాడ్ - కౌ అనే వ్యాధి ప్రబలి చాలా సంచలనము సృష్టించినది.)
3. క్యాంపులలో దోమలను, ఈగలను, కీటకములను, ఎలుకలను పారద్రోలాలి. వాటిని నివారించాలి.
4. వైద్యుడు ఇచ్చే మందులను సక్రమంగా వాడాలి.
5. మురికి కాలువలను ఎప్పటికప్పుడు శుభ్ర పరచాలి.
6. మన ఇండ్లలో స్నానపు గదులను శుభ్రంగా ఫినాయిలుతోను, యాసిడ్‌తోను ఎప్పటికప్పుడు కడగాలి.
7. మల బద్ధకము గాని, మూత్రము గాని ఎక్కడంటే అక్కడ చేయరాదు.
8. మరుగుదొడ్లను పరిశుభ్రంగా ఉంచుకొనవలెను.
9. వీధులలో చెత్తా చెదారము ఉంచరాదు. ఎక్కడపడితే అక్కడ వేయరాదు. వీటి వలన ఈగలు, దోమలు ద్వారా కొన్ని సంక్రమణ వ్యాధులు వస్తాయి. ఈ సంక్రమణ వ్యాధులలో మలేరియా, టైఫాయిడ్, పచ్చ కామెర్లు, అతిసార వ్యాధులు ముఖ్యమైనవి.

**మలేరియా :** ఇది చలి జ్వరముతో వస్తుంది. 1880లో చార్లెస్ లావిరస్ మలేరియా పరాన్న జీవిని కనిపెట్టారు. 1897లో రోనాల్డ్‌రాస్ దోమలు మలేరియాను వ్యాప్తి చేస్తాయని నిరూపించాడు.

(ఈ పరిశోధన సికింద్రాబాద్‌లో జరిగింది). ప్లాస్మోడియం అను పరాన్న జీవి వలన మలేరియా వస్తుంది. ఈ పరాన్న జీవి తన జీవితాన్ని రెండు అధిథేయులలో (హోస్ట్) గడుపుతుంది. అవి. 1. మానవుడు. 2. ఎనాఫిలస్ దోమ. దోమ ప్రధాన అధితేయి. మానవుడు ద్వితీయ అధితేయి. ఆడదోమలు మాత్రమే మానవుని రక్తాన్ని పీల్చి వ్యాధిని వ్యాపింపచేస్తాయి. ఈ పరాన్న జీవి మానవుని కాలేయములో ప్రవేశించి అక్కడ కొన్ని మార్పులు చెంది ఎర్ర రక్త కణాలను ఎదుర్కొంటాయి. వ్యాధి లక్షణాలు : చలి జ్వరముతో వస్తుంది. ఇది తిరిగి తిరిగి లేక పదే పదే 2 లేక 3 దినముల కొకసారి వస్తాయి. చిన్న పిల్లలలో మెదడుకు సంబంధించిన మలేరియా వస్తుంది.

మలేరియా చలితో వస్తుంది. జ్వరము విడిచి విడిచి వస్తుంది. ఈ స్థితి దాదాపు 2 నుండి 6 గంటలుంటుంది. ఈ స్థితిలో ఎక్కువ తలనొప్పి, ఒళ్ళు నొప్పులు వస్తాయి. చెమటలు అధికంగా వస్తాయి. చిన్న పిల్లలలో మెదడుకు రక్తాన్ని అందజేసే రక్త నాళాల్లో చేరి పరాన్నజీవులు రక్త ప్రవాహాన్ని ఆపుచేస్తాయి. దీని ఫలితంగా రక్తనాళము పగిలి రక్తము బయటికి కారవచ్చు. ఈ స్థితిలో పిల్లవాడు తెలివి తప్పి చనిపోవచ్చు. బతికి బయట పడినా నాడీమండలము అనారోగ్యముగా ఉంటుంది.

నివారణ : పూర్వము క్వినైన్ అనే ఔషధముతో చికిత్స చేసేవారు. ఇప్పుడు ఇంకా కొన్ని క్రొత్త మందులు కనుగొన్నారు.

మలేరియా వ్యాధి రాకుండా చేయాలంటే దాని సంక్రమణ లేకుండా తప్పించుకోవడమే.

దోమల సంఖ్యను అదుపులో పెట్టాలి.

దోమ తెరలు ఉపయోగించాలి.

మురుగు నీటిపై దోమలు గుడ్లు పెడతాయి కనుక మురుగు నీరు నిల్వ లేకుండా చూడాలి.

మురుగు నీరు ఉన్నట్లు అయితే వాటిపై ఫినాయిల్ కాని కిరసనాయిలు గాని స్ప్రే చేయాలి.

మలేరియా వలన ఉత్పన్నమైన సమస్యలను గుర్తించి భారత ప్రభుత్వము జాతీయ మలేరియా నియంత్రణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. దేశములో మలేరియా వ్యాధిని నిర్మూలించడం దీని ముఖ్య ఉద్దేశ్యం.

**కామెర్లు :**

ఇది రక్తములోను, కణ జాలములోను పసుపురంగు గల బిలి రుబిన్ అనే వర్ణ ద్రవ్యము చేరుట వలన కలిగే వ్యాధి. కాలేయ కళాలు బిలి రుబిన్‌ను పిత్త ద్రవ్యములోకి స్రవింప జేస్తుంది. కాలేయం నుండి పిత్తము, పిత్తాశయములోకి చేరుతుంది. ఈ పిత్తాశయములో పిత్తము చిక్కబడి, నిలువ చేయబడి ఉంటుంది. జీర్ణ క్రియలో పిత్తము ఆంత్రమూలములోకి స్రవిస్తుంది. చిన్న పేగులో జీర్ణమయిన ఆహారముతో పాటు బిలిరుబిన్ కూడా రక్తములోకి శోషించబడుతుంది. రక్తము నుండి ఈ బిలిరుబిన్‌ను మూత్రపిండములు వేరు చేసి, మూత్రము ద్వారా విసర్జిస్తాయి. మూత్రములో ఉండే పచ్చటి రంగు బిలిరుబిన్.

**పచ్చ కామెర్లు వ్యాధి కలుగడానికి కారణాలు:**

1. బిల్‌రుబిన్ ఎక్కువగా ఉత్పత్తి అగుట వలన, కొన్ని వ్యాధులలో కాలేయములో అధిక సంఖ్యలో ఎర్రరక్త కణాలు నాశనము అవుట వలన కామెర్లు వచ్చును.
2. పిత్తాశయములో రాళ్ళు ఏర్పడినప్పుడు కూడా వచ్చును.
3. కాలేయ కణాలు సరిగా పనిచేయక పోవుట వలన కూడా జరుగుతుంది. హైపటైటిస్ వైరస్‌ల వలన కూడా వస్తుంది. హైపటైటిస్ చాలా రకాలు. హైపటైటిస్ -ఎ, హైపటైటిస్ -బి, హైపటైటిస్-డి, హైపటైటిస్-ఇ, హైపటైటిస్-ఎఫ్, మరియు హైపటైటిస్-జి. ప్రతి సంవత్సరము ప్రపంచములో 200 మిలియన్ల ప్రజలు హైపటైటిక్స్ వ్యాధికి గురియగు చున్నారు. ఆహారము, నీరు, పాలు ద్వారా కూడా ఈ వ్యాధి వస్తుంది. ఒకే సూదితో, సిరంజితో ఇంజెక్షన్ ఇవ్వడము వలన వస్తుంది.

కామెర్లవ్యాధి లక్షణాలు :

1. కంటి తెల్ల గుడ్డు పసుపు పచ్చగా మారుతుంది.
2. చర్మము రంగు కూడా పచ్చగా మారవచ్చు.
3. మూత్రము పచ్చగా వుంటుంది.
4. రోగికి ఆకలి లేకపోవుట, కడుపు ఉబ్బరింపు, మల బద్ధకముగా వుంటుంది.
5. కాలేయ ప్రాంతము పచ్చిగా వుంటుంది.
6. రక్తములో బిలిరుబిన్ స్థాయి హెచ్చుగా ఉంటుంది.

పాటించవలసిన జాగ్రత్తలు :

1. రోగికి తప్పకుండా విశ్రాంతి అవసరము.
2. వైద్యుని పర్యవేక్షణలో రోగి ఎప్పుడూ వుండాలి.
3. రోగి ఉపయోగించే బట్టలు, పాత్రలు వేరుగా వుండాలి.
4. ప్రతిసారి తక్కువ ఆహారము ఇవ్వాలి.
5. ఆహారములో ద్రవ పదార్ధములు (గ్లూకోజు) ఎక్కువగా వుండాలి.

ఎయిడ్స్ :

1. ఇంగ్లీష్ అక్షరాలు ఎ.ఐ.డి.ఎస్. ను ఎయిడ్స్ వ్యాధికి సులువుగా వాడే మాట. ఇది ఎక్వైర్డు ఇమ్యునో డెఫిషియన్సీ సింద్రోమ్ అనగా హెచ్.ఐ.వి. వల్ల మనిషి శరీరములో వ్యాధి నిరోధక శక్తి క్షీణించడము వివిధ వ్యాధుల లక్షణాలు కల్పించడం ఎయిడ్స్.
2. వైరస్ వల్ల విస్తరించే సంక్రమణ వ్యాధి ఎయిడ్స్. ఎన్నో రోగ లక్షణాలు చిహ్నాలు ఉంటాయి. కనుగ సింద్రోమ్ అంటారు. ఎయిడ్స్ వ్యాధిని 1981లో అమెరికాలో గుర్తించడం జరిగింది.

3. భారత దేశములో ఎయిడ్స్ వ్యాధిని 1986లో గుర్తించి తెలుసుకున్నారు. ఎయిడ్స్ వ్యాధి సోకిన వ్యక్తిని సులువుగా గుర్తించడము కష్టము.

**ఎయిడ్స్ వ్యాధి ఏ విధంగా వస్తుంది?**

1. వైరస్ సోకిన వ్యక్తితో లైంగిక సంబంధము.
2. వైరస్ సోకిన వ్యక్తి రక్తాన్ని ఇతరులకు ఎక్కించడం వల.
3. వైరస్‌తో కలుషితమైన సిరంజిలను, సూదులను ఇతరులకు ఉపయోగించడము వల్ల.
4. ఈ వైరస్ సోకిన తల్లి ద్వారా ఆమె కడుపులో ఉన్న బిడ్డకు సంక్రమిస్తుంది.

**ఎయిడ్స్ వ్యాధి ఎవరికి ఎక్కువగా వస్తుంది.**

1. పరిచయము లేని వ్యక్తులతో లైంగిక సంబంధము పెట్టుకునే వారికి.
2. వేశ్యా వృత్తిలో ఉన్న వారికి, వ్యభిచారము జరిపే వారికి.
3. దూర ప్రయాణము చేసే డ్రయివర్లకు మరియు ట్రక్కుల డ్రయివర్లకు
4. మాదక ద్రవ్యాలు అధికంగా శరీరములోకి ఇంజెక్షన్ ద్వారా ఎక్కించుకునే వారికి.

**జాగ్రత్తలు లేక నివారించే పద్ధతులు :**

1. ఒకే ఒక జీవిత భాగస్వామితో లైంగిక సంబంధం కలిగి వుండవలెను.
2. లైంగిక సంబంధములో కండోమ్‌లు వాడాలి.
3. పరిశుభ్రమైన, పరీక్ష చేసిన రక్తాన్ని తీసుకోవాలి.
4. డిస్పోజబుల్ లేక స్టెరిలైజ్ చేసిన సిరంజి, సూదులను వాడడం వల్ల నివారించవచ్చు.

**ఎలా వ్యాపించదు:**

1. కలిసి జీవించడం వల్ల రాదు.
2. కలిసి పని చేయడం వల్ల
3. కలిసి ఆడడము, తినడము, కరచాలనము చేయడం వల్ల ఈ వ్యాధి వ్యాపించదు.

**వ్యాధి లక్షణాలు :**

1. శరీరం బరువులో 10 శాతము కంటే ఎక్కువ తగ్గును.
2. నెల కంటే ఎక్కువ రోజులు నుండి నీళ్ళ విరోచనాలు
3. ఎక్కువ రోజుల నుండి అంతుబట్టని జ్వరము.

**ఇతర సుఖవ్యాధులు : (సెక్సువల్ ట్రాన్స్మిటెడ్ డిసీజెస్) :**

సుఖ వ్యాధులు సాధారణంగా లైంగిక సంబంధాల వల్ల వ్యాపిస్తాయి. సుఖ వ్యాధులలో గనేరియా, అడ్డకర్రల, సిఫలిస్ ఎక్కువ అపాయకర్మైనవి.

**గనేరియా లక్షణాలు :**

1. మూత్ర విసర్జనలో ఎక్కువ బాధ
2. మూత్రములో చీము కారడము.

**సిఫిలిస్ లక్షణాలు**

1. జననేంద్రియ వద్ద పుండు లేదా దురద.
2. పెదిమల మీద, చేతి మీద లేదా నోటిలో పుండు రావచ్చు.
3. కొద్ది నెలల తర్వాత కొద్దిగా గొంతు నొప్పి, జ్వరము రావచ్చు.

**అడ్డ కర్రల వ్యాధి :**

ఈ వ్యాధి వచ్చిన వారిలో పెద్ద పెద్ద నల్లటి కురుపులు వచ్చి, వాచి, పగిలి, చీము కారి, మాని మచ్చపడి మళ్ళీ పగులుతాయి.

**చికిత్స :**

1. అక్రమ లైంగిక సంబంధాలను పెట్టుకోకూడదు.
2. నిరోధ్ వాడాలి.
3. వ్యభిచార గృహాలకు పోకూడదు.
4. భార్య భర్తలిద్దరు ఒకేసారి వైద్యము చేయించుకోవాలి.

**టైఫాయిడ్ :**

టైఫాయిడ్ జ్వరము అన్నిటికంటే ప్రమాదకర్మైనది. ఎడతెరిపి లేకుండా జ్వరము ఉండును. ఇది ఈగల వలన వ్యాపించును. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోక పోవడము వలన వచ్చును. నీరు, ఆహారము కల్తీ అగుట వలన సోకును. ముఖ్యంగా ప్రేగులు చెడిపోవును. చిన్న చిన్న క్రిములు వలన కూడా వ్యాపించును.

**అతిసారము :**

ఇది ఒక అంటువ్యాధి. పరిసరాలు పరిశుభ్రంగా లేనందువల్ల వస్తుంది. అతిసారము సోకిన తరువాత బాధపడే కంటే ముందు జాగ్రత్తలు తీసుకోవడము మంచిది.

ఆహార నియమాలు, కాలుష్యము, అపరిశుభ్రత వల్ల అతిసారము వస్తుంది. ఈగలు, దోములు, ఇతర క్రిములు వల్ల వస్తుంది. విరేచనాలు ఎడతెరిపి లేకుండా వస్తాయి.

జాగ్రత్తలు :

1. త్రాగు నీటిని మరగకాచి చల్లార్చి సేవించాలి.
2. త్రాగు నీటిలో క్లోరిన్ బిళ్ళలు వేసి త్రాగాలి.
3. పరిసరాలలో మురుగునీరు, వాననీరు, చెత్తా చెదారము నిల్వ ఉండకుండా చూడాలి.
4. నిత్యము వేడి నీటితో స్నానము చేయాలి.
5. దుస్తుల పరిశుభ్రత పాటించాలి.
6. వేడి వేడి పదార్థాలు సేవించాలి. నిల్వ పదార్థాలు తినరాదు.
7. భుజించే ముందు చేతులు సబ్బు నీటితో శుభ్రము చేసుకోవాలి. చేతి వ్రేళ్ళ గోళ్ళలో మట్టి, మలినాలు చేరకుండా చూచుకోవాలి.
8. ఈగలు, దోమలు, ఇతర క్రిములు చేరకుండా ఇంటిని నిత్యము ఫినాయిల్‌తో శుభ్రము చేసుకోవాలి.
9. వంట పాత్రలపై ఈగలు, దోమలు వాలకుండా ఎప్పుడూ మూతలుంచాలి.
10. కల్తీ, కలుషిత పదార్థాలకు దూరముగా వుండాలి.

నివారణ :

1. యాంటి బయోటిక్ మందులు వాడాలి.
2. ఐ.వి. ఫ్లూయిడ్స్, బరల్ పొడరును తీసుకోవాలి.
3. పంచదార, ఉప్పు కలిపిన ద్రావణము సేవించాలి.
4. కొబ్బరి నీళ్ళు తీసుకోవాలి.

# కుటుంబ నియంత్రణ - సంక్షేమము

ప్రపంచ జనాభా ప్రస్తుతము 500 కోట్లు దాటింది. క్రీ.శ. 2000 సంవత్సరాల నాటికి 600 కోట్లు దాటుతుందని అంచనా. ప్రపంచ జనాభాలో ప్రతి ఆరుగురులో ఒకరు భారతీయుడు. ఈనాడు భారత దేశ జనాభా 92 కోట్లు. క్రీ.శ. 2000 నాటికి 100 కోట్లు అవుతుందని అంచనా. ఆంధ్రప్రదేష్ జనాభా 6.65 కోట్లు. జనాభాలోను విస్తీర్ణములోను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రము భారత దేశములో 5వ స్థానములో ఉన్నది. జనాభా అధికముగా పెరగడము వల్ల వనరులు తగ్గడమే కాకుండా అభివృద్ధి కుంటుబడుతుంది. జనాభా పరిమాణములో భారత దేశము రెండవ స్థానములో ఉన్నది. నిముషానికి 50 మంది చొప్పున రోజుకు 72,000 మంది మన దేశములో జన్మించుచున్నారు. ఒక్క 1921 సంవత్సరములో మాత్రమే జనాభా తరుగుదల కన్పించింది. ఆంధ్రప్రదేశ్‌లో ప్రతి సంవత్సరము 16 లక్షల జనాభా పెరుగుచున్నది.

**జనాభా పెరగడానికి గల కారణాలు :**

1. ఆరోగ్య వైద్య సౌకర్యాలు పెరగడము.
2. భయంకర వ్యాధులు నివారణ పెరిగింది.
3. **బాల్య వివాహాలు :-** బాల్య వివాహాలు భారత దేశములో అనాధిగా వస్తున్న సంప్రదాయము.
4. **వ్యవసాయిక, సంప్రదాయక ఆర్థిక విధానము :** వ్యవసాయ వృత్తి పని వారి కుటుంబాలలో, కార్మిక వర్గాలలో ఎక్కువ సంతానం ఉన్నప్పటికి బరువుగా భావించారు. ఎక్కువ మంది ఉంటే ఎక్కువ.
5. **జనాభా నమ్మకాలు** :పిల్లలు దేవుడిచ్చిన వరాలని, నారు పోసిన వాడు నీరు పోస్తాడని నమ్ముతారు.

6. నిరక్షరాస్యత :52.11 శాతము అక్షరాస్యత గల మన దేశములో సగం మంది నిరక్షరాస్యులు - కుటుంబ నియంత్రణ గురించి సరియైన అవగాహన లేదు.

7. స్త్రీల అంతస్తు, హోదా తక్కువగా వున్నందున వారు తనంతట తను పిల్లలను కనే విషయములోను వివాహ విషయములోను స్వతంత్ర నిర్ణయాలు తీసుకొనలేరు.

**జనాభా పెరుగుదల వల్ల అనర్థాలు :**

1. జనాభా విపరీతముగా పెరగడము వల్ల జీవన నాణ్యత దెబ్బ తింటుంది. ఇల్లు, బట్టలు, విద్యా వసతులు, ఆరోగ్య వసతులు తక్కువ అవుతాయి.
2. ఉత్పాదకత తగ్గడము, తలసరి ఆదాయము తగ్గుతుంది.
3. నిరక్షరాస్యత సంఖ్య పెరుగుతుంది.
4. నిరుద్యోగ సమస్య
5. సహజ వనరులు తరుగుదల.
6. రవాణా సౌకర్యములు సరిపోక పోవడము.
7. వాతావరణ కాలుష్యము.

**నివారణలు లేక కుటుంబ నియంత్రణ - సంక్షేమము**

1. విద్య :(ఎ) జనాభా విద్య వల్ల విద్యార్థులలో పరిస్థితులకు అనుగుణముగా సరియైన అవగాహన, బాధ్యతాయుతమైన వైఖరులు ప్రవర్తులు అభివృద్ధి చెందుతాయి. యునెస్కో.

(బి) విద్యార్థులలో జనాభా విద్యను పెంపొందించడము వల్ల విద్యార్థులు ప్రగతిశీలతకు, జీవన నాణ్యతకు మధ్య ఉన్న పరస్పర సంబంధము అవగాహన చేసుకొని తమ కుటుంబములో, సముదాయములో, జాతిలో, ప్రపంచములో జీవన నాణ్యతను మెరుగు పరచడానికి తగిన హేతుకర్మైన నిర్ణయాలు తీసుకొనగలుగుతారు.

2. జనాభా నియంత్రణకు సంబంధించి తగిన వైఖరులను, ప్రవర్తనలను ప్రజలలో అభివృద్ధి పరచాలి.

3. చిన్న కుటుంబము చింత లేని కుటుంబమని ప్రజలకు సినిమా స్లైడ్స్ ద్వారా, పాంప్లెట్స్ ద్వారా తెలియపరచాలి.

4. బిడ్డకు, బిడ్డకు ఎడమ కాలము పాటించాలి.

5. సుఖ వ్యాధులు, ఎయిడ్స్, ప్రత్యుత్పత్తి ఆరోగ్యము మొదలైన వాటిని గూర్చి ప్రస్తావించాలి.

6. సాంఘిక, ఆర్థిక, సాంస్కృతిక రంగాలలో మార్పులు గూర్చి తెలపాలి.

7. చిన్న కుటుంబము, పెద్ద కుటుంబమునకు తేడా సాధక బాధకాలు, తల్లి దండ్రుల బాధ్యత, వివాహ వయస్సు, పరిమిత కుటుంబము, స్త్రీ హోదా స్థాయి మొదలైన వాటి గూర్చి క్లుప్తంగా ముఖ్యంగా పల్లెటూర్లలో తెలియజేయాలి. వారిని చైతన్యవంతులుగా చేయాలి.

8. చిన్న కుటుంబము ఆనందంగా, అనురాగంగా గడుపుతారని తెలియజేయాలి.

9. ముఖ్యంగా కుటుంబ నియంత్రణ పద్ధతులు రెండు (2) రకాలు.

(ఎ) తాత్కాలిక పద్ధతులు

(బి) శాశ్వత పద్ధతులు

**తాత్కాలిక పద్ధతులు :** మగవారికి నిరోధ్ వాడడము వల్ల తాత్కాలికముగా జనాభా అరికట్టడమే కాకుండా సుఖ వ్యాధుల నుండి దూరముగా ఉండవచ్చు.

ఆడవారికి కాపర్ 'టి' నోటి మాత్రలు వాడడము వల్ల బిడ్డకు ఎడమ పాటించడమే కాకుండా బిడ్డకు ఆరోగ్యముగా కూడా పెంచవచ్చు. తల్లి ఆరోగ్యము కూడా కాపాడుకోవచ్చు.

**శాశ్వత పద్ధతులు :** మగవారిలో వేసెక్టమి ఆపరేషన్ ద్వారా పూర్తిగా నియంత్రణ పాటించవచ్చు. మగవారు ఆపరేషన్ చేయించుకున్న మూడవ (3) రోజు నుండే అన్ని పనులకు హాజరు కావచ్చు.

ఆడవారికి ట్యూబెక్టమి ఆపరేషన్ ద్వారా శాశ్వతంగా సంతానము కాకుండా నివారించవచ్చు.

పై శాశ్విత ఆపరేషన్లు చేయించుకున్న ప్రభుత్వ ఉద్యోగులకు ఏడు (7) దినములు ప్రత్యేక సెలవులు కూడా ఇస్తారు. అంతేకాకుండా ఒక అదనపు ఇంక్రిమెంటు కూడా ప్రభుత్వము ఇస్తుంది.

## పొదుపు వాటి ప్రాముఖ్యత - సంక్షేమము

రోజు రోజుకి సంపాదించిన డబ్బుని, నెలనెలకు సంపాదించిన డబ్బుని ఏరోజుకారోజు ఏనెల కానెల ఖర్చు పెట్టకుండా సంపాదించిన వాటిలో అంతో ఇంతో మిగిల్చిన దానిని "పొదుపు" అంటారు. ఈ పొదుపు అనేది సమాజములో ప్రతి ఒక్కరికి అవసరము. ఒక ఉద్యోగి తన ఉద్యోగ జీవిత కాలములో పొదుపు అనేది సమాజములో ప్రతి ఒక్కరికి అవసరము. ఒక ఉద్యోగి తన ఉద్యోగ జీవిత కాలములో పొదుపు చేసినదే తన పదవీ విరమణ తర్వాత తన అవసరాలు తీర్చుకొనడానికి పనికి వస్తుంది. ప్రభుత్వము వారు కూడా తను కూడబెట్టిన దానికి అంతో ఇంతో వడ్డీ రూపములో కలిపి ఇస్తుంది.

ఈ పొదుపు అనేది ప్రతి ఒక్కరికి అవసరము. చదువుకొన్నవారు కాని, చదువులేనివారు కాని, ఉద్యోగము చేస్తున్నవారు కాని, నిరుద్యోగి కాని, స్త్రీకాని, పురుషుడు కాని ఎవరైనా సరే పొదుపు అవసరము. పట్టణవాసులకైనా పల్లెవాసులకైనా పొదుపు అవసరము. ఈనాడు కొంగున కట్టిన రూకల మూటలే రేపటికి పనికి వస్తాయి.

ఈ విధంగా పొదుపు చేసుకున్న సొమ్మును మన ఇంట్లోనే దాచుకోవడము వల్ల ప్రమాదాలు వున్నవి. దొంగతనాలు జరిగి ప్రాణహాని కూడా జరగవచ్చు. దీనిని దాచుకోవడానికి ప్రభుత్వము వారు చాలా పథకాలు పెట్టినారు. చిన్న చిన్న పల్లెటూళ్ళలో అయితే పోస్టాఫీసులలో దాచుకోవచ్చు. అలా దాచిన సొమ్ము నిక్షేపంగా భద్రంగా వుంటుంది. ఈ సొమ్ముకు వడ్డీ కూడా ఇస్తారు. అంతేకాకుండా "ఇందిరా వికాస పత్రము" కొంటే అయిదు సంవత్సరములలో సొమ్ము రెట్టింపు అవుతుంది. మధ్యలో ఆ సొమ్ము కావాలి అనుకొనే వారికి "కిసాన్ వికాస పత్రము" వుంది. ఇది రైతుల పాలిట వరములాంటిది. అంతేకాకుండా నెలసరి ఆదాయపథకాలు కూడా వున్నాయి. ఈ పథకములో ఒకసారి సొమ్మును వేస్తే మరుసటి నెల నుండి మనకు ఆదాయం వస్తుంది.

ఈ పథకములో 10వేల రూపాయలు జమ చేసామంటే మరుసటి నెల నుండి మనకు ఆదాయము వస్తుంది. ఈ పథకములో 10వేల రూపాయలు జమ చేసామంటే మరుసటి నెల నుండి మనకు ఆదాయం వస్తుంది. ఈ పథకములో 10వేల రూపాయలు జమ చేసామంటే మరుసటి నెల నుండి వంద వంద రూపాయలు చొప్పున 6 సం.రాలు ఇవ్వడమే కాకుండా 6 సంవత్సరాల తర్వాత అసలు 10వేలు వాపసు ఇచ్చి అదనంగా వెయ్యి రూపాయలు బోనస్‌గా కూడా ఇస్తారు.

ఐదు సంవత్సరాలు రికరింగ్ డిపాజిట్ పథకములో నెల నెల 10 రూపాయలనుండి కూడా దాచుకోవచ్చు. 13.5 శాతము వడ్డీతో ఐదేళ్ళకు 856 రూపాయలు ఇస్తారు. దీనికి ఒక పాస్‌బుక్ కూడా ఇస్తారు.

ఇంతేకాక ఈ పథకాలకు ఏజెన్సీ తీసుకొని ఎక్కువ మంది చేత పొదుపు చేయించి కమీషన్ కూడా తీసుకోవచ్చు. ఈ రకంగా దేశములో పల్లెసీమల్లో ఖాళీగా వున్న మహిళలు తమ ఆదాయాన్ని పెంపొందించుకోవచ్చు. మూర్ఖంగా సొమ్ముని ఇంట్లో దాచి నష్టపోకూడదు.

కొంతమంది అవసరమైనప్పుడు వస్తువులు బజారులో తాకట్టు పెడతారు. అలాంటప్పుడు మన వస్తువులే మారిపోయే ప్రమాదం వుంది. తాతల నాటి సొమ్ము రూపురేఖలు మారి బంగారము పోయి ఇత్తడి రూపములో వస్తుంది. కనుక సొమ్ము, నగలు, వడ్డీ వ్యాపారికి ఇవ్వకుండా బ్యాంకుల్లోనే సహాయం పొందాలి.

సంపాదించిన సొమ్మును పోస్టాఫీసులులోనే కాకుండా బ్యాంకుల్లో కూడా పొదుపు చేసుకొనవచ్చు. ఫిక్సిడ్ డిపాజిట్ పథకాలు 30 రోజుల నుండి సంవత్సరాల వరకు కూడా వున్నాయి.

జీవిత భీమా పథకాలు

జీవిత భీమా పట్టా కొన్నవారు జీవితాంతము ధీమాగా వుండవచ్చు. ఈ సంస్థ ద్వారా జీవితాన్ని భీమా చేసి, ప్రతీ నెలా లేదా మూడు నెలలు, ఆరు నెలలు లేదా సంవత్సరానికి కొంత సొమ్మును జమ చేస్తూ ఉంటే గడవు పూర్తయ్యే సరికి ఆదా చేసిన దానికంటే రెట్టింపు దాకా

వస్తుంది. ఒకవేళ పాలసీ దారుడు మరణిస్తే మొత్తము నిర్ణీత సొమ్మును అతని కుటుంబానికి అందచేయడము జరుగుతుంది. అంతకు ముందు అతను రెండు, మూడు వాయిదాలు కట్టినా ఫరవాలేదు.

జీవిత భీమా సంస్థ తమ పట్టాదారుల క్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని అనేక సౌకర్యాలు కల్పించింది. కట్టిన పట్టా మీద కూడా అప్పు కూడా ఇస్తుంది.

రైతులకు ఆ సంస్థ వారు "జన రక్ష పాలసీ". ప్రవేశపెట్టినారు. ఇది గ్రామీణ ప్రజలకు కల్పతరువు లాంటిది. మన దేశములో అతి వృష్టి అనావృష్టి కారణంగా రైతులు తరచు ఆర్థిక ఇబ్బందులకు గురి అవుతున్నారు. అలాంటి వారికి ఇది 2 సంవత్సరాలు ప్రీమియం చెల్లించిన తరువాత ఆర్థిక ఇబ్బందుల వలన ప్రీమియం చెల్లించకపోయిన ఫరవాలేదు. 3 సంవత్సరముల వరకు వాయిదా వేయవచ్చు. తరువాత చెల్లించవచ్చు. ఈ మూడేళ్ళ పట్టాదారుడు మరణిస్తే పూర్తి లాభాలతో సొమ్మును భద్రంగా అతని కుటుంబానికి అందించబడుతుంది. ఈ పథకములో అప్పు సౌకర్యము కూడా కల్పించినారు. పట్టాదారుడికి ప్రమాదవశాత్తు అంగవైకల్యము ఏర్పడితే తదుపరి వాయిదాలు చెల్లించనవసరము లేదు. 2వేల రూపాయల నుంచి ప్రారంభించి ఎంత వీలుంటే అంత వేసుకోవచ్చు.

ఇదేకాకుండా పోస్టాఫీసుల్లో కూడా పోస్టల్ జీవిత భీమా పథకాలున్నాయి. అప్పు సౌకర్యాలు కల్పించబడినాయి.

**జి.పి.యఫ్. :** ప్రభుత్వ ఉద్యోగి తన ఇష్టమును బట్టి చందారూపములో ప్రతి సంవత్సరము మార్చి నెల నుండి ఫిబ్రవరి నెల వరకు జమ చేసిన మొత్తమునకు 12 శాతము వడ్డీ ఇచ్చెదరు. శుభకార్యములకు, పిల్లల చదువులకు, ఇంటి రిపేరు మొదలైన వాటిని తాత్కాలిక అడ్వాన్సు ఇచ్చెదరు. సదరు మొత్తాన్ని 36 కంతులలో పట్టుకొందురు.

**గ్రూపు ఇన్సూరెన్సు :** ప్రభుత్వ ఉద్యోగి నుండి ప్రతి నెల కొంత మొత్తాన్ని పట్టుకొని పదవీ విరమణ చేసినప్పుడు చెల్లించెదరు.

# EXCELLENCE

**"Excellence is the gradual result of always striving to do better"**

**-Pat Riley**

**Dr. MCR HUMAN RESOURCE DEVELOPMENT INSTITUTE OF ANDHRA PRADESH**
Road No. 25, Jubilee Hills, Hyderabad - 500 033. Phone : 213727, 248487 Fax. (040) 248489